04-02Pg1fV.qxd:04-02Pg1fV.qxd 1/1/02 7:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-2-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 3 పేజీలు: 14 వెల: 6.50


మన నేవిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-2 క్షేమం 5లో

ప్రచారం సమాప్తం.. ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

## రాష్ట్ర రైల్వే అభివృద్ధికి రూ. 9471 కోట్లు



### వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

### 73 స్టేషన్లకు కొత్త రూపు

### మరిన్ని నమోభారత్, వందేభారత్ రైళ్లు

### కొత్త రైలు మార్గాలు, డబ్లింగ్, అండర్ పాస్‌ల నిర్మాణాలు అనేకం ఉన్నట్లు కేంద్ర మంత్రి వెల్లడి

**విజయవాడ ఫిబ్రవరి3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి కి రూ.9417 కోట్లు కేటాయించామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉంది. మరో 1026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వేలైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమోభారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ది పొందనున్నారు అని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని ఈస్టేషన్ల ఆధునికీకరణకు >>2

## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు >>2

## ఎమ్మెల్సీ సీట్లకు 27న పోలింగ్

### మార్చి 3న కౌంటింగ్

### నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ.ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికలసంఘం, గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ఎన్నికలు 2025 ఫిబ్రవరి 27న జరగనుండగా, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఫిబ్రవరి 3న నుంచీ నామినేషన్లు స్వీకరణ ప్రారంభమయ్యాయి. అభ్యర్థులు ఫిబ్రవరి 10వ తేదీ వరకు తమ నామినేషన్లు సమర్పించవచ్చు. ఈ నామినేషన్లు స్వీకరణ అనంతరం, ఫిబ్రవరి 11వ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఉపసంహరించుకోవచ్చు.

ఈ నేపథ్యంలో ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను ఫిబ్రవరి 27న నిర్వహించనున్నారు. ఆ తరువాత, మార్చి 3వ తేదీన కౌంటింగ్ జరుగుతుంది. దీనితో ఈ ఎన్నికలకు సంబంధించిన పూర్తి కార్యాచరణ పూర్తవుతుందని ఎన్నికలసంఘంతెలిపింది. ఈఎన్నికల్లో >>2



సోమవారం వసంతపంచమి సందర్భంగా మహాకుంభ్‌కు పోటెత్తిన భక్తులు

## 'మహాకుంభ్'కు పోటెత్తిన భక్తులు 2లో



## పనామా కాలువను స్వాధీనం చేసుకుంటాం

### హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

### బెదరింపులకు భయపడబోమన్న పనామా అధ్యక్షుడు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టకముందే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ'పై కీలక వ్యాఖ్యలుచేశారు. ఈకాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటి నుంచో హెచ్చరిస్తున్న ట్రంప్.. త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలి >>2



సోమవారం ఢిల్లీలో అరవింద్ పనగరియాతో సిఎం చంద్రబాబు సమావేశ దృశ్యం

## మరిన్ని నిధులివ్వండి..

### 16 ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియాను కోరిన సిఎం చంద్రబాబు

### గత ఐదేళ్లుగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వివరణ

**విజయవాడ.ఫిబ్రవరి 3, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గత అయిదేళ్లలో ఆర్థికంగా తీవ్ర నష్టపోయిందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమాభివృద్ధి ముందుకు నడిపిస్తునే ఆర్థికంగా శక్తి వంతంగా చేయాల్సి ఉందన్నారు. ఇందుకు వీలుగా ఎపికి అవసరమైన నిధులను అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసారు. సిఎం చంద్రబాబు ఢిల్లీలో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఎపి ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైకాంగ్రెస్ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సిఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.

201419 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక >>2

## టాలీవుడ్ నిర్మాత కెపి చౌదరి ఆత్మహత్య 2లో

## సానుకూల దృక్పథంతో పరిష్కరించుకోండి

### ఎపి, తెలంగాణకు సూచించిన కేంద్ర హోంశాఖ

### విభజన అంశాలపై జరిగిన ప్రత్యేక సమావేశం

**విజయవాడ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి ఎపి విభజన అంశాలపై ఢిల్లీలోని కేంద్రహోంశాఖ కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎపి, తెలంగాణ సిఎస్‌లు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య ఇంకా పరిష్కారం కాని ప్రధానాంశాలపై అధికారులు చర్చించారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైనా ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం. ఇటీవల కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐఎఎస్ అధికారి గోవింద్ మోహన్ తొలిసారి ఎపి విభజన చట్టంపై సమీక్ష చేపట్టారు. దాదాపు రెండు సంవత్సరాల తర్వాత విభజన చట్టం అమలుపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి లోతుగా సమీక్షించారు. విభజన చట్టం 9, 10 షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజన, ఆస్తులు, అప్పుల పంపకాలపై ఎక్కువ చర్చ జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాలు సమన్వయంతో అన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రస్తుత ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో ఉన్నాయన్నట్లు వెల్లడించారు. వాతావరణం సానుకూలంగా ఉన్నప్పుడే సమస్యలు కూడా త్వరగా పరిష్కారం అవుతాయని అధికార వర్గాలు >>2

## మేకిన్ ఇండియా విఫలం



### యుపిఎ, ఎన్డీయె హయాంలలోనూ పెరిగిన నిరుద్యోగం

### రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో ధ్వజమెత్తిన రాహుల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశంలోమేకిన్ ఇండియా కార్యాచరణ విఫలం కావడానికి ప్రధాని నరేంద్రమోడీయే ప్రధాన కారకులని, అలాగే భారత గడ్డపై చైనా దళాలు ప్రవేశించడానికి కూడా ప్రధాని పూర్తి బాధ్యులని రాహుల్‌గాంధీ ఆరోపించారు. బడ్జెట్ పార్లమెంటు సమావేశాల్లో ఇండియా కూటమినాయకుడుగా రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ ప్రధానిమోడీ, బిజెపిపై ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడిన రాహుల్ కాంగ్రెస్ యుపిఎ, లేదా బిజెపి ఆధ్వర్యం లోని ఎన్‌డిఎలు రెండూ కూడా నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోయాయని 2004నుంచి కూడా ఈసమస్య అలాగే ఉందని అన్నారు. మేకిన్ ఇండియాతో ఉపాధికల్పన పెరుగుతుందన్న మంచి ఉద్దేశ్యంతోనే ప్రారంభించారని, ఇది మంచిదేనని అయితే ఇపుడు 2014లో దేశంలో 15.3శాతంగా ఉన్న ఉత్పత్తి వాటా ప్రస్తుతం 12.6శాతానికి పడిపోయిందని గడచిన 60 ఏళ్లలో అత్యంత తక్కువగా ఉందని రాహుల్ గుర్తుచేసారు. తాను ప్రధానమంత్రిని విమర్శించడంలేదని అయితే ఆ దిశగా ఆయన కృషిచేయాలేదని, మేకిన్ ఇండియా మంచి ఆలోచనే కానీ ప్రధానిమోడీ విఫలం అయ్యారని రాహుల్‌పేర్కొన్నారు.




4-2pg2exHMNWJQE.qxd:4-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1





సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన సోనూసూద్

# నాలుగు అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన సూద్ చారిటీ ఫౌండేషన్

## సిఎం చంద్రబాబుతో సోనూ సూద్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యంసామాజిక సంక్షేమం విషయంలో సేవలు అందించే సూద్ చారిటీ ఫౌండేషన్ రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణ కోసం నాలుగు అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు నటుడు, సూద్ ఛారిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోనూ సూద్ మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అంబులెన్స్‌లకు సంబంధించిన తాళాలు,లోగోలు,ఇతరత్రాలు సీఎం చంద్రబాబు సమక్షంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దాడ తిరుమల కృష్ణబాబుకు అందజేసారు. అత్యవసర సమయంలో రోగులను ఆస్పత్రికి తరలించడంలో, సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా అంబులెన్సులు ఇచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసర వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆశయంలో సూద్ చారిటీ ఫౌండేషన్ భాగస్వామి కావడంపై ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇతర ఆరోగ్యసేవల విషయంలో సోనూసూద్ సహకారాన్ని సీఎం చంద్రబాబు అందించాలని కోరారు.తమ ప్రభుత్వం పేదరిక నిర్మూలన,విద్య,వైద్యరంగాల్లో అందిస్తున్న సేవలను వివరించారు. తాము అందించిన అంబులెన్సులతో ఆపదలో ఉన్నవారికి భరోసా లభిస్తుందని సోనూసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు.సామాజిక ఆరోగ్య సేవల విషయంలో తమ ఫౌండేషన్ అన్ని విధాలుగా ప్రజలకు సహకరిస్తుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో వైద్య ఆరోగ్యసేవల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ ప్రశంసనీయమన్నారు.

# నేడు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

## ఉదయం 10 గంటలకు కేబినెట్ భేటీ

## కులగణన నివేదిక, ఎస్సీవర్గీకరణ అమలుపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నేడు ఉదయం 10 గంటలకు సమావేశం కానుంది. కులగణన సర్వే నివేదిక, ఎస్సీ వర్గీకరణ అమలు అంశాలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేబినెట్ భేటీ తర్వాత 11 గంటలకు అసెంబ్లీలో వాటిపై చర్చించి ఆమోదించనున్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించనుంది. శాసనమండలి, శాసనసభలో ఈ రెండు నివేదికలను ప్రవేశపెట్టి చర్చించనున్నారు. కేంద్ర ప్రభుత్వానికి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో పంచాయతీరాజ్ చట్టంలో పలు సవరణలుచేసింది. అందులో బిసి రిజర్వేషన్లను 34 శాతంనుంచి 23శాతానికి తగ్గించింది. ఆ విధానం లోనే 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించింది. అయితే బిసిలకు రిజర్వేషన్లను తగ్గించడంపై రాష్ట్ర హైకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. వాటిని విచారించిన హైకోర్టు రిజర్వేషన్‌లను తగ్గించి ఎన్నికలు జరపాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని అభిప్రాయపడింది. అంతేకాకుండా రిజర్వేషన్లను పాటించని ఎన్నికలను ఎందుకు రద్దు చేయకూడదని ప్రశ్నించింది.

అయితే సుప్రీం మార్గదర్శకాల ప్రకారం చేయాలంటే అందుకు రాష్ట్రంలోని బిసిల జనాభాను తేల్చాలి. బిసి గణన జరిపి జనాభాలో వారి శాతాన్ని ఖరారుచేయాలి. ఈ నేపథ్యంలోనే డెడికేషన్ కమిషన్‌నివేదిక ఆధారంగా బిసిల రిజర్వేషన్‌లను ప్రభుత్వం ఖరారు చేయనుంది.కులగణన నివేదికపై చర్చ అనంతరం సభ ఆమోదం తెలపనుంది. మార్చి 5 నుంచి ఇంటర్, మార్చి 17 నుంచి పదోపరీక్షల షెడ్యూల్ ఉంది. పంచాయతీ ఎన్నికలు ఫిబ్ర వరిలో నిర్వహిస్తే పరీక్షల నిర్వహణకు ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందా? అనే కోణంలో ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే స్థానిక ఎన్నికలతో ఇంటర్ పరీక్షలకు పెద్దగా ఇబ్బంది ఉండదని, పదో తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నందున ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు పెడితే సమస్య లేదని అధికారులు సీఎంకు రేవంత్‌కు సూచించినట్లు సమాచారం.

ఇదే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు కూడా ప్రభుత్వం సిద్దమైంది. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 12న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చైర్మన్‌గా.. వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా కో చైర్మన్‌గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవిలను సభ్యులుగా క్యాబినెట్ సబ్ కమిటీ నియమించింది.

# రూ. 9417 కోట్లు

>> నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్ , వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతిక సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్యుదీకరణ వందశాతం పూర్తి చేశామన్నారు. ప్రయాణికుల డిమాండ్ మేరకు అదనంగా వందే భారత్ రైళ్లను ఉత్పత్తి చేయడం తోపాటు, పేద మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం మరో 17,500 సాధారణ బోగీలను తయారు చేస్తున్నామన్నారు. అలాగే 2014 నుంచి 1,560 కిలోమీటర్ల నూతన రైలు మార్గాలను నిర్మించామన్నారు. రూ.80,097 కోట్ల రూపాయల వ్యయంతో 5,560 కిలోమీటర్ల గల 43 నూతన రైలు మార్గాల ప్రాజెక్టులకు,రూ.2,051 కోట్ల రూపాయల వ్యయంతో 73 అమృత్ భారత్ స్టేషన్ లను బి లను నిర్మించడం తోపాటు 65 లిఫ్టులను,34 ఎస్క్ లేటర్ లను, 509 రైల్వే స్టేషన్ లలో వైఫై సౌకర్యం కల్పించామన్నారు.

రాష్ట్రంలో రూ.84,559 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం మీదుగా 15 జిల్లాలను కవర్ చేస్తూ 8 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. రూ.446 కోట్ల రూపాయల వ్యయంతో విశాఖపట్నం, 103 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు,రూ.312 కోట్ల రూపాయల వ్యయంతో తిరుపతి, రూ.271 కోట్ల రూపాయల వ్యయంతో రాజమండ్రి రైల్వే స్టేషన్లను రూ.1,132.43 కోట్ల రూపాయల వ్యయంతో స్టేషన్లలో పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలాగే నూతన రైలుమార్గాలు, డబ్లింగ్, క్వాడ్రప్లింగ్, కొత్త నిర్మాణాలు, స్టేషన్ల అభివృద్ధి, పునర్నిర్మాణం,ఆర్వోబీలు, అండర్‌పాస్‌లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయన్నారు.

స్లీపర్, చైర్‌కార్ లతో రెండు 100 అమృత్ భారత్, 50 నమో భారత్, 200 వందే భారత్ రైళ్లను రాబోయే రెండుమూడేళ్లలో తయారు చేయనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాలనుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధిచేస్తున్నామని కొన్నిపనులకు అనుమతులు రావాల్సిఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు.

# టాలీవుడ్ నిర్మాత కెపి చౌదరి గోవాలో ఆత్మహత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి, 3, ప్రభాతవార్త:** టాలీవుడ్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సుంకర కృష్ణప్రసాద్ చౌదరి, అలియాస్ కెపి చౌదరి (48) గోవాలో సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చౌదరి మృతదేహం గోవాలోని సియోలిమ్‌లో గల అతని నివాసంలో వుండగా ఇంట్లో పని మనుషులు కనుగొని దీనిపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగు చూసింది. ఖమ్మం జిల్లాకు చెందిన కెపి చౌదరి మెకానికల్ ఇంజినీరింగ్‌లో బిటెక్ చదివి పలుచోట్ల ఉద్యోగం కూడా చేశాడు. 2016లో తెలుగు సినీ రంగంలో డిస్ట్రిబ్యూటర్‌గా ప్రయాణం ప్రారంభించిన కెపి చౌదరి ఆ తరువాత పలు తెలుగు, ఇతర భాషల సినిమాలకు నిర్మాతగా వ్యవహరించాడు. రజనికాంత్ నటించిన కబాలి తెలుగు వర్షన్‌కు ఇతను నిర్మాతగా వున్నాడు. దీంతో పాటు సర్దార్ గబ్బర్ సింగ్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె పువ్వు, అర్జున్ సుర వరం సహా పలు చిత్రాలు నిర్మించాడు. అయితే కెపి చౌదరి నిర్మించిన సినిమాల్లో కొన్ని ఆర్థికంగా నష్టం కలిగించడంతో అతను తన మకాంను గోవాకు మార్చి అక్కడ ఒక క్లబ్‌ను తెరిచాడు. అయితే క్లబ్ ఆశించినంత మేరకు లాభాలు తేకపోవడంతో టాలీవుడ్‌లో తనకు పరిచయం వున్న ప్రముఖులకు డ్రగ్స్ సరఫరా చేశాడని పోలీసులు చెబుతున్నారు. 2023లో రాజేంద్రనగర్‌లోని కిస్మత్‌పూర్ వద్ద కారులో వంద ప్యాకెట్ల కొకైన్‌తో వస్తుండగా ఇతను పోలీసులకు దొరికిపోయాడు. ఈ ఘటన తరువాత పలు ఇతర కేసులు కూడా ఇతని మెడకు చుట్టుకున్నాయి. దీంతో కెపి చౌదరి పూర్తిగా గోవాకు పరిమితమయ్యాడు. అయితే గోవాలో ప్రారంభించిన క్లబ్ నష్టాలు తేవడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. గోవాలో డ్రగ్స్ డాన్ ఎడ్విన్ సహా పలువురు డ్రగ్స్ సరఫరాదారులతో కెపి చౌదరికి సంబంధాలున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో వున్న కెపి చౌదరి గోవాలోని సియోలిమ్‌లో తాను వుంటున్న ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా ఇతని మృతదేహాన్ని గోవా ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్‌లా కేంద్ర సహాయం

## నిధుల కేటాయింపు ఆశాజనకమే: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం లభిస్తుందనే నమ్మకం తమకు ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల కేటాయింపు విషయంలో ఆశాజనకమైన పరిస్థితులున్నాయన్నారు. రాష్ట్రానికి ఇచ్చే నిధులకు సంబంధించిన అన్ని ప్రస్తావనలు ఆర్థిక ప్రణాళికలో ఉండాలని ఎక్కడ లేదన్నారు.రాజధాని నగరం అమరావతి, పోలవరం ప్రాజెక్ట్.విశాఖ స్టీల్స్ తదితరంశాల్లో కేంద్రం మంచి సాయం అందిస్తుందన్నారు.ఇక తాజా ఆర్థిక ప్రణాళికలోను ఏపీకి భారీగానే నిధులు కేటాయించారు. వికసిత్ భారత్ 2047 గమ్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం అని సిఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడారు. 202526 బడ్జెట్, ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు. ఇప్పటికే ప్రపంచమంతా మన దేశం వైపు చూస్తోందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏపీకి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. అమరావతికి ఈ ఏడాదిలోనే రూ. 15 వేల కోట్లు కేటాయించబోతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇచ్చి కేంద్రం ఆదుకుంటుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు ప్రకటించిన కేంద్రం ఈ బడ్జెట్ లో రూ. 5,936 కోట్లు కేటాయించిందన్నారు.



సోమవారం మహా కుంభ్‌మేళాలో హెలికాప్టర్ల నుంచి పూలవర్షం కురిపిస్తున్న దృశ్యం

# 'మహాకుంభ్'కు పోటెత్తిన భక్తులు

## వారిపై పూలజల్లు కురిపించిన హెలికాప్టర్లు

## భారీగా వసంతపంచమి రద్దీ

**మహాకుంభ్‌నగర్, (యూపి),ఫిబ్రవరి 3:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మికమేళా మహాకుంభమేళాలో వసంతపంచమి సందర్భంగా సోమవారం అమృతస్నానాలకు భక్తులుపోటెత్తారు. సోమవారం తెల్లవారు ఝామునే త్రివేణి సంగమంలో పెద్దఎత్తున భక్తులు పుణ్యస్నానాలుచేశారు. వసంతపంచమిని పురస్కరించుకుని సోమవారం ఆరుకోట్లమందికిపైగా పవిత్రస్నానాలు ఆచరించినట్లు అధికారులు అంచనా వేసారు. మౌని అమావాస్యరోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలోకుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టంచేసారు.మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేసారు. అటుయూపి సీఎం యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటలనుంచేపరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఉదయం ఆరుగంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానం చేసారు. నాగసాధువులుకూడా మరింతగా వచ్చారు. త్రివేణి సంగమం వద్దభక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుఝామున నాలుగు గంటలవరకూ 16.58 లక్షలమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభంకాగా ఇప్పటివరకూ 34.97 కోట్లమంది పుణ్యస్నానాలుచేసినట్లు అధికారులు తెలిపారు. 144 ఏళ్లకోసారివచ్చే ఈ మహాకుంభ్‌మేళా ఫిబ్రవరి 26 వరకూ కొనసాగుతుంది. ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే భక్తులకోసం 84 పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. 54 అతిజనసాంద్రత నియంత్రణ కేంద్రాలు కూడా ప్రారంభించారు.

# పనామా కాలువను స్వాధీనం చేసుకుంటాం

>> వ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం. లేదా త్వరలోనే దీనిని సంబంధించి శక్తిమంతమైన చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలా ఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**చైనా డీల్ నుంచి వెనక్కి..**

మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు నుంచి తాము వైదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడించారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

# ఎమ్మెల్సీ సీట్లకు 27న పోలింగ్

>> కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజా అధికారికంగా ఈ స్థానాన్ని సాధించేందుకు కూటమి పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన అనేక మంది మద్దతుదారుల నుంచి రాయలసీమలో బలమైన స్థానం పొందేందుకు సన్నద్ధంగా ఉన్నారు. పిడిఎఫ్ పక్షం నుంచి ఎంపికైన అభ్యర్థి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఉన్నారు. ఆయన గతంలో కూడా పలు సంక్షేమ కార్యక్రమాలలో ప్రాథమికంగా వ్యవహరించారు. ఈసారి ఆయన తమ పార్టీ ప్రాథమిక అంశాలను ముందుంచి ప్రచారం చేస్తున్నారు.



# వెయిట్ లిఫ్టర్ సత్యజ్యోతికి సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ ఫిబ్రవరి 03 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన 38వ జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ఎపి క్రీడాకారిణి విజయనగరానికి చెందిన టి.సత్య జ్యోతి ప్రతిభ కనబర్చడం పట్ల సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు.ఆమె సాధించిన విజయాలు రాష్ట్రానికి గర్వకారణమన్నారు.క్రీడా శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి ఆమెను అభినందించారు.శాప్ చైర్మన్ రవినాయుడు ఆమెకు అభినందనలు తెలిపారు.వెయిట్ లిఫ్టింగ్ 87 కేజీల మహిళా విభాగంలో బ్రాంజ్ మెడల్ విజయవనగరానికి చెందిన టి.సత్య జ్యోతి సాధించింది.క్రీడాకారిణి ఫోన్ ద్వారా శాప్ చైర్మన్ రవినాయుడు అభినందనలు తెలిపారు.ఆమెకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని హామీఇచ్చారు. సత్యజ్యోతి విజయంరాష్ట్రంలోని క్రీడాకారిణులకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

తేది : 04-02-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
సప్తమి రా. 2.31
అశ్విని రా. 9.49
వర్జ్యం : సా. 6.54-8.25
దు.ము. 9.04-9.50, 2) రా. 10.46-11.32
శుభసమయం : ఉ. 8.00-8.30,
సా. 7.50-8.30
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు నిలకడగా ఉండవు. ధనవ్యయం పెరుగుతుంది. ప్రయాణాలు.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం. వాహనయోగం.

**మిథునం:** ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. శుభవార్తలు వింటారు. సోదరులను కలుస్తారు.

**కర్కాటకం:** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వస్తు, వస్త్రాలాభాలు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దైవ దర్శనాలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఖర్చులు అధికమవుతాయి. మిత్రులను కలిసి కష్టసుఖాలు పంచుకొంటారు. ప్రయాణాలు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. శుభవార్తలు అందుకొంటారు.

**మకరం:** అనారోగ్యం. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చిక్కులు పెడతాయి. బంధువుల నుండి సాయం అందుతుంది.

**కుంభం:** రుణాలు చేస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలిక.

**మీనం :** మిత్రుల నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. శ్రమ ఎక్కువ. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దృక్పథంతో పరిష్కరించుకోండి

>> వెల్లడించినట్లు తెలుస్తోంది. విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీలో అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగినా కొన్ని ముఖ్యమైన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. విభజన చట్టంలోని 9,10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు , అప్పుల పంపకాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. దాదాపు రెండేళ్ల తర్వాత విభజన చట్టంఅమలుపై హోంశాఖ లోతుగా సమీక్షించింది. సమన్వయంతో ఇరు రాష్ట్రాలు సమస్యలు పరిష్కరించుకోవాలని హోంశాఖ సూచించింది. రెండు రాష్ట్రాల్లో మౌలిక వసతలు ప్రాజెక్టులకు మద్దతు ఉంటుందని తెలిపింది. నిధుల పంపకాల్లో సమస్యలపై సానుకూల దృక్పథంతో ఉండాలని హోంశాఖ సూచించింది. తమకే ఎక్కువ కావాలని పట్టుబడితే ఇద్దరికీ నష్టం వస్తుందని చెప్పినట్టు సమాచారం. 9,10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో న్యాయ సలహాలు తీసుకొని ముందుకెళ్లాలని అధికారులు నిర్ణయించారు. విదేశీ సంస్థల నుంచి ఉమ్మడి రాష్ట్రంలో తీసుకున్న అప్పుల వ్యవహారంలో న్యాయ సలహా ప్రకారం వెళ్లాలని హోం శాఖ కార్యదర్శి సూచించారు.

దీనికి ఇరు రాష్ట్రాలు తమ అడ్వకేట్ జనరల్ నుంచి అభిప్రాయం తీసుకుంటామని చెప్పగా, త్వరగా తీసుకోవాలని హోం కార్యదర్శి చెప్పినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల ఏజీలు చెప్పే అభిప్రాయానికి అనుగుణంగా తదుపరి భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని వెల్లడించిన హోం శాఖ కార్యదర్శి. విభజన, ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో రెండు రాష్ట్రాలకు హోం కార్యదర్శి కీలక సూచనలు చేసినట్లు సమాచారం. తదుపరి భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని హోంశాఖ కార్యదర్శి చెప్పినట్టు తెలిసింది. 20 సంస్థలకు సంబంధించిన నిధుల పంపకాల్లో ఉన్న సమస్యలపై ఇరువురు సానుకూల దృక్పదంతో ఉండాలని కేంద్ర హోం కార్యదర్శి తెలిపారు. రాష్ట్ర ఉన్నతాధికారుల స్థాయిలోనే అవకాశం ఉన్నంత వరకు పరిష్కారానికి ప్రయత్నం చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వాధినేతతో చర్చించి కొలిక్కి తీసుకురావాలని సూచించారు.ఒకరి అభిప్రాయం మరొకరు కాదని కోర్టుకు వెళితే, కేంద్రంగా తాము ఏమీ చేయలేమని, ఎప్పటికి తేలుతుందో కూడా చెప్పలేని పరిస్థితి రావొచ్చని హోం శాఖ కార్యదర్శి వ్యాఖ్యానించినట్లు సమాచారం. రెండు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజక్టులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ స్పష్టం చేసినట్లు సమాచారం.

# నిరంతర అభిప్రాయ సేకరణ

>> పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్‌పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందనలో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్దిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్‌పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని..అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సిఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.

**రసాయన ఎరువుల వాడకం, పురుగు మందుల వినియోగం తగ్గించాలి**

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై సమీక్ష సందర్భంగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంపై అధికారులతో సిఎం చర్చించారు. రాష్ట్రంలో పంటల సాగు విషయంలో రైతులను కొత్త సాగు పద్దతుల వైపు తీసుకువెళ్లాలని సిఎం సూచించారు.తక్కువ పెట్టుబడి.ఎక్కువ లాభాలు సాధించే దిశలో పంటల సాగులో మెళువుకలు పాటించాలన్నారు. టెక్నాలజీ ఉపయోగాలు రైతులకు వివరించి..వారిని ప్రోత్సహించాలన్నారు. ఏపీ పంటలకు ఎంత మొత్తంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు...వాటి ప్రభావం వంటి అంశాలపై సమాచారం సేకరించాలన్నారు. మితిమిరిన స్థాయిలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించాలన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందులు వాడడం వల్ల క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందని, ఇది ఎంతో ప్రమాదకరం అన్నారు. పురుగు మందులతో పాటు డ్రోన్ల ద్వారా లిక్విడ్ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలన్నారు. తద్వారా తక్కువ ఎరువులు, పురుగు మందులతో సాగు సాధ్యం అవుతుందని సిఎం అన్నారు. ఈ విధానాల అమలుకు పంటలు, రైతులు, ప్రాంతాల వారీగా సమాచారం సేకరించి..వాటిని డాటా ఎనలటిక్స్ ద్వారా విశ్లేషించి రైతులకు సూచనలు చేయాలని సిఎం అన్నారు.ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఉదయం 7 గంటలకు పింఛన్లు పంపిణీ మొదలు పెట్టాలన్నారు. ఉదయం 5 గంటలకు, 6 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలు పెట్టాల్సిన అవసరం లేదని సిఎం స్పష్టం చేశారు. ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలుపెట్టి...సాయంత్రం 6 లోగా పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. పింఛను పంపిణీ సక్రమంగా జరగాలన్నదే తన ఆలోచన అన్నారు...ఆ పేరుతో అనవసర నిబంధనలతో ఉద్యోగులను ఇబ్బందిపెట్టాల్సిన అవసరం లేదని సిఎం అన్నారు. ఇదే సమయంలో ఇంటి వద్దనే పింఛను అనే విధానం పక్కాగా అమలు కావాలని సిఎం సూచించారు.

# మరిన్ని నిధులివ్వండి

>> విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సిఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సిఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే.అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు.

ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.ఈ సమావేశంలో రాష్ట్రం ఆర్థిక స్థితిగతులు. ఎపికి రావాల్సిన పెండింగ్ నిధులపై సిఎం చంద్రబాబు అరవింద్ పనగడియాకు వినతి పత్రం అందించారు.

04-02Pg3exHMNWJQEC.qxd:04-02Pg3exHMNWJQEC.qxd 1/1/02 6:31 AM Page 1



## ఎన్ఆర్ఐ, ఆదిత్యలకు డీమ్డ్ యూనివర్శిటీ హోదాపై విచారణ జరపాలి:

### మంత్రి లోకేష్‌కు పిడిఎస్‌యు రామకృష్ణ వినతి

**విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఎలాంటి అనుమతులు రాకముందే యూనివర్శిటీ స్థాయి హోదాతో కట్టడాలు, ముఖద్వారాలు నిర్మించి హోదా వచ్చిందంటూ విస్తృత ప్రచారం చేసి విద్యార్థులను ఆకర్షించి వ్యాపారమే లక్ష్యంగా ముందస్తు యాజమాన్య సీట్ల భర్తీకి ప్రయత్నాలు చేస్తున్న ఆగిరిపల్లి లోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల, తూర్పుగోదావరి జిల్లా ఆదిత్య విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరిపించాలని పిడిఎస్‌యు జాతీయ కన్వీనర్ ఎం రామకృష్ణ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం పంపారు. డీమ్డ్ యూనివర్శిటీగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదన రాష్ట్ర ఉన్నత విద్యామండలికి, మంత్రి నారా లోకేష్‌కు అందినట్లు మా దృష్టికి వచ్చిందని, యూజిసి నుండి ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళశాలకు వచ్చిన తనీఖీ బృందాలను సదరు యాజమాన్యం ప్రలోభాలకు గురిచేసి వారికి అనుకూలంగా రాయించుకున్నట్లు తమకు తెలిసిందని, డీమ్డ్ యూనివర్శిటీ హోదా రాకుండానే ప్రచారం చేసిన యాజమాన్యం ప్రలోభాలతో, డబ్బులతో మేనేజ్ చేసి సమస్య బయటకు రాకుండా తప్పించుకోటానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కోర్సులకున్న డిమాండ్‌ను బట్టి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసిందే కాకుండా అక్కడ చేరిన విద్యార్థులను ఏదోఒక సబ్జెక్టులో ఒక్క మార్కులో ఉద్దేశ్యపూర్వకంగా ఫెయిల్‌చేసి తిరిగి అధికమొత్తం ఫీజులు కట్టించుకుని పరీక్షలు రాయించి పాస్ చేస్తుండడం వంటి దుర్మార్గపు ఆనవాయితీగా మారిందంటూ ఆరోపణలు సంధించారు. ఇక్కడ ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులు ఎటువంటి ప్రతిభ లేకపోవడంతో చిరుద్యోగాలు చేసుకుంటున్నారని, ఇటువంటి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూన్న సంస్థలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఎన్ఆర్ఐ కాలేజ్ యాజమాన్యం స్లీపింగ్ పార్టనర్లు విదేశాల్లో వుండగా ఇక్కడి యాజమాన్యం చేస్తున్న వారు విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తు విద్యార్థుల జీవితాలను అగమ్యగోచరం చేస్తుండడంతో సదరు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, కావున తప్పక విచారణ జరిపించాలన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక



**నెల్లూరు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య** సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. గత మూడు రోజులుగా నెల్లూరు నగరంలో నిర్వహిస్తున్న ఆ పార్టీ 27వ మహాసభల్లో చివరిరోజైన సోమవారం సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న శ్రీనివాసరావుకు రెండవ సారి కార్యదర్శి పదవి దక్కింది. అలాగే 14 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులకు కూడా అధినాయకత్వం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. నూతన కార్యదర్శి వర్గ సభ్యుల్లో ఏవి.నాగేశ్వంరావు, మూలం రమేష్,వై.వెంకటేశ్వరావు, సిహెచ్.బాబురావు, కే.ప్రభాకర్‌రెడ్డి, డి.రమా దేవి, బి.తులసీదాస , వి.వెంకటేశ్వర్లు, కే.లోకనాధం, కిల్లో సురేంద్ర, కె.సుబ్బరావమ్మ, వి.రాంభూపాల్,వి.ఉమా మహేశ్వరరావు, బి.బలరాంలు ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతు తనపై నమ్మకంతో రెండవసారి అవకాశం ఇచ్చినవారికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని, ప్రజా మస్యల పరిష్కారంలో ముందుంటామన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విదానాలను ఎప్పటి కప్పుడు ఎండగడతామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ బేబీ, బివి.రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమికి భారీ ఏర్పాట్లు



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** మాఘ మాసం సప్తమితిథి (నేడు)మంగళవారం సూర్య జయంతి(రథసప్తమి) వేడుకలకు తిరుమలకొండ సిద్ధమైంది. అధికారయంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుని జాగ్రత్తలతో అప్రమత్తమయ్యారు. నేడుఒకరోజే ఉదయం నుండి రాత్రి వరకు వరుసగా ఏడు వాహనాలపై ఏడుకొండల స్వామి దర్శనమివ్వనుండటం విశేషం. నేటి ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనంపై శ్రీమన్నారయణుడు విశేష అలంకరణలో వాహనమండపం నుండి బయలుదేరి 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిస్తారు. ఆతరువాత ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్న శేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభ వాహనసేవలు వరుసగా జరుగుతాయి. ఈ వాహనసేవల వీక్షణకు తిరుమలకు తరలివచ్చే 2లక్షలమందికిపైగా భక్తులకు చిన్నపాటి

**ఉదయం నుంచి రాత్రి వరకు వాహనసేవలు**

**అన్ని ప్రత్యేక దర్శనాలు, సేవలు రద్దు**

అసౌకర్యం కలగకుండా, లోటుపాట్లు తెలియకుండా టిటిడి అధికారయంత్రాంగం స్దిదమైంది. నేడు ఈ ప్రత్యేక ఉత్సవాల కారణంగా ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు.రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై ఇప్పటికే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మణికంఠచందోలు, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధనరాజు ,విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు సమన్వయంతో స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లలోనికి ఉదయం 3గంటల నుండి భక్తులను అనుమతిస్తారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులు సిద్ధమయ్యారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేశారు. అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు.

# తిరుపతిలో డిప్యూటీ మేయర్ ఎన్నికలో కుట్ర

### - కూటమి దాడితో సొమ్మసిల్లిన వైసిపి కార్పొరేటర్



**తిరుపతి,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిమున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో ఖాళీఅయిన రెండవడిప్యూటీ మేయర్ ఎన్నికలకు కొన్నిగంటల ముందే తిరుపతిలో కూటమి పార్టీల నేతలు కుట్రలు చేశారనే బలమైన ఆరోపణలు వైసిపి నేతలు వ్యక్తం చేశారు. కౌన్సిల్‌లో కార్పొరేటర్ల బలం లేకున్నా కూటమి పార్టీల నేతలు, తిరుపతి ఎంఎల్ఎ అక్రమంగా, బెదిరించి వైసిపి కార్పొరేటర్లను ప్రలోభపెట్టారని ఆరోపించారు. డిప్యూటీమేయర్ ఎన్నిక జరిగే తిరుపతిలోని ఎస్వీయూనివర్సిటీ సెనేట్‌హాల్‌కు పద్మావతిపురంలోని భూమన కరుణాకర్‌రెడ్డి ఇంటివద్ద నుండి 28మంది వైసిపి కార్పొరేటర్లు, ఎంపి, ఎంఎల్‌సితో కలసికట్టుగా బయలుదేరిన వాహనాన్ని కూటమిపార్టీల నేతలు అడ్డుకుని దాడికి దిగారు. ఈ దాడిలో వైసిపి మహిళ కార్పొరేటర్ రత్నకుమారి సొమ్మసిల్లిపోయారని వైపిసి నేతలు తెలిపారు. తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, ఎంఎల్‌సి డాక్టర్ సుబ్రమణ్యంపై కూడా దాడికిపాల్పడ్డారనేది బలమైన ఆరోపణలు. ఒక్కసారిగా వైసిపి కార్పొరేటర్ల ప్రయాణిస్తున్న బస్సును అడ్డుకుని రాళ్ళతో దాడిచేయడంతో ఏం జరగుతుందనే దిక్కుతోచక ఆందోళనకు గురయ్యారు. కూటమి దాడి బారినుండి తప్పించుకుని గంట ఆలస్యంగా సెనేట్‌హాల్ వద్దకు చేరుకునే సమాయానికి కోరం లేకుండా డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదావేస్తున్నట్లు తిరుపతి జెసి శుభంబన్సల్ తెలిపారు. ఇదిలా ఉండగా గత వారంరోజులుగా తిరుపతిలో డిప్యూటీ మేయర్ ఎన్నిక విషయంలో ఎడతెగని ఉత్కంఠత నెలకొంది. కార్పొరేషన్‌లో పటు ట్కోల్పోకూడదని వైసిపి నేతలు కార్పొరేటర్లను కాపాడుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. చివరకు సోమవారం ఉదయం పద్మావతిపురంనుండి బయలుదేరిన వైసిపి కార్పొరేటర్లను అడుగడుగునా అడ్డుకున్నారని ఆందోళన చెందారు. తొలిసారిగా తిరుపతి మున్సిపాల్టీ నుండి తిరుపతి నగరపాలక సంస్థగా అప్‌గ్రేడ్ చెంది 2021 ఏప్రిల్‌లో జరిగిన తొలి కౌన్సిల్ ఎన్నికల్లో 50 మంది కార్పొరేటర్లకుగాను అప్పటి అధికారంలో ఉన్న వైసిపి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి 22 డివిజన్లలో వైసిపి కార్పొరేటర్లను ఏకగ్రీవం చేసుకున్నారు.మిగిలిన 28 డివిజన్లకు ఎన్నికలు జరగ్గా ఒక డివిజన్‌లో కొన్ని సాంకేతిక కారణాలతో వాయిదాపడింది.ఇప్పటికీ ఆ డివిజన్ ఎన్నికలు జరగలేదు.

కాగా ఏడాదిన్నర క్రిందట 24వ డివిజన్ కార్పొరేటర్ హనుమంతనాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఇప్పుడు 48మందిలో ఒక టిడిపి కార్పొరేటర్, మరో 10మంది వైసిపి కార్పొరేటర్లు స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం మేయర్‌గా కొనసాగుతున్న డాక్టర్ శిరీష, ఉప మేయర్‌గా ఉన్న ముద్రనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్లే. వైసిపికార్పొరేటర్లు కొందరు పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నా వైసిపికి బలంగా 37మంది కార్పొరేటర్లు ఉన్నారనే విశ్వాసం ఇప్పుడు ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవు తోంది. మొత్తం మీద సోమవారం కోరంలేక వాయిదాపడటంతో మరోసారి ఏంజరగనుందనేది వైసిపిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

# నలుగురు వైఎస్సార్సీ కార్పొరేటర్లు కిడ్నాపంటూ పుకార్లు

### - తిరుపతి నగరపాలికలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా - ఆలస్యంగా హాజరైన వైఎస్సార్సీ కార్పొరేటర్లు

**తిరుపతి,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** తొలినుండి ఉద్రిక్తతలు...ఉత్కంఠత మధ్య కొనసాగుతున్న తిరుపతినగరపాలక కౌన్సిల్‌లో రెండవడిప్యూటీ మేయర్ ఎన్నిక వ్యవహారం సోమవారం ఉదయం నిర్దేశిత సమయంలోపు అధికమంది వైసిపి కార్పొరేటర్లు చేరుకోలేకపోవడంతో కోరం లేక వాయిదాపడింది. కౌన్సిల్‌లో ప్రస్తుత మేయర్ డాక్టర్ శిరీషతోబాటు వైసిపి డిప్యూటీ మేయర్ అభ్యర్థి లడ్డూభాస్కర్‌రెడ్డి ,ప్రత్యేక సభ్యులుగా ఉన్న తిరుపతి ఎంపి, ఎంఎల్‌సితో బాటు మరో 22మందివరకు వైసిపి కార్పొరేటర్లు సోమవారం మధ్యాహ్నం 12.10గంటల వరకు ఎన్నిక జరిగే సెనేట్‌హాల్‌కు చేరుకోలేకపోవడంతో కోరంలేక వీగిపోయింది. దీంతో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన తిరుపతి జెసి శుభంబన్సల్ వాయిదావేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి నగరపాలకసంస్థకు 2021లో తొలిసారిగా కౌన్సిల్ ఎన్నికలు జరగడం, 50మంది కార్పొరేటర్లకు 48మంది వైసిపి వారే ఎన్నికకావడం తెలిసిందే. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో తిరుపతి ఎంఎల్ఎ అభ్యర్థిగా వైసిపి తరపున రెండవ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పోటీచేయడంతో ఆ పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఎనిమిదినెలల తరువాత రాష్ట్రంలో ఖాళీఅయిన మున్సిపల్ ఛైర్మన్లు, వైస్‌ఛైర్మన్లు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు ఎన్నికకు తాజాగా నోటిఫికేషన్ వెలువడటంతో తిరుపతిలో వైసిపి బలంగా ఉన్నా కూటమినేతలు ఆ పదవి కోసం ప్రాకులాడారు.గత నాలుగైదురోజులుగా తిరుపతిలో అనూహ్యనాటకీయ రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉన్న ఏడాదికాలంలో కౌన్సిల్‌లో పూర్తి పట్టుకోల్పోకుండా సత్తా చాటాలనే బలమైన విశ్వాసంతో వైసిపి నేతలు తమ కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నంలో క్యాంపులకు తరలించారు. ఏకంగా విప్ కూడా జారీచేవారు. ఆ పార్టీ డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా శేఖర్‌రెడ్డిని ప్రకటించారు. కానీ మరుసటిరోజే అతని నిర్మాణం ఇంటిపై కన్నేసి నిబంధనలుకు విరుద్ధమంటూ పడగొట్టడంతో ఆయన పోటీనుండి బయటకు వచ్చేశారు. దీంతో ఆదివారం సాయంత్రానికి లడ్డూభాస్కర్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. కూటమిపార్టీలు మాత్రం తమ అభ్యర్థి ఎవరనేది ప్రకటించలేని పరిస్థితి నెలకొంది. సోమవారం ఉదయం డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగాల్సి ఉండగా ముందుగానే వైసిపి కార్పొరేటర్లు బయలుదేరిన బస్సును కూటమి నేతలు అడ్డుకుని దాడిచేశారని, దీంతో భయపడిన వైసిపి నేతలు గంట ఆలస్యంగా ఎస్వీయూవద్దకు చేరు కున్నారు. అప్పటికే ఎన్నిక కోసం వైసిపికి చెందిన 20మంది కార్పొరేటర్లు, టిడిపి ఒక కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణతోబాటు జనసేన పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మొత్తం 22మంది హాల్‌లో సిద్దంగా ఉన్నారు. అయితే వీరిలో కూడా 7మంది వరకు కార్పొరేటర్లు కూటమికి మద్దతునిస్తున్నారనేది సమాచారం. ఈ నేపధ్యంలో వైసిపి కార్పొరేటర్లు 26మంది, ఎంపి,ఎంఎల్‌సి కూడా సమయానికి రాకపో వడంతో కోరంలేక ఎన్నిక మంగళవారం ఉదయానికి వాయిదాపడింది.



డిప్యూటీ మేయర్ ఎన్నికకు ఆలస్యంగా వచ్చి వాయిదాతో వెనుదిరిగిన వైసిపి కార్పొరేటర్లు

# తిరుమల సమాచారం

## వసంతపంచమిన శాస్త్రోక్తంగా వార్షిక విశేషపూజ



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాత వార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వసంతపంచమి పర్వదినాన సోమవారం ఉదయం వార్షిక విశేషపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇకపై ప్రతి ఏడాది వసంతపంచమి పర్వదినాన ఈ పూజను సర్కార్(ఏకాంతంగా)టిటిడి నిర్వహించనుంది. గతంలో ప్రతి సోమవారం ఉదయం దేవదేవుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి విశేషపూజ ,స్నపనతిరుమంజనం జరిపించేవారు. ఉత్సవమూర్తుల అరుగుదలను అరికట్టి భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఏడాదికోసారి మాత్రమే అభిషేకం నిర్వహించాలని జీయంగార్లు,అర్చకులు, ఆగమపండితుల సూచనలతో ఏడాదికోసారి జరిపించాలని నిర్ణయించారు. ఈ మేరకు తొలిసారిగా ఈ విశేషపూజను శ్రీవారి ఆలయంలోని కల్యాణమండపంలో సోమవారం ఉదయం వైభవంగా వేదోక్తంగా నిర్వహించారు. ఆలయఅర్చకులు ముందుగా ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామిని వేంచేపుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చతుర్థశ కళశావాహనంతో పుణ్యాహవచనం, వివిధ క్రతువులను నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతితో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ పూజాకార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


## నడకదారిలో సౌకర్యాలు బావున్నాయి

### - ఆకస్మిక తనిఖీల్లో టిటిడి ఇఒతో భక్తులు



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమిపర్వదినానికి ముందుగానే కాలి నడకన తిరుమలకు అలిపిరి మార్గంలో నడచివచ్చే భక్తులను సౌకర్యాలపై, వసతులపై టిటిడి ఇఒ జె.శ్యామలరావు పలకరించి ఆరా తీశారు. సోమవారం ఉదయం ఇఒ శ్యామలరావు ఎలాంటి హంగు, ఆర్బాటం లేకుండా సామాన్య భక్తుడిలా నడకదారిలో వచ్చారు. మోకాళ్ళ పర్వతం వద్ద, అలిపిరి గాలిగోపురం ప్రాంతాల్లో ఇఒ భక్తులను పలకరించారు. భక్తులకు నడకమార్గంలో భద్రత, సౌకర్యాలపై విచారణ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, అంబులెన్స్ సర్వీస్‌ను పరిశీలించి ఉద్యోగులకు సూచనలు చేశారు. నడకమార్గంలో పరిశుభ్రతతోబాటు భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతపై అభిప్రాయాలు సేకరించారు.

## ఎస్వీసర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.50లక్షలు విరాళం



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్టలలో భాగంగా దాతలు అన్ని పథకాలకు విరాళాలందిస్తున్నారు. తాజాగా సోమవారం ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు రేణిగుంటకు చెందిన సి.మోహన 50లక్షలు రూపాయలు

విరాళాల చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఆమె బ్రిటీష్‌ఛారిటీస్‌లో యుఎన్‌లో పనిచేస్తు న్నారు. దాత విరాళంపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ప్రత్యేకంగా అభినందించారు.

## అన్నప్రసాదాలు రుచికరంగా ఉన్నాయా?

### - భక్తులను పలకరించిన ఇఒ



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమి వేడుకలకు అశేషసంఖ్యలో భక్తులు తరలిరానుండటంతో అన్నప్రసాదాలు ఎలా ఉన్నాయనే కోణంలో సోమవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు తనిఖీలు చేశారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం చేరుకుని అక్కడ భక్తులతో కలసి అన్నప్రసాదాలు స్వీకరించారు. అంతేగాక ఇప్పుడు ఎలా ఉన్నాయి. రుచికరమేనా...ఇంకా ఎలాంటి మార్పుచేయాలా అని అభిప్రాయాలు సేకరించారు. పలువురు భక్తులు గతంకంటే ఇప్పుడు నాణ్యత,రుచికరంగా ఉందని తెలిపారు.

## ప్రయాగ్‌రాజ్‌లో వేడుకగా ప్రత్యేక ఊంజల్‌సేవ



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభేళాలో భాగంగా వసంతపంచమిన సోమవారం ఉదయం ప్రత్యేక ఊంజల్‌సేవ నిర్వహించారు. ప్రయాగ్‌రాజ్‌లోని శ్రీవారి నమూనా ఆలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం మలయప్పస్వామిని సరస్వతిదేవి అలంకారంలో ఊయలపై భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు. విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ఊంజల్‌సేవను తిలకించి భక్తితో పరవశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ శివప్రసాద్, హెచ్‌డిపిపి అదనపు కార్యదర్శి రామ్‌గోపాల్, ఎఇఒ రవి తదితరులు పాల్గొన్నారు.

## వందశాతానికి చేరువలో రైల్వే విద్యుదీకరణ

### - గుంతకల్లులో విద్యుదీకరణ వందేళ్ల వసంతోత్సవం




రైల్వే విద్యుదీకరణ వంద వసంతాల వేడుకల దృశ్యం

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త** భారతీయ రైల్వే భవిష్యత్తు విద్యుత్ రంగానిదేనని వక్తలు పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రానున్న కొద్దిరోజుల్లో వంద శాతానికి చేరుకుంటుందని వారు తెలిపారు. భారతీయ రైల్వేలో విద్యుదీకరణ ప్రారంభమై వందేళ్లైన సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే విద్యుదీకరణ వందేళ్ల వసంతోత్సవం వేడుకలు ఆనందోత్సహాలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా జరిగిన ర్యాలీని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ రైల్వే ప్రాంతాల మీదుగా జంక్షన్ ప్రాంగణానికి చేరుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ డిఈఈలు సుదర్శన్‌రెడ్డి,యల్లయ్య,సీనియర్ డిఎంఈ మంగాచార్యులు,డిఈఈ ఆర్ నాగేశ్వరరావు,మధుసూదనరావు,మురళీధర్ తదితరులు మాట్లాడుతూ భారతావనిలో రైల్వే విద్యుదీకరణ ప్రస్థానం ప్రప్రథమంగా తొలి విద్యుత్ రైలు 1924ఫిబ్రవరి 3న బొంబాయి వీటి-కుర్లా స్టేషన్ల మధ్య ప్రారంభమైందన్నారు. నాడు 16కి.మీలతో ప్రారంభమైన రైల్వే విద్యుదీకరణ ప్రయాణం నేడు దేశవ్యాప్తంగా విస్తరించిదన్నారు.

# స్టయిపెండ్ పెంచాలని నిరసన దీక్షలు

**గరివిడి (విజయనగరం జిల్లా ) ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** రాష్ట్రంలో నాలుగు పశువైద్య కళాశాలల విద్యార్థులు స్టయిఫండ్ పెంపుదల కోరుతూ వీధికెక్కారు. పుస్కర కాలం పెంచిన స్టయిఫండ్ పైకాన్నే ఇప్పటికీ అదే స్టయిఫండ్‌ని కొనసాగించడం పట్ల విద్యార్థులు పోరుబాట పట్టారు. విద్యార్థులకు చాలీచాలని స్టయిఫండ్ చెల్లిస్తుండటంతో తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య శిద్యాలయం పరిధిలో గల గరివిడి, ప్రొద్దుటూరు, గన్నవరం, తిరుపతి పశు ఐవద్య కళాశాలలకు చెందిన సుమారు 1500 మంది విద్యార్థులు సోమవారం నుంచి తరగతులు బహిష్కరించి నిరశన దీక్షలకు ఉపక్రమించారు. పశు వైద్య విద్యలో నాలుగేళ్ళ పూర్తయి ఇంటర్నెషిప్‌కి వెళ్ళే విద్యార్థులకు నెలకు 7240 రూపాయలు స్టయిఫండ్ ప్రభుత్వం చెల్లిస్తుంది. 2013కి ముందు 4,500 చెల్లించే స్టయిఫండ్ 2013లో 7240కి పెంపుదల చేశారు. ప్రస్తుతం 7240 స్టయిఫండ్‌నే చెల్లిస్తున్నారు. పుస్కర కాలంగా స్టయిఫండ్ పెంపుదల జరగకపోవడం దారుణమని విద్యార్థులు వాపోతున్నారు. ఎబిబిఎస్ విద్యార్థులకు స్టయిఫండ్ చెల్లించే మాదిరిగానే 25 వేలు స్టయిఫండ్ చెల్లంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఎంబిబిఎస్ విద్యార్థులు మాదిరిగానే తాము వైద్య సేవలు అందినస్తున్నామని విద్యార్ధులు పేర్కొన్నారు. అలాగే మేము చెల్లించే ఫీజులు మాత్రం నిరంతరం పెరుగుతూనే ఉన్నాయని విద్యార్థిలోకం పేర్కొంటూ, తక్షణమే స్టయిఫండ్ పెంపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధన కోసం నిరసన దీక్షలకు దిగిన విద్యార్థులు చేసిన నినాదాలతో కళాశాల నిరసన దీక్షల శిబిరాల్లో మార్మోగాయి. కాగా గతంలో తాము నిరసన దీక్ష చేపట్టిన సందర్భంలో అప్పటి పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు సమస్య పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని ఆయన హామీ మేరకు నిరసన దీక్షలు విరమించామని విద్యార్థులు పేర్కొన్నారు. అయితే ఆయన హామీ నెరవేరలేదని వారు తెలిపారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తమ సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రాష్ట్రంలో 1500 మంది పశువైద్య విద్యార్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



నాలుగు కళాశాలకు చెందిన అన్ని బ్యాచ్‌ల 1500పై చిలుకు విద్యార్థులు ఉద్యమం బాట పట్టి తమ నిరసన గళం విప్పడంతో కళాశాలల ప్రాంగణాల్లో వాతావరణం వేడెక్కింది తమ సమస్యలు పరిష్కరించేటంతవరకు నిరాహారదీక్ష విరమించే ప్రశ్నే లేదని విద్యార్థి లోకం స్పష్టం చేసింది. పశువైద్య విద్యార్థులు స్టయిఫండ్ సమస్యతో పాటు ఇతర సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి విద్యార్థుల ఉద్యమానికి తెరదించాల్సిన అవశ్యం ఎంతైనా ఉంది. పశువైద్య విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం వారి సమస్యలపై దృష్టి సారిస్తుందని విద్యార్థులు గంపెడశతో ఉన్నారు. కాగా ఆయా కళాశాలల అసోసియేట్ డీన్‌లకు విద్యార్థులు స్టైక్ నోటీసులను అందించారు.

వార్త

వినడంలో మనసి తొందర పడాలి. కాని మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

-జేమ్స్ జ్యాడిత్

# అక్రమ వలసదారుల కట్టడికిది తగునా?

అక్రమ వలసదారులను 'గ్వాంటానామో బే'కి తరలించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సిద్ధమైనట్లే ఉంది. కాదు..కాదు..ఆయన స్పష్టంగానే చెప్పారు. ఆ మేరకు ప్రెసిడెన్షియల్ మెమోరండంపై సంతకం కూడా చేసేయడంతో ప్రపంచ మంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది.30 వేలమందిసామర్థ్య మున్న గ్వాంటానామో బేలో ఇప్పటివరకు ఉగ్రవాదులను మాత్రమే నిర్బంధించేవారు. అది భూతల నరకమని పెద్ద గా చెప్పుకోనక్కరలేదు. ముందస్తు హెచ్చరికలున్నాఅక్రమ వలసదారులు పట్టించుకోవడం లేదని అభియోగాలుండ బట్టే ట్రంప్ ఇలాంటినిర్ణయాని కొచ్చేశారు.తాజాగా అక్రమ వలసదారులను ఆయా దేశాలు కట్టడి చేస్తాయనేనమ్మకం లేకనే, విధి లేక ఇలా వ్యవహరించ తప్పలేదని ట్రంప్ చెప్పకనే చెప్పారు. వీసా గడువు ముగిసినా ఏడు వేల మంది భారతీయులు ఇంకా అమెరికాలోనే ఉన్నారని అమెరికా కాంగ్రెస్ ఏర్పాటు చేసినకమిటీ దృష్టికి సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్ డైరెక్టర్ జెస్సికా. ఎం.వాఘన్ తీసుకువెళ్లారు. వీరంతా స్టూడెంట్(ఎఫ్-1, ఎం-1) వీసా లు, ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసా(జే వీసా)లపై అమెరికాకు వచ్చారని, 2023లో వీరి వీసాల గడువు ముగిసిందని స్పష్టం చేశారు. విద్యార్థి, ఎక్స్ఛేంజ్ వీసాలపై అమెరికాకు వస్తున్న చాలా మంది వీసాలగడువు 2023లోనే ముగి సినా అమెరికాలో అక్రమంగా ఉంటున్నారు. వారిలో 7 వేల మంది, భారతీయులే. వీరిలో2 వేల మంది విద్యా ర్థులున్నట్లు లెక్కలు తేల్చారు. బ్రెజిల్, చైనా,కొలంబియా, భారత్ నుంచి రెండేసి వేల మందికి పైగా విద్యార్థులు గడువు ముగిసినా అమెరికాలోనే నివసిస్తున్నట్లు కాంగ్రెస్ దృష్టికి తీసుకువచ్చారు. 32 దేశాలకు చెందిన విద్యార్థు లు, ఎక్స్ఛేంజ్ విజిటర్లలో 20 శాతానికి పైగా వీసా గడు వు దాటినా అమెరికాను వదిలి పెట్టడంలేదు. ప్రధానంగా ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు తీసుకున్నవారే ఉల్లంఘనల కు పాల్పడుతున్నారని వాఘన్ అభియోగం. కాగాహెచ్-1 వీసాలను అమెరికా విశ్వ విద్యాలయాల్లో పూర్తి కాలపు కోర్సులు చేసేవారు, స్కూళ్లు,కాలేజీల్లో చదువుకునే వారి కి జారీ చేస్తారు. వృత్తివిద్య, నాన్-అకడమిక్ ప్రోగాము లు చదివేవారికి ఎం1 వీసాలను అందజేస్తారు. వీసాల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో వ్య వస్థలో, చట్టాల్లో ప్రక్షాళన అవసరమని వాఘన్ అభిప్రా యపడితే మంచిదే .కాదనలేం. వీసా గడువు ముగిశాక మారుమూల ప్రాంతాల్లో ఉంటున్న వారిని సైతం కూడా గుర్తించి, వెనక్కి పంపేలా ఇంటీరియర్ ఎన్ఫోర్స్మెంట్ ను బలోపేతం చేయాలని ఆఘ మేఘాలపై నిర్ణయించేయడం ఒక్కటే భారతీయ విద్యార్థుల్ని ఇబ్బందిపెడుతోంది.ఇందు కోసం కాంగ్రెస్ చట్టసవరణ చేయాల్సి ఉంటుంది. ఈలో గానే ట్రంప్ దూకుడు. ఇప్పటికే కొలంబియా వంటి దేశాలు తమ విద్యార్థులను వెనక్కి రప్పించేసుకుంటు న్నాయి. ప్రతి విద్యార్థి చదువు పూర్తవ్వగానే వారి సొంత దేశాలకు వెళ్లేందుకు సిద్ధపడాలి'.కానీ వారి ఆలోచనలు ఎలా లేవు. ఒకసారి వెళితే ఏదో ఓ మిష మీద ' అక్కడే ఉండాలనుకోవడం,అది అమెరికన్ల ఉపాధిని దెబ్బ తీస్తోం దనే ఆలోచన చేయబట్టి తాజా విధానాలకుపురికొల్పాయి. అమెరికాలో వృత్తి నిపుణులకు ఇచ్చే హెచ్-1బీ వీసాల జారీ ఇకపై మరింత కఠినతరం చేస్తారు. "రీసెర్చ్, నాన్ ప్రాఫిట్ వంటివీసాలు అపరిమితంగా ఉండకూడదు.వాటి సంఖ్యను 75 వేల లోపునకు కుదించాలి. ఒకవేళ వీసా సబ్స్క్రిప్షన్లు ఎక్కువగా ఉంటే అధికంగా వేతనాలు చెల్లించే సంస్థలకు ప్రాధాన్యమివ్వాలి.హెచ్-1బీ గడువును రెండేళ్ల కు నిర్ణయించాలి. అవసరాన్ని బట్టి మాత్రమే నాలుగేళ్లకు పొడిగించే వెసులుబాటు ఉండాలి. గ్రీన్ కార్డు దరఖాస్తు పెండింగ్లో ఉంటే ఆటోమేటిక్గా పొడిగించే హెచ్-1బీ విధానం ఉండరాదు. ఇవన్నీ వాఘన్ సిఫార్సులుకూడా. స్టెమ్ కోర్సులు చేసిన అమెరికన్లలో ఆరింట ఒక వంతు మంది అంటే 20లక్షలమంది ఎలాంటి ఉద్యోగాలు చేయ డం లేదని తేలింది. అందుబాటులో ఉన్న మానవ వన రులను వినియోగించుకునేందుకు వీసా విధానాలను ప్రక్షా ళన చేయడం ఒక్కటే వారి ముందున్న ఏకైక మార్గం. అమెరికా ప్రభుత్వం ఇటీవల హెచ్1బీ వీసా వ్యవస్థలో తెచ్చిన మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని పరిశీలకులు అంటున్నారు. వీసా వ్యవస్థలో పారదర్శకత పెంపొందించేందుకు తెచ్చిన ఈ మార్పుల కారణంగా హెచ్1బీ వీసా రిజిస్ట్రేషన్ల సంఖ్య గత ఆర్థిక సంవత్సరం తో పోలిస్తే ఈ మారు అమెరికా వీసా కొత్త నిబంధనల వచ్చాక హెచ్1బీ వీసా రిజిస్ట్రేషన్ల సంఖ్యలో ఈసారి ఏ కంగా 38శాతం తగ్గుదల నమోదైంది. మునుపటి నిబం ధనల ప్రకారం, ఒక్కోలబ్ధిదారుడి కోసం పలు కంపెనీలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ఈ విధానమే లబ్ధిదారులకు వీసా వచ్చే అవకాశాలను గణనీయంగా పెంచింది. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభు త్వం రిజిస్ట్రేషన్కు సంబంధించి కీలక మార్పు చేసింది. ఒక లబ్ధిదారుడిపై ఒకే రిజిస్ట్రేషన్ను మాత్రమే అనుమతి స్తామని పేర్కొంది.అమెరికాలో ఇటీవల విడుదలైన ఓపెన్ డోర్ నివేదికలో అక్కడ మొత్తం11.26లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉండగా అందులో భారతీయులే 3.30లక్షల మంది ఉన్నారు.వీరిని లక్ష్యంగా చేసుకుని అమెరికా అధి కారులు జరుపుతున్న తనిఖీలు వీరికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తోంది.అంతకన్నా కూడా ఏమీ చేయలేని పరిస్థితి. అమెరికా ఇమ్మిగ్రేషన్ విధానంలో కీలక సంస్క రణల దిశగా అడుగులు పడుతున్నాయి.వలసదారులు ప్రశాంత వాతావరణంలో తిరిగి వెనక్కిపంపడం అమెరికా కు శ్రేయస్కరం. వివిధదేశాలతో సంబంధ బాంధవ్యాలను నెరపుకోవడానికి

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే.



మెక్ డొనాల్డ్

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులు అవుతారు.



రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### ఎమ్మెల్యేలను కట్టడి చేయాలి!

రాష్ట్రంలో పలువురు కూటమి ఎమ్మెల్యేలు హద్దు దాటి ప్రవర్తించడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది! పార్టీ కార్యకర్తలనే కాకుండా అధికారులను, మీడియా వారిని కూడా బెదిరించడం పరిపాటిఅయింది! ముఖ్యంగా ఫిరా యింపుదారులు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారు, కొంతమంది ఎన్ఆర్ఐ ఎమ్మెల్యేలు కన్నుమిన్ను కానకుం డా ప్రవర్తిస్తున్నారు! మద్యం దుకాణాల వారిని, రియల్ ఎస్టేట్,ఇతరగుత్తేదారులను కమిషన్ల కోసం బెదిరించడం, వారిపై జులుం ప్రదర్శిస్తున్నారు! వాళ్ల ఆయా నియోజక వర్గాలకు సామంత రాజుల్లా దందాలు చేస్తున్నారు! ఈ ధోరణిఇలాగే కొనసాగితే2019పునరావృతం అవుతుంది. ఇప్పటికే చాలామంది కార్యకర్తలు నిరాశనిస్పృహలకు లో నయ్యారు.కూటమిపెద్దలు పరిస్థితినివెంటనే చక్కదిద్దాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### భక్తులను నియంత్రించాలి

నేడుప్రజలలో భక్తి ఎక్కువఅయింది.హిందువులలో పూజ లు తీర్థయాత్రలు చేసే భక్తులసంఖ్య నానాటికీ పెరిగిపో తోంది. ఇది ఒకందుకు మంచిదే. కానీ నాణ్యానికి మరో వైపు కూడా చూడాలి. ఏది కుడా అతి కాకుంటే మంచిదే. ముఖ్యంగా భక్తిప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి. ఈ భక్తి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. అంతే కానీ పుణ్య స్నానాలకు పోతే ప్రాణాలు పోయే పరిస్తితి రావడం దురదృష్టకరం. కానీ ఆ ప్రచార మాధ్య మాలు అక్కడ జనతాకిడి గురించి కుడా తెలుపాలి.భక్తుల కు అక్కడ పరిస్థితుల పట్ల అవగాహన కల్పించాలి.

- శ్రిష్టి శేషగిరి, సికిందరాబాద్

### స్వదేశీ ఉత్పత్తులను పెంచాలి

భారత్ నేడు అయిదు వేలకోట్ల డాలర్లవిలువ చేసే కం ప్యూటర్లు, మొబైల్ఫోన్లు, టెలీకమ్యూనికేషన్ వ్యవస్థలను దిగుమతి చేసుకుంటోంది. ప్రతీఏడాది ఈ దిగుమతులలో 1శాతం వృద్ధిరేటు వుంటుందని పరిశ్రమ అంచనా వేస్తోం ది. దీనికి బదులుగా మన దేశంలోనే ఎలక్ట్రానిక్స్ రంగం లోవిస్తారంగా పరిశోధనలను ప్రోత్సహించి కనీసం వచ్చే అయిదేళ్ల నాటికైనా ఈ ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వదేశం లోనే ఉత్పత్తి చేయగలిగే విధంగా ప్రభుత్వం తగిన ప్రణాళికలను అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్,కోటి వీధి, శ్రీకాకుళం

### అప్పుల ఊబిలో రాష్ట్రం

కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు చేసిన అప్పు ఒక కోటి యాభై లక్షలకోట్లని కొన్నిగణాంకాలు చెబుతున్నాయి.రాష్ట్రాలు తక్కువ చేసాయా అంటే లేదనేచెప్పాలి ధనికరాష్ట్రంగా చెప్పబడుతున్న తెలంగాణరాష్ట్రం అప్పుఎనిమిది లక్షలకోట్లట.విభజన తరువాత అతి బీద రాష్ట్ర మయిన ఆంధ్రప్రదేశ్ అప్పులు దాదాపు పధ్నా లుగులక్షల కోట్లట.ఈ అప్పులిచ్చిన రిజర్వ్బ్యాంకుకు నెలనెలా వడ్డీలే కట్టుకుంటూపోతే అసలు తీరేదెప్పుడు? ఎప్పటికి తీరదు కాక తీరదు. ఆర్థికంగా అధమ స్థితిలో నున్న రాష్ట్రాన్ని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దేశంలోనే ప్రథమ స్థానంలోకి తీసుకెళ్లడానికి అధికంగాశ్రమపడుతున్నారు. ఇతర రాష్ట్రాలుకూడా అప్పులుఊబిలో కూరుకుపోయాయని తెలుస్తోం ది.ఈ అప్పులముప్పు నుంచి తప్పించు కోవాలంటే ప్రథమంగా ఉచితాలను ఉపసంహరించి ఉపాధి మార్గాలను చూపాలి.

-ఎన్. రామలక్ష్మి ,సికింద్రాబాద్

### కుంభమేళాలో తొక్కిసలాట విషాదకరం

మహా కుంభమేళాలో తెల్లవారు జామున భక్తులు పోటెత్తడంతో జరిగిన తొక్కి సలాటలో దాదాపు 40 మంది ప్రాణాలు కోల్పో గా60మందికి పైగా గాయపడడం అత్యంతవిషాదకరం. మోని అమావాస్య నాడు గంగానదిలో ప్రత్యేకించి త్రివేణి సంగమం లోని జలాలు అమృతంతో సమానంగా ఉంటాయనేది భక్తుల విశ్వాసం.ఈ సమయంలో పుణ్యస్నానమాచరిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందనే నమ్మకంతో బుధవారం కుంభమేళాకు భక్తులు పోటెత్తారనీ తెలుస్తుంది. త్రివేణి సంగమం ప్రధాన ఘాట్ వద్దపుణ్యస్నానాలు చేసేందుకు వెళ్లగా కొందరు బారికేడ్ల ను దాటేందుకు ప్రయత్నించడం దాంతో అవి విరిగిపోయాయి. ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకోవడంవల్ల పరిస్థితి చేయి దాటిపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

### అనాథులవుతున్న తల్లిదండ్రులు

నేడు మానవుని మనసులో మార్పులొచ్చి, మనవ సంబంధాల స్థానంలో ఆర్థికసంబంధాలు రావడంతో కన్నవారిని గౌరవించ డం క్రమంగా తగ్గిపోయింది.పెద్దలకు గౌరవ మర్యాదలు దక్క డంలేదు. పెద్దలంటే గౌరవం,ప్రేమ ఈనాటి పిల్లలకు లేకుండా పోతోంది. డబ్బున్న వాళ్ల వృద్ధాశ్రమంలో చేర్పిస్తే, డబ్బులేని వాళ్ల అనాథాశ్రమంలో వదిలేసి, తమ బాధ్యత తీరిందని భావి స్తున్నారు.కనీసం వాళ్ల మనసు బాధపడకుండా చూసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గూఢచారి కార్యకలాపాలతో పెరిగిన ఉద్రిక్తతలు

ప్రపంచ వ్యాప్తంగా గూఢచారి సంస్థలు ఆ చట్టాలను పాటించకుండా రహస్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇవన్నీ భద్రతా వ్యూహంలో భాగమేనన్న వాదనను అనేక దేశాలు సమర్థిస్తున్నాయి. అయితే, ఇలాంటి చర్యలు నైతికంగా సమంజసమేనా? అనే ప్రశ్న ఎప్పటికీ చర్చనీయాంశంగా ఉంటుంది. భారతదేశం తన శత్రువులను ఎదుర్కోవడానికి ఈ వ్యూహాన్ని అనుసరించడం తప్పుకాదని కొంతమంది చెపుతున్నారు. ప్రపంచ దేశాలు తమ భద్రతా ప్రయోజనాల కోసం ఇలాంటి చర్యలు చేపడుతున్నప్పుడు, భారత్ మాత్రమే వెనుకబడి ఉండడం అనుచితమే అని వారి వాదన. దేశ భద్రతకోసం అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం అనివార్యం. కానీ,వాటిని ఎంత వరకు న్యాయసమ్మతంగా, వ్యూహాత్మకంగా అమలు చేస్తామన్నది రాజకీయ నాయకత్వంపై ఆధారపడి ఉంటుంది.

ఎం కె. కుమార్

కెనడా, భారత్ సంబంధాలు ఇటీవల తీవ్ర ఉద్రిక్తత లకు లోనయ్యాయి. కెనడా ప్రభుత్వం భారత హోం శాఖ మంత్రి అమిత్ షాపై సిక్కు ఖలిస్థాన్ నాయకులను లక్ష్యంగా చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించింది. ఈ ఆరోపణలు, 2023లో సిక్కు ఖలిస్థాన్ నాయకుడు సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించిన దర్యాప్తు నేపథ్యంలో వచ్చా యి. భారత ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండించింది. ఈ పరిణామాలు ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలను తీవ్రం గా ప్రభావితం చేశాయి. 2023 జూన్లో, బ్రిటిష్ కొలంబి యా ప్రావిన్స్లోని సుర్రే నగరంలోని గురుద్వారా వద్ద హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురయ్యాడు. నిజ్జర్ ఖలి స్థాన్ ఉద్యమానికి మద్దతు పలుకుతూ, భారత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ హత్య కెనడాలో భారత ప్రభుత్వం పై తీవ్రమైన ఆరోపణలకు దారితీసింది. కెనడా ప్రభుత్వం చేపట్టిన దర్యాప్తులో భారత గూఢచార సంస్థలు కెనడాలో నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని తేల్చాయి. వీటి లో హత్యలు, బెదిరింపులు,మాఫియా తరహా వత్తిళ్లు ఉన్నా యని చెప్తున్నారు. కెనడా అధికారులు ఈ కార్యకలాపాల వెనుక భారత గూఢచార సంస్థల హస్తంఉందని అంటున్నా రు.2024 అక్టోబర్లో కెనడా ఉప విదేశాంగ మంత్రి డేవిడ్ మోరిసన్ పార్లమెంట్లో మాట్లాడుతూ,హత్యాకుట్రలకు సం బంధించి ఉన్నతస్థాయి భారతీయ అధికారుల ప్రమేయం ఉందని చెప్పారు. అమిత్ షా కూడా ఇందులో భాగమని ధృవీకరించారు. అయితే,ఈ ఆరోపణల వెనుక ఉన్న ఆధా రాలను మాత్రం పూర్తిగా వెల్లడించలేదు. భారత ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండిస్తూ, అవి నిరాధార ఆరోపణలని, రాజకీయ ప్రయోజనాల కోసం గూఢచార కుట్రలని పేర్కొం ది. కెనడా ప్రభుత్వం ఆరుమంది భారతీయ దౌత్యవేత్తలను దేశం విడిచిపెట్టాలని ఆదేశించింది. ప్రతిస్పందనగా భారత్ కూడా ఆరు మంది కెనడియన్ దౌత్యవేత్తలను భారత్నుంచి పంపించింది. ఈ ఆరోపణలు కేవలం కెనడా భారత్ మధ్యే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రభావం చూపా యి. అమెరికా ప్రభుత్వం కూడా ఇదే తరహా ఆరోపణలను బయటపెట్టింది. అక్టోబర్ 2024లో, న్యూయార్క్లో నివసి స్తున్న మరో సిక్కు ఖలిస్థాన్ ఉద్యమ నాయకుడు గురు పత్వంత్ సింగ్ పన్నూన్ను హత్య చేసేందుకు భారతీయ గూఢచారి వికాస్ యాదవ్ కుట్ర పన్నినట్లు అమెరికాన్యాయ శాఖ వెల్లడించింది. ఖలిస్థాన్ ఉద్యమం 1980-90లలో ఉద్యమ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారింది. భారత ప్రభుత్వం దీన్ని జాతీయ భద్రతకు అతిపెద్ద ముప్పు గా పరిగణిస్తోంది. విదేశాల్లో సిక్కు ఖలిస్థాన్ ఉద్యమానికి మద్దతుగా ఉన్న కొన్ని వర్గాలను భారతదేశం శత్రువులుగా చూస్తోంది. భారతదేశం ఇలాంటి కార్యకలాపాలు చేస్తుందనే ఆరోపణలు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం. ఒక దేశ ప్రభుత్వం మరో దేశ భూభాగంలో నేరపూరిత చర్యలకు పాల్పడకూడదు. ఆ దేశ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘిం చట్టపరంగా చాలా తీవ్రమైన విషయం. ఈ రాజకీయ సంక్షోభం భారత్, కెనడా మధ్య సంబంధాలను మరింత బలహీనపరిచింది. ఇరుదేశాలు సంయమనంతో వ్యవహరిం చాలి. ద్వైపాక్షి క సంబంధాలను పునరుద్ధరించడా నికి, ఇరు దేశాల న్యాయవ్యవస్థల మధ్య సహకారం అవ సరం. ఇది కేవలం భారత్, కెనడా మధ్య ద్వైపాక్షి క వివా దంగా మాత్రమే కాలేదు. ప్రపంచ రాజకీయాలను ప్రభా వితం చేసే అంశంగా మారుతోంది. భారత గూఢచారి సంస్థలు



విదేశాల్లో నివసిస్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసేందుకు గతంలో చర్యలు చేపట్టాయా? ఈ ప్రశ్నకు సంబం ధించి కొన్ని ఆరోపణలు, నివేదికలున్నాయి. అయితే స్పష్ట మైన ఆధారాలు లేవు. 2020 నుండి పాకిస్థాన్లో జరిగిన 20 హత్యల్లో భారత గూఢచారి సంస్థ 'రా' ప్రమేయం ఉం దని 'ది గార్డియన్' పత్రిక నివేదించింది. ఈ హత్యలు విదేశాల్లో నివసిస్తున్న ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకోవడం అనే విధానంలో భాగంగా జరిగాయని పేర్కొంది. ఈ సంఘట నలపై వివిధ ఆరోపణలున్నాయి. భారత గూఢచారి సంస్థ లు విదేశాల్లో నివసిస్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసేందుకు చర్యలు చేపట్టాయా అనే విషయంపై స్పష్టమైన, ధృవీకరిం చిన ఆధారాలు లభ్యంకాలేదు. అంతర్జాతీయ సంబంధాలు, గూఢచారి కార్యకలాపాల స్వభావం కారణంగా, ఇలాంటి ఆరోపణలను నిర్ధారించడం కష్టసాధ్యం. అమెరికా, నాటో దేశాల గూఢచారి సంస్థలు విదేశాల్లో తమ శత్రువులను లక్ష్యంగా చేసేందుకు చర్యలు చేపట్టిన ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఈ చర్యలు సాధారణంగా తీవ్రవాద నేతలను లేదా తమ దేశాల భద్రతకు ముప్పుగా భావించిన వ్యక్తు లను లక్ష్యంగా చేసేవి. అమెరికా గూఢచారి సంస్థ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఏ ) విదేశాల్లో అనేక హత్యా చర్యలను నిర్వహించినట్లు నివేదికలు ఉన్నాయి. 2011లో పాకిస్థాన్లోని అబోటాబాద్లో అల్ఖైదా నేత ఒసామా బిన్ లాడెన్ను అమెరికా నేవీ సీల్‌లు హతమార్చారు. ఈ ఆపరే షన్ను సిఐఏ సమన్వయం చేసింది. 2011లో యెమెన్లో అమెరికా డ్రోన్ దాడిలో అన్వర్ అల్అవ్లాకీ అనే అమెరికా పౌరుడు, అల్ఖైదా నేత హతమయ్యాడు.అవ్లాకీపై అమెరికా భూభాగంలో దాడులు ప్రేరేపించాడని ఆరోపణలు ఉన్నా యి. నాటో సభ్య దేశాలు కూడా తమ గూఢచారి సంస్థల ద్వారా విదేశాల్లో లక్ష్యాలను హతమార్చిన ఉదాహరణలు ఉన్నాయి. టర్కీ గూఢచారి సంస్థలు గ్రే వోల్వ్స్ అనే తీవ్ర వాద గ్రూప్తో సంబంధాలు కలిగి, విదేశాల్లో రాజకీయ హత్యల్లో పాల్గొన్నట్లు నివేదికలున్నాయి. మార్టిన్ ఎలీ అనే మేధావి తన పరిశోధనలో టర్కీ "లోతైన రాష్ట్రం" గురించి వివరించారు. ఈ ఉదాహరణలు గూఢచారి సంస్థలు తమ దేశాల భద్రతా ప్రయోజనాల కోసం విదేశాల్లో లక్ష్యాలను ఎలా నిర్వహిస్తాయో చూపిస్తాయి. అయితే, ఇలాంటి ఆప రేషన్లు అంతర్జాతీయ చట్టాలు, సార్వభౌమాధికారాన్ని ఉల్లం ఘించే ప్రమాదం ఉంది, కాబట్టి ఇవి వివాదాస్పదంగా ఉం టాయి. ప్రపంచరాజకీయాల్లో దేశాలు తమ భద్రతా ప్రయో జనాలను కాపాడుకునేందుకు గూఢచారి కార్యకలాపాలను నిర్వహించడం సాధారణమే. అమెరికా, రష్యా, ఇజ్రాయెల్, చైనా వంటి శక్తివంతమైన దేశాలు విదేశాల్లో నివసిస్తున్న తమ శత్రువులను హత్యచేయడానికి గూఢచారి ఆపరేషన్లను నడిపినట్లు అనేక ఆరోపణలున్నాయి. అలాంటి సందర్భం లో భారతదేశం తన జాతీయ భద్రత కోసం ఇదే వ్యూహా న్ని అనుసరించడం తప్పేనా? అమెరికా గూఢచారి సంస్థ సిఐఏ అనేక అంతర్జాతీయ హత్యా కుట్రలకు పాల్పడినట్లు అనేక నివేదికలు సూచిస్తున్నాయి. రష్యా కూడా తన రాజ కీయ శత్రువులను లక్ష్యంగా చేసుకుని విదేశాల్లో హత్యలకు పాల్పడినట్లు అనేక సందర్భాలు ఉన్నాయి, ముఖ్యంగా 2006లో యుకెలో జరిగిన అలెగ్జాండర్ లిట్వినెంకో విష ప్రయోగ హత్య ఒక ఉదాహరణ. ఈ దేశాలు తమ భద్రత ను సమర్థించుకోవడానికి విదేశాల్లో నివసిస్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటుంటే, భారతదేశం కూడా అదే విధంగా వ్యవహరించడంలో తప్పేముంది? ఇటీవల భారత గూఢ చారి సంస్థలు కెనడా, అమెరికా, పాకిస్థాన్ వంటి దేశాల్లో హత్యా కుట్రలు చేస్తున్నాయనే ఆరోపణలువచ్చాయి. అంత ర్జాతీయ చట్టాల ప్రకారం, ఒక దేశం మరొకదేశ భూభా గంలో హత్యాచర్యలు చేపట్టడం అక్రమం. కానీ, ప్రపంచ వ్యాప్తంగా గూఢచారి సంస్థలు ఆ చట్టాలను పాటించకుండా రహస్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇవన్నీ భద్రతా వ్యూహం లో భాగమేనన్న వాదనను అనేక దేశాలు సమర్థిస్తున్నాయి. అయితే, ఇలాంటి చర్యలు నైతికంగా సమంజసమేనా? అనే ప్రశ్న ఎప్పటికీ చర్చనీయాంశంగా ఉంటుంది. భారతదేశం తన శత్రువులను ఎదుర్కోవడానికి ఈ వ్యూహాన్ని అనుసరిం చడం తప్పుకాదని కొంతమంది చెపుతున్నారు. ప్రపంచ దేశాలు తమ భద్రతా ప్రయోజనాల కోసం ఇలాంటి చర్యలు చేపడుతున్నప్పుడు, భారత్ మాత్రమే వెనుకబడి ఉండడం అనుచితమే అని వారి వాదన. దేశ భద్రతకోసం అవసరమై న నిర్ణయాలు తీసుకోవడం అనివార్యం. కానీ,వాటిని ఎంత వరకు న్యాయసమ్మతంగా, వ్యూహాత్మకంగా అమలు చేస్తామ న్నది రాజకీయ నాయకత్వంపై ఆధారపడి ఉంటుంది. ●

# కొంత మిత్రధర్మం..మరికొంత రాజకీయ కోణం!

ఫిజిక్స్ అరుణ్ కుమార్

ఆలోచనల్లో లక్ష్యాల దార్శనికతను జోడించి, అంకెల్లో 50లక్షల కోట్లకు పైగా చూపిస్తూ ప్రపంచంలోనే అత్య ధిక జనాభా కలిగిన మనదేశం గురించి గురజాడ వారి మాటలతో "దేశమంటే మట్టి కాదోయ్/దేశమంటే మనుష లోయ్ అంటూ 2047 వందేళ్ల స్వాతంత్ర్య భారత్ ముఖ చిత్రాన్ని ఆశావాదపు దృక్పథంతో ఆవిష్కరించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్ సాక్షిగా పేదలు,యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను చూపిస్తూ వారి ప్రసంగం కొనసాగింది. ప్రపంచం నేడు మా ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల గురించి చర్చిస్తుందంటూనే, 2025-26 వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టారు. మధ్యతరగతి కుటుంబాలకు వార్షిక ఆదా యపు పన్ను 12 లక్షల వరకు మినహాయింపు కల్పించటం ఊరట కలిగించే విషయం. సుస్థిరాభివృద్ధిని కొనసాగించేం దుకు నిర్మాణాత్మక సంస్కరణలు తప్పవంటూ,సున్నాశాతం పేదరికం వుండేలా అభివృద్ధి భారతాన్ని నిర్మించుకోవాలం టూ మన బాధ్యతను గుర్తు చేశారు. కృత్రిమ మేధ విస్తరణ తో చాలా తక్కువ కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తాయి. దానికనుగుణంగా మన విధానంలో, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంలో మనం ముందుండాలి. అందుకే అందరికీ క్వాలిటీ విద్యలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ సేవ లు, డిజిటల్ శిక్షణ, విద్యారంగంలో వినియోగం వంటివి స్వాగతించాల్సిన అంశాలుగా చెప్పుకోవచ్చు. పదేళ్లలో ఐఐటీ ల్లో విద్యార్థుల సంఖ్య పెంపు, ఐదేళ్లలో అదనంగా 75వేల మెడికల్ సీట్లు, అంగన్వాడీ కేంద్రాలకు కొత్త హంగులు, పరిశోధకులకు ఫెలో షిప్‌లు,5 ఐఐటీల ఏర్పాటు,50వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ తదితర కార్యక్రమాల ప్రతిపాదనలు ఆశావాదపు అవకాశాలుగానే కనిపిస్తున్నాయి. ప్రపంచ ఆహార కేంద్రంగా భారత్ వుండా లనే సంకల్పంతో వ్యవసాయానికి బడ్జెట్లో ప్రముఖ పాత్ర అందించారు. ఆహార భద్రత కోసం జీన్ బ్యాంకు ఏర్పాటు, పీఎం ధన్ ధాన్య కృషియోజన పథకంతో 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి, 3లక్షల నుంచి 5 లక్షలకు కిసాన్ కార్డుల పెంపు, పప్పు ధాన్యాల కోసం 6సంవత్సరాల ప్రణాళిక, పత్తి ఉత్పాదకతను పెంచటం, గ్రామాలన్నింటికీ మంచినీరు తదితర పథకాలతో రైతులకు లాభసాటి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను బడ్జెట్లో ప్రతిపాదించింది. ఎలక్ట్రానిక్ వాహనాలు, మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగేలా ధరలు తగ్గించారు.క్యాన్సర్ మందులు,లిథియం బ్యాటరీల ధరల తగ్గుదలతో పాటు,ఉడాన్ పథకం ద్వారా 120 రూట్ల లో విమాన ప్రయాణసౌకర్యం, గిగ్‌వర్కర్లకు ఆరోగ్య బీమా, గుర్తింపు కార్డులు, విద్యుత్ రంగంలో సంస్కరణలు, ఎస్సీ ఎస్టీ మహిళల కోసం కొత్త పథకం,పర్యాటక ప్రాంతాల అభి వృద్ధి,అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డేకేర్ క్యాన్సర్ సెంటర్లు వంటి ఎన్నో వివిధ రంగాల కార్యక్రమాలతో ఆర్థిక మంత్రి బడ్జెట్ అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపులో మిత్ర ధర్మం,రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోంది.సులభతర వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూనే, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారు. భారీ పెట్టుబడుల లక్ష్యం తో మూడో ఆర్థిక వ్యవస్థగా,గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్ గా వుంటూ వికసిత భారత్‌గా సుదీర్ఘ ప్రయాణం ఎందాక వెళ్తుందో కాలమే నిర్ణయించాలి.స్క్రిప్ట్ బాగానే వుంది. మరి సినిమా ఎలా వుంటుందో మన భవిష్యత్తు చెప్పాలి. ●

# తెలంగాణ రైజింగ్ బ్రాండ్ విశ్వవ్యాప్తం



బోరెడ్డి అయోధ్యరెడ్డి

కొంతమంది వ్యక్తులు మాటలకే పరిమితమవుతారు. మరికొంత మంది తమ పనితనాన్ని చేతల్లో చూపిస్తారు. కొంతమంది ప్రచార ఆర్భాటాలకే ప్రాధాన్యతనిస్తారు. కానీ పనిమంతులైనవారు ఆచరణలో తమ గొప్పతనాన్ని నిరూపించుకుంటారు. ఈ కోవలోకి వచ్చే అరుదైన వ్యక్తు లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఒకరు. ఈయన రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఒక్కరోజు కూడా విశ్రాంతి తీసుకోకుండా నిరంతర శ్రామికుడిగా పనిచేస్తున్నా రు. ప్రజలు తన భుజస్కంధాలపై ఉంచిన అతిపెద్ద బాధ్య తలను వినమ్రంగా స్వీకరించి రాష్ట్రాభివృద్ధి కోసం అవిశ్రాం తంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ సర్వతోముఖంగా అభివృద్ధి చేయటానికి దేశంలోనే తెలంగా ణను నంబర్ వన్‌గా నిలవటానికి తీవ్ర కృషి సలుపుతున్నా రు. గత ప్రభుత్వం సర్వనాశనం చేసిన అన్ని రంగాలను గాడిలో పెడుతున్నారు. 7లక్షల కోట్ల అప్పులు రాష్ట్రం నెత్తి న పెట్టిపోతే వాటికి అసలు, వడ్డీలు కలిపి చెల్లిస్తున్నారు. మరోవైపు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయటానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. దేశ భవిష్యత్తుకు వెన్నెముకగా ఉన్న యువత శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియో గించుకోకపోతే ఆదేశానికి భవిష్యత్ ఉండదు. కనుక యువ తకు ఎంత ఎక్కువ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆ దేశం అంతగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుం ది. ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా యువతకు ప్రభుత్వాలే పూర్తిస్థాయిలో ఉద్యోగాలు ఇవ్వలేవు. కనుక ప్రైవేట్ రంగం లో పరిశ్రమల స్థాపనకు అవకాశాలు కల్పిస్తేస్థానిక యువత కు ఉపాధి అవకాశాలు దక్కడంతోపాటు, రాష్ట్రాభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది. అందుకే, తెలంగాణకు పెట్టుబడు లు ఆకర్షించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలోని బృందం దావోస్లో జరిగిన ప్రపంచఆర్థిక సదస్సు లో పాల్గొని రూ.1,82,900కోట్ల పెట్టుబడులను సాధించా రు. దావోస్లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు తెలంగాణ రైజింగ్ పేరుతో వెళ్లిన ముఖ్యమంత్రి చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూ.1,82,900 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పం దాలను కుదుర్చుకున్నారు. గత సంవత్సరం దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకోగా ఈసారి అంతకు నాలుగు రెట్లు పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకొనిరికార్డు సృష్టించారు. ఈ పెట్టుబడులు అన్నీ సాకారం అయితే రాష్ట్రంలో 51,400 ఉద్యోగాలు వస్తాయి. ఇది తెలంగాణ యువతకు, విద్యార్థులకు శుభవార్తగా చెప్పవచ్చు. ఇష్టంతో, నమ్మకంతో చేసే ఏపని అయినా విజయం సాధించి తీరు





తుంది. ఎవరికైనా సరే గెలుపు తీరాలకు చేరాలనే తపన ఒక్కటే సరిపోదు. అందుకు తగ్గ కృషిచేయాలి. అప్పుడే అనుకున్నకార్యాన్ని సాధించగలుగుతామని ఈ పెట్టు బడుల సాధనతో నిరూపితమైంది. గత ప్రభుత్వంలాతాము ఒప్పం దాలు కుదుర్చుకోవడం వరకే తాము పరిమితం కాబోమని, కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కార్యరూపం దాల్చేవరకు ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని ముఖ్యమంత్రి తెలిపారంటే, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయటానికి ఎంతటి కృతనిశ్చయంతో ఉన్నారో తెలుసుకోవచ్చు. కొన్ని సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. తమకు పక్క రాష్ట్రాలతో కాదు ప్రపంచంతోనే పోటీ అని ముఖ్యమంత్రి చెబుతున్న మాటలు ఈ పెట్టుబడులతో నిరూపించారు. పెట్టుబడుల రాకతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇన్నాళ్లూ ప్రతిపక్షం చేస్తున్నది తప్పుడు ప్రచారమని ప్రజ లకు తేటతెల్లమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో రాష్ట్రం సర్వనాశనమైందని, పరిపాలనే లేకుండా పోయిందని, రియల్ ఎస్టేట్ పడిపోయిందని, రాష్ట్రంలో ప్రగతి ఆగిపో యిందని ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇన్నాళ్లుబురద జల్లుతూ వచ్చింది. రాష్ట్రంలో పాలన సరిగ్గాలేకపోతే స్థిర మైన ప్రభుత్వం, బలమైన నాయకత్వం లేకపోతే ఈ విధం గా పెట్టుబడులు రావు. పారిశ్రామికవేత్తలకు రాష్ట్రాభివృద్ధిపై భరోసా లేకపోతే కొత్తగా పెట్టుబడులు రాకపోగా, ఉన్న పెట్టుబడిదారులు సైతంరాష్ట్రాన్ని వదిలిపెట్టి పోతారు.రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందని ప్రతిపక్షం చేస్తున్నది దుష్ప్ర చారమని దీనితో రూఢీ అయింది. రాష్ట్రాన్ని పాలిస్తే తామే పాలించాలని, పెట్టుబడులు తెస్తే తామే తేవాలని, పాలించే అర్హత తమకే ఉన్నదని ఇన్నాళ్లూ బీఆర్ఎస్ ప్రచారం చేసు కున్నది. భారత్లో ఉన్న వెయ్యి విశ్వవిద్యాలయాలు, 40వేల కుపైగా కళాశాలలతో మనదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఉన్న త విద్యావ్యవస్థ కలిగి ఉంది. అసోచాం నివేదిక ప్రకారం దేశంలో ఏటా పట్టభద్రులైన 50లక్షల మంది విద్యార్థుల్లో కేవలం 20శాతం మంది మాత్రమే ఉపాధిపొందుతున్నారు. నిరుద్యోగం ఎక్కువైతే సమాజంలో అశాంతి ప్రబలుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార ణంగా రాష్ట్రంలో చదువుకున్న 15-29ఏళ్ల వయసులోఉన్న యువతలో నిరుద్యోగం తగ్గుతున్నట్లు జాతీయ కార్మిక బల గం తన నివేదికలో వెల్లడించింది. ఆరు నెలలుగా ఉద్యోగ అవకాశాలు పెరగడం, ప్రైవేటు రంగంలో అవకాశాలు పెరగ డంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరిగినట్లు ఈనివేదిక తెలుపుతున్నది. కనుకనే ప్రైవేటు రంగంలో ఉపాధి అవకా శాలు కల్పించటానికి పెద్దఎత్తున ప్రైవేట్ పెట్టుబడులనురాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. పెట్టుబడిదారులను ఆకర్షించ టానికి తగిన మౌలికవసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నది. ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, మెట్రో విస్తరణను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. కొత్తగా ఏర్పడుతున్న పరిశ్ర మలు, విస్తరిస్తున్న జనాభా అవసరాలకోసం రాష్ట్రప్రభుత్వం మరో 20 టీఎంసీల గోదావరి జలాలను రూ.7360 కోట్ల ఖర్చుతో హైదరాబాద్‌కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నది. అదే విధంగా పరిశ్రమల అవసరాల కోసం విద్యుత్ ఉత్పత్తిని పెంచటం కోసం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ 2025ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసింది. ఇందుకోసం సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని నిర్ణయించింది. ●

4-2Pg5.qxd:4-2Pg5.qxd 1/1/02 6:16 AM Page 1




# మన నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-2 క్షేమం


## కక్ష్య పెంచడంలో ఇస్రోకు ఇబ్బందులు

## త్వరలోనే సరిదిద్దుతామన్న శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** భారత ప్రతిష్ఠాత్మక 100వ రాకెట్ జిఎస్ఎల్‌వి-ఎఫ్15 ద్వారా జనవరి 29న ప్రయోగించిన ఎన్‌విఎస్2 నావిగేషన్ ఉపగ్రహంలో సాంకేతిక లోపం ఇస్రోకు కొరకరాని కొయ్యగా మారింది. అయితే ప్రస్తుతానికి ఈ ఉపగ్రహం క్షేమంగా ఉన్నట్లు ఇస్రో ప్రకటించింది. ఉపగ్రహంలోని ప్రధానమయిన లిక్విడ్ అపోజి మోటార్ (ఎల్ఎఎం) ఇంజన్ మాత్రం ఉపయోగించలేని స్థితిలో ఉన్నట్లు చెబుతున్నారు. అందువలన ఇస్రో ఇప్పుడు దాని పెరిజిని కొద్దిగా పెంచడానికి ఉపగ్రహంలోని యాటిట్యూడ్ కంట్రోల్ సిస్టం థ్రస్టర్లను ఉపయోగించాలని ప్రయత్నిస్తోంది. 200 కిలోమీటర్ల కంటే తక్కువ పెరిజి ఉన్న (భూమికి తక్కువ దూరం) ఏదయినా ఉపగ్రహం అస్థిర కక్ష్యలోనే ఉంటుందని, ప్రస్తుతానికి ఈ ఉపగ్రహం భూమికి 170 కిలోమీటర్ల దూరంలో కోడిగుడ్డు ఆకారంలో పరిభ్రమిస్తోందని తెలుస్తోంది. దీన్ని వృత్తాకార కక్ష్యలోకి మార్చడం ఇప్పుడు అత్యవసర పరిస్థితి. ఈ పెరిజిని 200 కిలోమీటర్ల కంటే కొంత ఎక్కువగా పెంచడానికి శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి ప్రయత్ని స్తున్నారు.



ప్రయోగానికి ముందు రాకెట్ హీట్ షీల్డ్ మధ్య ఎన్‌విఎస్2 ఉపగ్రహం




గత నెల 29న జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ద్వారా కక్ష్యలోకి ప్రవేశించిన ఎన్‌విఎస్-2

దాన్ని వృత్తాకార జిఎస్‌ఓ కక్ష్యలోకి చేర్చడం కొంత సందేహాస్పదంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రైజింగ్ ఆపరేషన్ దీర్ఘ వృత్తాకార కక్ష్య నుంచి ముందుగా ఉద్దేశించిన ప్రకారం నావిగేషన్ ప్రయోజనాల కోసం ఇతర శాటిలైట్ల దగ్గర చేర్చడానికి ఇస్రో పరిష్కార మార్గాన్ని వెతుకున్నట్లు కూడా చెబుతున్నారు. జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ నిర్దేశించిన కక్ష్యలోకి దూసుకెళ్లి నావిగేషన్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాన్ని విడిచిపెట్టింది. అన్ని ప్రయోగ వాహన దశలు సక్రమంగా పనిచేయడంతో పాటు ప్రయోగం ముగిసిన తర్వాత కూడా ఉపగ్రహంలోని సోలార్ ప్యానళ్లు విజయవంతంగా విచ్చుకున్నాయి. విద్యుత్ ఉత్పత్తితో పాటు గ్రౌండ్ స్టేషన్‌తో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయబడింది. కక్ష్యను రైజింగ్ చేయడానికి సాధారణంగానే ఉపగ్రహాల్లో ఉండే థ్రస్టర్లను మండిస్తారు. ఈ ఉపగ్రహంలోని ఆక్సిడైజర్‌ను అనుమతించే వాల్వులు తెరుచుకోకపోవడంతో ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్య దిశగా పెంచే కార్యక్రమాలు ఆశించిన రీతిలో జరగడం లేదు. అయితే ఇస్రో సోమవారం సాయంత్రం ఉపగ్రహ వ్యవస్థలు క్షేమంగా ఉన్నాయని, ఉపగ్రహం ప్రస్తుతం దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ఉందని, నావిగేషన్ కోసం ఉపగ్రహాన్ని వినియోగించడానికి ప్రత్యామ్నాయ మిషన్ వ్యూహాలు రూపొందిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.



# విద్యార్థులే టార్గెట్

## ఉచితాలను వల్లె వేస్తున్న ప్రధాన పార్టీలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు దగ్గరపడుతున్నకొద్దీ దేశ రాజధాని ఢిల్లీలో నాయకుల ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఒకరిపై ఒకరు విమర్శలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు మరింతపెంచారు. బిజెపి ఎక్కువగా ఆమ్ ఆద్మీపార్టీనే టార్గెట్‌చేస్తూ లిక్కర్ కుంభకోణం, విద్యారంగంపైనే విమర్శలు ఎక్కుపెడుతుంటే బిజెపి అధికారంలోకి వస్తే మొత్తం మురికివాడలను ధ్వంసం చేస్తుందని, తనకున్న మిత్రులకు మాత్రమే బిజెపి ఉపయుక్తంగా ఉంటుందని, ఢిల్లీప్రజలు గతంలో ఒకసారిచూసారని ఆతప్పులుమళ్లీచేయవద్దంటూ ఆప్ ప్రతి విమర్శలు చేస్తోంది. మరోపక్క కాంగ్రెస్ కూడా ఢిల్లీ అభివృద్ధిచెందాలంటే షీలాదీక్షిత్ హయాం నాటి పాలన రావాలని కాంగ్రెస్ వస్తే సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుందంటూ ప్రచారాన్ని ముమ్మరంచేస్తున్నారు. ఇపుడు ఢిల్లీ ఓటర్లంతా కూడా బిజెపి ఆప్ కాంగ్రెస్ పార్టీలచుట్టూనే రాజకీయం నడుస్తోంది. అటు ప్రధానిమోడీతోపాటు ఇటు హోంమంత్రి అమిత్‌షాకూడా ఆప్ టార్గెట్‌గా ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఇక్కడ డిప్యూటి సీఎం పనిచేసిన వ్యక్తి పాట్‌పర్ నియోజకవర్గం ఎందుకు వదిలేసారో అడగండంటూ ధ్వజమెత్తారు. వాడవాడలా మద్యంషాపులు తెరిచారని, మందిరం, మసీదు, సిక్కు,జైనదేవాలయాలవద్ద మందిరాలను ఏర్పాటుచేసారని ఇందుకోసమా మీరు ఆప్‌ను ఎన్నుకున్నదంటూ ధ్వజమెత్తారు. లిక్కర్ అక్రమాలవల్లనే సిసోడియా, కేజ్రీవాల్‌లు ఇద్దరూ జైలు ఊచలు లెక్కెట్టారని ఆరోపించారు. ప్రధానిమోడీ అయితే ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం చిన్నపిల్లలు అంటే విద్యార్థులు పదోతరగతికి మించి వెళ్లకూడదన్న లక్ష్యంత ఉన్నట్లుగా కనిపిస్తోందని, పాస్ గ్యారంటీ ఉన్నవారిని మాత్రమే ఆప్ అనుమతిస్తున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఫలితాలు తక్కువ వస్తే వారి ప్రతిష్ట దెబ్బతింటుందన్న భయంతో ఇలా పరిమితులు విధించి విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తున్నాయని ప్రధానిఆరోపించారు. జంగ్‌పుర నియోజకవర్గంలో అమిత్‌షా మాట్లాడుతూ డిప్యూటీసీఎం ఇక్కడకు వచ్చారని ఆయన పాట్‌పర్‌గంజ్ ఎందుకు వదిలేసారో అందరికీ తెలుసునని అన్నారు. ఈ విమర్శల దాడితో పాటు మూడు పార్టీలుకూడా విద్యార్థులనే టార్గెట్ చేస్తున్నాయి. కొత్త ఓటర్లు చేరి మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకునే వారు కూడా సంఖ్యాపరంగా ఎక్కువ మంది రావడంతో పార్టీలన్నీ వారికి చేరువయ్యేందుకు హామీలు కుమ్మరిస్తున్నాయి. మెట్రోలో రాయితీలు, ఆర్టీసీ బస్సుల్లోఉచిత ప్రయాణం, చదువులో వారికి ఆర్థికసాయం ఉపకార వేతనాలు ఎక్కువ మొత్తం అందిస్తామంటూ తాయిలాలతో ఓటర్లపై మమకారం కురిపిస్తున్నాయి. పోలింగ్‌కు ముందు 48గంటలకల్లా ప్రచారం సమాప్తంచేయాల్సి రావడంతో సోమవారం ప్రచారాన్ని రాజకీయ పార్టీలు మరింతగా ఉధృతంచేసాయి. ఢిల్లీ వీధుల్లో ఆప్, కాంగ్రెస్, బిజెపి జెండాలే ఎక్కడ చూసినా దర్శనమిస్తున్నాయి.

# అదో అతివాద మూర్ఖుల నేర సంస్థ




## యుఎస్ ఎయిడ్‌పై డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మండిపాటు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యుఎస్ఎఐడి)పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తీవ్ర విమర్శలు చేశారు. అదో నేర సంస్థ అని మస్క్ దుయ్యబట్టగా.. దానిని రాడికల్ మూర్ఖులు నడుపుతున్నారని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి వారిని తొలగించి, సంస్థ భవిష్యత్ కార్యాచరణపై తాను నిర్ణయం తీసుకుంటానని అధ్యక్షుడు వెల్లడించారు. అమెరికా ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో యుఎస్ఎయిడ్ విదేశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేస్తుంటే.. వారు ఆ డబ్బుతో కొవిడ్ వంటి ప్రమాదకర వ్యాధులను పుట్టించడానికి పరిశోధనలు చేస్తున్నారని మస్క్ ఆరోపించారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశాలకు అమెరికా అందించే అన్నిరకాల సాయాన్ని 90రోజులపాటు సస్పెండ్ చేస్తూ కార్యనిర్వాహక ఆదేశాలపై సంతకం చేసిన విషయం తెలిసిందే. విదేశాలకు అందించే సాయం అమెరికా విధానాలకు అనుగుణంగా ఉందా? లేదా? అనేది వారు సమీక్షిస్తున్న నేపథ్యంలో యుఎస్ఎయిడ్ పనితీరుపై వారు విమర్శలు గుపించడం ప్రాధాన్యం సంతరించుకుంది. వృథా ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా ఏర్పడిన డోజ్ విభాగానికి.. వేతనాలకు సంబంధించిన ట్రెజరీ యాక్సెస్ విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే యుఎస్ఎయిడ్‌కు ప్రభుత్వం నుంచి అందే నిధులపై కత్తెర వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు దీనిని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కిందకు తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. కాగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ను ప్రభుత్వానికి సంబంధించి అన్ని విషయాల్లో భాగం చేయడాన్ని డెమొక్రటిక్ సెనెటర్ క్రిస్ మర్ఫీ ఖండించారు. దేశ రహస్య సమాచారాన్ని మస్క్‌చేతిలో పెట్టడం, డోజ్‌కు ఎక్కువ హక్కులు ఇవ్వడం వల్ల జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అది 'వన్‌వే స్ట్రీట్' వంటిది..** కెనడాపై 25 శాతం సుంకాలు విధిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమర్థించుకున్నారు. అమెరికా విషయంలో చాలా యేళ్లుగా కెనడా దారుణంగా ప్రవర్తిస్తోందని అన్నారు. 'మా బ్యాంకులను వారు అనుమతించలేదు. వ్యవసాయ ఉత్పత్తులనూ అనుమత్తించలేదు. కానీ మేం మాత్రం కెనడా నుంచి అన్నీ అనుమతించాం. ఇది వన్ వే స్ట్రీట్‌లా ఉంది' అని ట్రంప్ మండిపడ్డారు. తాము ప్రతి యేడాది కెనడాకు 200 బిలియన్ డాలర్ల రాయితీ ఇస్తున్నామని.. అయినా దీనివల్ల తమ దేశానికి ఎటువంటి లాభం ఉండట్లేదని పేర్కొన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



## బ్లాక్ మెయిల్ తట్టుకోలేక శృంగారానికి పిలిచి హత్య!

**బరేలి(యుపి),ఫిబ్రవరి 3:** తనను తరచూ బ్లాక్ మెయిల్ చేస్తూ వేధింపులను భరించలేని 32 యేళ్ల మహిళ ఆతడితో శృంగారంలో పాల్గొంటూనే ఊపిరాడకుండా చేసి హత్య చేసింది. ఈ సంఘటన యుపిలోని బరేలిలో సంచలనం కలిగించింది. తనను తరచూ కోరికలు తీర్చాలంటూ వేధిస్తూ రాసాగాడని, రానురాను ఆతని వేధింపులు పెరిగిపోయని ఇక ఆతడని మట్టుబెట్టే లక్ష్యంతోనే ఈ మహిళ ఆతడని తనతో గడపేందుకు ఆహ్వానించి ఆసమయంలోనే ఆతడికి ఊపిరాడకుండాచేసి చంపేసింది. జరిజర్దోసీ కళాకారుడిగా ఇక్బాల్ తరచూ తన గ్రామానికి వచ్చేవాడని ఆతడితో పరిచయం పెరిగి మొబైల్ నంబర్లు ఇచ్చిపుచ్చుకోవడం తరచూ మాట్లాడుకోవడం జరిగేదని వివరించింది. ఒకరోజు తనుంటున్న నివాసానికి రావాలని కోరాడని అక్కడే ఇక్బాల్ తనకోరిక తీర్చాలంటూ బలవంతపెట్టాని లేనిపక్షంలో పరిస్థితులు తీవ్రంగా ఉంటాయంటూ హెచ్చరించి నా భర్తకు చెపుతానని బ్లాక్‌మెయిల్ చేసేవాడన్నారు. ఇక్బాల్ తన కాల్ రికార్డింగ్ మొత్తం భర్తకు ఇస్తానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు వివరించింది. తనకు చిన్న పిల్లలు కూడా ఉన్నారని తాను భయంతో దూరం జరిగినా వెంటపడి వేధించాడని, దీనితో విసిగిపోయి ఈచర్యకు పాల్పడినట్లు తెలిపింది. ఇక్బాల్ తన భార్యను ఆమె తల్లితండ్రుల ఇంటివద్ద వదిలిపెట్టి వచ్చి తనను కలవాలని వచ్చాడని వివరించింది. అంతేకాకుండా ఇక్బాల్ తన భర్తకు రెండు మాత్రలు ఇచ్చి నిద్రపోయేలా చేసాడని, రాత్రి ఎనిమిది గంటలకు తనభర్తకు టీ ఇచ్చానని, ఈ మాత్రలను టీకప్‌లో వేసి ఇచ్చానని ఫోన్ చూస్తూనే నిద్రలోకి వెళ్లాడని, రాత్రి 11.40 గంటలకు ఇక్బాల్‌కు ఫోన్‌చేసి రమ్మని పిలిచానని, తాను ఒక్కడే ఉన్నాను రమ్మని చెప్పాడని, ఆతడిని చంపాలన్న లక్ష్యంతోనే ఆతడి ఇంటికి వెళ్లానన్నారు. ఆతడి రెండు చేతులు పట్టుకుని ఛాతిపై కూర్చుని ఆతడి నోరు, ముక్కుమూసి అదిమిపట్టానని, చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత ఆతడి శరీరాన్ని మెట్ల మీదికి లాగిపడేసి ఇంటికి వచ్చేసానన్నారు. ఆతడి బ్లాక్‌మెయిలింగ్, వేధింపులకు ఇదే సరైన చర్య అని వేరే దారిలేక ఇలా చేసానని చెపింది. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇక్బాల్ మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించామని తెలిపారు.

# తొక్కిసలాటలో వెయ్యిమంది చనిపోయారు!

## యుపి మహాకుంభ్ ఘటనపై రాజ్యసభలో ప్రతిపక్షనేత ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** మహాకుంభ్‌మేళాలో జరిగిన తొక్కిసలాటలో వాస్తవాలను యుపి ప్రభుత్వం తొక్కిపెడుతోందని, వెయ్యిమందికిపైగా చనిపోయినట్లు మావద్ద సమాచారం ఉందని రాజ్యసభాపక్ష కాంగ్రెస్‌నేత ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆరోపించారు. యుపి ప్రభుత్వం మాత్రం 30 మంది చనిపోయారని, మరో 60 మంది గాయపడినట్లు ప్రకటించిందని వాస్తవానికి అంచనాలకు మించి చనిపోయినట్లు తెలుస్తోందని యుపి ప్రభుత్వం దాచిపెడుతోందని ఖర్గే ఆరోపించారు. రాజ్యసభలో శనివారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైజరిగిన చర్చను ప్రారంభించిన ఖర్గే ముందుయుపి తొక్కిసలాటపై చర్చించాలని పట్టుబట్టారు. మౌని అమావాస్యరోజున మహాకుంభ్‌నగర్‌లో చనిపోయినవారికి నా ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నానని కాని ప్రభుత్వ లెక్కలతో ఏకీభవించనని వెయ్యిమందికిపైగా చనిపోయినట్లు తెలుస్తోందని అన్నారు. ఎవరినో విమర్శించేందుకు తాను వెయ్యి సంఖ్యను చెప్పడంలేదని అయితే వాస్తవిక సమాచారాన్ని ఇప్పటికైనా అందించాలనే తాను కోరుతున్నట్లు చెప్పారు. తాను చెప్పింది తప్పని భావిస్తే క్షమించాలని కోరారు. దీనితో అధికారపార్టీ సభ్యులనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. ప్రతిపక్ష నేతసభలో వేలసంఖ్యలో చనిపోయారని చెపుతున్నారని విపక్షనేతగా ఆయన చెప్పింది అత్యంత విలువలతో కూడి ఉంటుందని ఇపుడు మీరు చెప్పిన సంఖ్య అందరినీ ఆశ్చర్యపరుస్తోందని ఛైర్మన్ దన్‌కడ్ అన్నారు. కేంద్రం, యుపి ప్రభుత్వం మహాకుంభ్‌లో ఎలాంటి సంఘటనలు జరక్కుండా భద్రతాచర్యలు తీసుకోవడంలో అశ్రద్ధ చూపించాయని ఘోరంగా విఫలం అయ్యాయని ఖర్గేతోపాటు వివిధ విపక్ష పార్టీలనాయకులు ఆరోపించారు. సోమవారం వసంతపంచమి సందర్భంగా లక్షలాదిమంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానాలుచేసారని మహాకుంభ్‌లో మూడో అమృత్‌స్నాన్‌సందర్భంగా కోట్లాది భక్తులు తరలివచ్చినట్లు సభ్యులు వెల్లడించారు. మూడుకోట్లమందికిపైగా పవిత్ర స్నానాలు చేసినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది. 270 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు, 77 మంది మహిళా అధికారులు ప్రయాగరాజ్‌లో నియమించామని వివిఐపిల రాకను కట్టడి చేసామని అన్నారు. ఏఘాట్‌లో అయినా సరే పవిత్రస్నానం చేయవచ్చని భక్తులకు హితబోధ చేస్తున్నట్లు యూపి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.అయితే రాజ్యసభలో ఖర్గే చేసిన వ్యాఖ్యలకు విపక్ష నేతలు కూడా తోడు కావడంతో అధికారపక్ష సభ్యులు అడ్డుకున్నారు.





# సోనియాపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసారని పేర్కొంటూ బిజెపికి చెందిన కొందరు ఎంపిల బృందం ఎంపి సోనియాగాంధీపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంటుభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించిన సంగతి తెలిసిందే. తర్వాత పార్లమెంటు బయట ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రపతి తన ప్రసంగంతో అలిసిపోయినట్లుగా కనిపించారని వ్యాఖ్యలు చేసారు. దేశ అత్యున్నత వ్యవస్థను సోనియా కించపరిచారంటూ బిజెపిఎంపిలు సోమవారం ఆమెపై నోటీసులు జారీచేసారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కించపరిచేవిధంగా దేశ ప్రథమ మహిళపై వ్యాఖ్యలు చేసారని, అందువల్ల ఆమెపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఎంపిలు వెల్లడించారు. దేశ రాష్ట్రపతి అత్యున్నత పదవిని అవమానించడంతోపాటు అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థను సైతం అగౌరవ పరిచినట్లుగా భావిస్తున్నట్లు బిజెపి ఎంపిలు సభా ఛైర్మన్ జగదీప్‌థన్‌ఖడ్‌కు చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యలు సీనియర్ నాయకురాలు గతంలో యుపిఎ ఛైర్‌పర్సన్‌గా చేసిన విశేషానుభవం ఉన్ననేత చేయడం తగదని కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి ఎంపిలు రాజ్యసభ ఛైర్మన్ జగదీప ధన్‌కర్‌కు లేఖరాసారు. సోనియా చేసిన వ్యాఖ్యలు పార్లమెంటరీప్రజాస్వామ్యానికి ఎంతమాత్రం తగవని అన్నారు. పార్లమెంటరీ నైతిక విలువలు, నియమావళి కూడా సభ్యులు ఎవ్వరూ కూడా ఇతర సభ్యులపైనా ఇలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయకూడదని సూచిస్తున్నాయన్నారు. ఈ వ్యాఖ్యలు ఒక ఆదివాసి మహిళపట్ల ఆమెకున్న వైఖటిని స్పష్టంచేస్తున్నదని గిరిజన వ్యతిరేక వైఖరితోనే ఈ వ్యాఖ్యలుచేసారని,నిరుపేద గిరిజనులపై ఆపార్టీకి, ఆపార్టీ సీనియర్ నేతకున్న ధోరణి తేటతెల్లంచేస్తుందని అన్నారు. శుక్రవారం పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రపతి చూడటానికి బాగా అలిసి పోయినట్లు కనిపిస్తున్నారని ఎక్కువసేపు మాట్లాడలేకపోయినట్లు తెలుస్తోందని అన్నారు. వెనువెంటనే రాష్ట్రపతి కార్యాలయం కూడా స్పందించింది. ఇలాంటి వ్యాఖ్యలు దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. రాష్ట్రపతి ఆరోగ్యంపై ఆందోళన వలదని ఆమె కార్యాలయం స్పష్టం చేసింది. సోనియా వ్యాఖ్యలను ప్రధానిమోడీ, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా తదితరులు తీవ్రంగా వ్యతిరేకించారు. అనేక మంది సీనియర్ బిజెపి నేతలు కూడా సోనియా వ్యాఖ్యలు నిరాకరించారు. సోనియాపై బిజెపి నేతలుచేసిన వ్యాఖ్యలను ఆమె కుమార్తె వాయనాడు ఎంపి ప్రియాంకగాంధీ వాద్రా ఖండించారు. రాష్ట్రపతి ముర్ము అంటే తన తల్లి సోనియాకు ఎంతో గౌరవమని ఆమె వ్యాఖ్యలను వక్రీకరించి బిజెపి నేతలు విమర్శిస్తున్నారని ప్రత్యారోపణలు చేసారు. తన మాతృమూర్తికి ఇపుడు 78 ఏళ్ల వయసు అని రాష్ట్రపతి అన్నా ఆమె కార్యాలయం అన్నా అత్యున్నత గౌరవం ఉందన్నారు.

## గ్రామీ వేడుకల్లో దుస్తుల్లేకుండా ఫొటోలకు ఫోజులిచ్చిన ర్యాపర్ భార్య

**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** సంగీత రంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరుగుతోంది. లాస్ ఏంజెల్స్ వేదికగా జరుగుతున్న ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గాయనీ గాయకులు, మ్యూజిక్ డైరెక్టర్లు హాజరై సందడి చేస్తున్నారు. రెడ్ కార్పెట్‌పై నడుస్తూ ఫొటోలకు ఫోజులిస్తూ ఆకట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వేడుకల్లో షాకింగ్ ఘటన ఒకటి చోటుచేసుకుంది. అమెరికన్ ర్యాప్ సింగర్ భార్య ఫొటో షూట్‌లో దుస్తులు తీసేయడం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. ఆమె చేసిన పనికి అక్కడున్న వారంతా ఒక్కసారిగా అవాక్కయ్యారు.
గ్రామీ వేడుకలకు అమెరికన్ ర్యాపర్ కాన్యే వెస్ట్ 2025లో బెస్ట్ ర్యాప్‌సాంగ్‌కు నామినేట్ అయ్యాడు. ఈసందర్భంగా ఫంక్షన్‌కు తన భార్య, మోడల్ బియాంకా సెన్సోరీతో కలిసి వచ్చారు. అవార్డు ఫంక్షన్‌లోకి రాగానే రెడ్ కార్పెట్‌పై నడుస్తూ వెళ్లారు. ఇంతలో బియాంకా ఉన్నట్టుండి తన దుస్తులు తీసేసి న్యూడ్‌గా ఫొటోలకు ఫోజులిచ్చారు. దీంతో అక్కడున్న వారంత షాక్ అయ్యారు. నిర్వాహకులు వెంటనే ఆ జంటను అక్కడి నుంచి బయటకు పంపించేశారు. అయితే, బియాంక ఎందుకు అలా ప్రవర్తించారో తెలియరాలేదు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చేరిన అయోధ్య రామాలయ పూజారి

**లక్నో, ఫిబ్రవరి 3:** అయోధ్య రామాలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్రదాస్ (85) ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో లక్నోలోని ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. సత్యేంద్రదాస్ మధుమేహం, బిపితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన పరిస్థితి విషమంగాఉన్నట్లు పేర్కొన్నారు. తాము అందిస్తున్న వైద్యానికి ఆయన స్పంది స్తున్నారని వైద్యులు తెలిపారు. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ సత్యేంద్రదాస్ తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. 20ఏళ్ల వయసులో నిర్వాణి అఖాడాలో చేరి ఆధ్యాత్మిక దీక్ష తీసు కున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమ యంలో ముఖ్య పాత్ర పోషించారు. ప్రస్తుతం రామాలయ ప్రధాన పూజారిగా కొనసాగుతున్నారు.



# ప్రచారం సమాప్తం: ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

### పోలింగ్‌కు సిద్ధం చేస్తున్న ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికలతోపాటు యూపి, తమిళనాడుల్లోని ఒక్కో అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికలకు సంబంధించిన పోలింగ్‌ను ఈనెల 5వ తేదీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పోలింగ్‌కుముందు ఢిల్లీ ఎన్నికలపై ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను వెల్లడించకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. ఎగ్జిట్‌పోల్స్, పోలింగ్‌కు ముందు సర్వేలపై ఎన్నికలసంఘం పూర్తినిషేధం ప్రకటించి నోటిఫికేషన్ జారీచేసింది. ఫిబ్రవరి ఐదున ఉదయం ఏడు గంటలనుంచి సాయంత్రం 6.30 గంటలవరకూ ఎగ్జిట్‌పోల్స్ ప్రచురణ చేయకూడదని ప్రసారం చేయకూడదని నోటిఫికేషన్‌లో పేర్కొంది. అలాగే పోలింగ్‌ముగింపుసమయానికి 48 గంటల ముందు ఎలాంటి వార్తలు వెల్లడించకూడదని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతోపాటు యుపిలోని మిల్కిపూర్ అసెంబ్లీ స్థానం, తమిళనాడులోని ఈరోడ్ అసెంబ్లీ స్థానానికి ఈనెల ఐదున పోలింగ్ జరగనున్నది. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ పూర్తిమెజార్టీతోగెలిచింది. 70 సీట్లలో 2015లో 67 స్థానాలను గెలుచుకోగా, బిజెపికేవలం మూడుసీట్లకే పరిమితం అయింది. కాంగ్రెస్ అసలు ఖాతాయే తెరవలేదు. 2020లో కూడా ఆప్ తనహవా కొనసాగించింది. ఆ పార్టీ 62 స్థానాలు గెలుచుకోగా బిజెపి మిగిలిన 8 స్థానాలు దక్కించుకుంది. వరుసగా రెండోసారి కూడా కాంగ్రెస్‌కు రిక్తహస్తమే మిగిలింది. ఇదిలా ఉంటే ఐదో తేదీ జరిగిన పోలింగ్‌కు సంబంధించి ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగిసింది. చివరిరోజు రాజకీయ పార్టీల అధినేతలంతా కూడా ఢిల్లీలోని నియోజకవర్గాల్లో తమతమ ప్రచారంతో హోరెత్తించారు. ప్రధాని మోడీ సైతం విద్యార్థులతో గ్రూప్ ముచ్చట్లు నిర్వహించి ఆప్‌పై విమర్శలు సంధించారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలన్నీ ఆమ్ ఆద్మీపార్టీనే టార్గెట్ చేసుకుని తమతమ ప్రచారాన్ని నిర్వహించాయి. కాగా ఢిల్లీ ఎన్నికలకోసం మొత్తం 42వేల మంది పోలీస్ సిబ్బందిని నియమించారు. 150 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు, 70 కంపెనీలు పదిరాష్ట్రాలనుంచి ఆర్మీ బలగాలను నియమిస్తున్నారు. పోలీసులు 43 మేజర్, 100కుపైగా చిన్న సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసారు. పొరుగు రాష్ట్రాలపైనా నిఘా పెంచారు. సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. క్రైమ్ స్పెషల్ సిపి దేవేష్ చంద్ర శ్రీవాస్తవ మాట్లాడుతూ మద్యం, నగదును పెద్దమొత్తంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మూడువేల పోలింగ్‌కేంద్రాలు సమస్యాత్మకమైనవి ఉన్నాయని ఆయన అన్నారు. 196 కిలోల డ్రగ్స్, 78 కోట్ల నగదు, 1008 లీటర్ల అక్రమ మద్యం జప్తుచేసినట్లు తెలిపారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా పొరుగురాష్ట్రాలతో కూడా కలిపి సంయుక్త కార్యాచరణ సమావేశం నిర్వహించారు. మొత్తం 600కిపైగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసారు. నాన్‌బెయిలబుల్ వారంట్లు పెండింగ్‌లో ఉన్న 30 వేలమందిపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేసామన్నారు. 85శాతం పెండింగ్ వారంట్లు కూడా క్లియర్ చేస్తామన్నారు.



4-02Pg6exHMNWJQE.qxd:4-02Pg6exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1



# కాణిపాకంలో వేడుకగా అక్షరాభ్యాస కార్యక్రమం



పిల్లల చేత ఓనమాలు దిద్దిస్తున్న ఆలయ ఈఓ పెంచల కిషోర్.

**కాణిపాకం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మాఘ శుద్ధపంచమి (వసంత పంచమి) సందర్భంగా సత్య ప్రమాణాల దేవుడు కాణిపాకం శ్రీవినాయకుని చెంత సోమవారం 500 మంది భక్తులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. విఘ్ననాధుడైన వినాయకుని చెంత తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే అంతా శుభమే కలుగుతుందని భక్తుల ప్రగాడ విశ్వాసం. ఈమేరకు సోమవారం వసంతపంచమి సరస్వతీదేవి జన్మించిన శుభఘడియలు కావడంతో కాణిపాకం దేవస్థానం ఆస్థాన మండపంలో భక్తులు పెద్దఎత్తున అక్షరాభ్యాసం కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తమ పిల్లలకు విఘ్ననాధుని చెంత ఓనమాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. ప్రతిరోజూ ఆలయంలో పదుల సంఖ్యలో మాత్రమే అక్షరాభ్యాసంలు జరుగుతుంటాయి. అయితే ఆదివారం వసంత పంచమి మంచి ముహూర్తం కావడంతో గణనాధుని చెంత అక్షరాభ్యాసం చేయించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆస్థానం మండపం పూర్తిగా నిండిపోయింది. ఈమేరకు ఆదివారం సుమారు 250 మంది భక్తులు టిక్కెట్‌లు కొనుగోలు చేసి తమ పిల్లలకు అక్ష్యరాభ్యాసం చేయించగా సోమవారం 500 మంది భక్తులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈమేరకు అర్చకులు అలంకరించిన సరస్వతీ దేవి అమ్మవారిని ప్రధానప ఆలయం నుండి మంగళవాయిద్యాల నడుమ ఆస్థానం మండపంకు తీసుకువచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం పిల్లల చేత ఓనమాలు దిద్దించారు. దీనితో ఆస్థాన మండపం భక్తులతో కిక్కిరిసింది. ఈసందర్భంగా ఆలయ ఈఓ పెంచల కిషోర్ పిల్లల చేత స్వయంగా ఓనమాలు దిద్దించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యావ్యవస్థలో ప్రక్షాళన

## - విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్



**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా, ఉన్నత విద్యావ్యవస్థలో ప్రక్షాళన చేపడతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఏపి ప్రైవేట్ డిగ్రీ కాలేజి మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ నిర్ణయాలన్నింటినీ గుడ్డిగా వ్యతిరేకించడం తమ ప్రభుత్వ అభిమతం కాదని, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి స్టేక్ హోల్డర్లతో చర్చించిన తర్వాత ఏకాభిప్రాయంతో మాత్రమే కీలకాంశాలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రంలో విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని భావిస్తున్నా... విద్యాశాఖలో ఇన్ని సమస్యలు ఉంటాయని నేను ఊహించలేదు... సవాల్ గా స్వీకరించి ఒక్కో సమస్యను పరిష్కరిస్తున్నా. ప్రజాప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవు... అయితే ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరూ దానికి కట్టుబడి ఉండాల్సిందే. రాష్ట్రంలో విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్దామని మంత్రి లోకేష్ అన్నారు. ప్రైవేటు డిగ్రీ కాలేజి యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు డిగ్రీ కళాశాలలకు ప్రతిఏటా అఫ్లియేషన్ స్థానంలో అయిదేళ్ల అఫ్లియేషన్ విధానాన్ని తెచ్చేందుకు మంత్రి లోకేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యాజమాన్యాల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతినెలా ఉన్నత విద్యాశాఖ అధికారులు, అసోసియేషన్ ప్రతినిధులతో ఉమ్మడి సమావేశం ఏర్పాటుచేస్తామని చెప్పారు.ఎపి ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు సమస్యలను విన్నవిస్తూ... గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిఏటా అఫ్లియేషన్ విధానం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అయిదేళ్లకోసారి అఫ్లియేషన్ విధానాన్ని అమలుచేయాలి. అఫ్లియేషన్ ఫీజు ఒక్కో యూనివర్సిటీ పరిధిలో ఒక్కొక రకంగా ఉంటోంది. రాష్ట్రమంతటా కామన్ ఫీజు విధానాన్ని అమలుచేసే అంశాన్ని ప్రవేశపెట్టండి. పాత డిగ్రీ కాలేజిలతోపాటు కొత్త కళాశాలలకు కూడా నిర్ణీత సమయంలో అదనపు కోర్సులకు అనుమతి ఇచ్చేలా జిఓ నెం.36ని సవరించండి. రెగ్యులేటరీ కమిషన్ పరిధిలో ఫీజుల నిర్ణయం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. దీనివల్ల క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించలేకపోతున్నాం. వయబిలిటీ ఆధారంగా బేసిక్ ఫీజు నిర్ణయం జరగాలి. డిగ్రీ కళాశాలల్లో ఆన్ లైన్ అడ్మిషన్ విధానంలో మార్పులు తేవాలి. ఇంటర్మీడియట్ అడ్మిషన్ తరహాలో డిగ్రీ అడ్మిషన్లు చేపట్టే విధానాన్ని పరిశీలించండి. గత ప్రభుత్వంలో తెచ్చిన 70:30 మేనేజ్ మెంట్ కోటా విధానం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. ఈ విధానం స్థానంలో ఆప్షనల్ విధానాన్ని అమలుచేయండి. సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానంవల్ల రాబోయే రోజుల్లో ఉన్నత విద్యారంగం పెనుసవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.

దీనివల్ల విద్యార్థులు వివిధరకాల అవకాశాలను అందిపుచ్చుకునే స్కోప్ తగ్గిపోతుంది. ఇప్పటికే డిగ్రీ కాలేజిల్లో ఫ్యాకల్టీ కొరత తీవ్రంగా ఉంది.

సింగిల్ మేజర్ విధానం వల్ల ఈ కొరత మరింత తీవ్రతరం అవుతుంది. టీచింగ్ ఫీల్డ్ కు వెళ్లే వారికి ఖచ్చితంగా కాంబినేషన్ సబ్జెక్ట్స్ ఉండాలి. సిలబస్ రీ ష్ట్రక్చర్ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయండి.

# మున్సిపల్ ఛైర్మన్‌గా డిఇ రమేష్ ప్రమాణస్వీకారం

## ఓటింగ్ కు హాజరైన ఎమ్మెల్యే బాలయ్య, ఎంపి పార్ధసారధి



ఓటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ

**హిందూపురం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** హిందూపురం స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ ఛైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత డి.ఇ.రమేష్ కుమార్ ఎన్నికయ్యారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు హిందూపురం తెలుగుదేశం పార్టీ పార్టీలో చురుకైన నేతగా, అజాత శత్రువుగా గుర్తింపు పొందిన రమేష్ కు ఎట్టకేలకు న్యాయం జరిగింది. పెనుకొండ రిసార్ట్స్‌లో క్యాంపు నుంచి సోమవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకున్న మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక శాసనసభలో బాలకృష్ణను కలిశారు. తదుపరి ఉదయం 10:30 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు. ఎన్నికల అధికారి, ఆర్డిఓ ఆనంద్ కుమార్, సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు నేతృత్వంలో ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. 11 గంటలకు సమావేశం ప్రారంభం కాగానే తెలుగుదేశం పార్టీ ఛైర్మన్ అభ్యర్థిగా రమేష్ కు మద్దతు ఇచ్చే కౌన్సిలర్లు చేతులెత్తాలని ఆర్డిఓ కోరారు. ఎక్స్ అఫీషియో హోదాలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి సహా మొత్తం 23 మంది మెజారిటీ సభ్యులు చేతులెత్తి మద్దతు ఇవ్వడంతో ఛైర్మన్ గా రమేష్ ఎన్నికైనట్లు ఆర్డీవో ప్రకటించారు. మరోవైపు వైసీపీ ప్రతిపాదిత ఛైర్పర్సన్ అభ్యర్థి లక్ష్మికి మద్దతుగా 14 మంది చేతులెత్తారు. కౌన్సిలర్ గుర్తింపు కార్డు తీసుకు రాలేదన్న కారణంతో వైసిపి కౌన్సిలర్ మారుతి రెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో ఆయన ఓటును అధికారులు ఓటింగ్ పరిగణన లోకి తీసుకోలేదు. ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఐదు నిమిషాల్లో ముగిసింది. జై బాలయ్య నినాదాలతో కౌన్సిల్ హాల్ మారుమోగింది. హిందూపురం మున్సిపల్ 22వ ఛైర్మన్ గా రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. తదుపరి డిక్లరేషన్ ఫారం ను అధికారులు అందజేశారు. ఎమ్మెల్యేకు రమేష్ పాదాభివందనం చేయగా బాలయ్య ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ హిందూపురం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు తెస్తున్నట్లు మరోసారి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా హిందూపురం పై సానుకూలంగా ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు. రోడ్లు,డ్రైన్లు, తాగునీటి సరఫరా కోసం రూ. 200 కోట్లతో పాటు అదనంగా మరో 100 కోట్లు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనకు పద్మభూషణ్ అవార్డు రావడంపై బాలయ్య స్పందించారు. అవార్డులు తనకు అలంకారం కాదని తానే అవార్డులకు అలంకారమని అభివర్ణించారు. తన తండ్రి ఎన్టీఆర్ కు భారతరత్న రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏలు శ్రీనివాసరావు, బాలాజీ, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, అంజలి, అయూబ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ మాజీ ఛైర్మన్ అనిల్ కుమార్, నెట్టప్ప,లేపాక్షి ఆలయం ట్రస్ట్ ఛైర్మన్ రమానందన్, పట్టణ మాజీ అధ్యక్షులు అమర్నాథ్, భాస్కర్, మంగేష్, ప్రియా గంగాధర్ తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రమేష్ ను సత్కరించారు. వైసీపీ కౌన్సిలర్ల నిరసన మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ కౌన్సిల్ హాల్లో జరుగుతున్న సమయంలో ఉత్కంఠ నెలకొంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గెలుపొంది టిడిపి శిబిరంలో కూర్చున్న కౌన్సిలర్లను ఉద్దేశించి వైసిపి కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేమి ప్రజాస్వామని విమర్శిస్తూ, జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ కౌన్సిల్ నుంచి బయటకు వెళ్లిపోయారు. మున్సిపల్ ఛైర్మన్ గా నిన్నటి వరకు వ్యవహరించిన బలరామిరెడ్డి, వైస్ ఛైర్మన్ జబీవుల కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫ్, నాగేంద్రబాబు తదితర 14 మంది కౌన్సిలర్లు ఎన్నికను బహిష్కరిస్తూ వెళ్లిపోయారు.

# సరస్వతిమాతగా దుర్గమ్మ

## - వైభవవంగా వసంత పంచమి ఉత్సవాలు



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ వసంత పంచమి సందర్భంగా భక్తులను శ్రీ సరస్వతిమాతగా అభయ ప్రధానం చేశారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం పవిత్ర వసంతపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ సరస్వతి యాగంలో పూర్ణాహుతులు సమర్పించారు. ఇఓ కె రామచంద్ర మోహన్ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా శ్రీమహాసరస్వతి యాగంలో వుంచిన కలములు, కంకణములు, శ్రీ అమ్మవారి ప్రసాదాలను పంపిణీ చేశారు. విద్యాధిదేవతగా ప్రసన్న వదనంతో దర్శనమిచ్చే దుర్గమ్మవారిని వేలాదిగా భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. పవిత్ర మాఘమాసం సందర్భంగా దుర్గమ్మవార్ల ఆలయంలో సూర్యోపాసన సేవలు నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారని ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 4వ తేదీ రథసప్తమి, 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ద ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం,

24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్ధశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు నిర్వహిస్తామని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు.

# రాష్ట్రంలో మెడికల్ ఫెసిలిటి అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తాం

## -సినీ నటుడు సోనూసూద్

**సచివాలయం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య సౌకర్యాలు కల్పించడంలో నావంతు సహాకారం అందిస్తానని సినీనటుడు సోనుసూద్ అన్నారు.సోమవారం ఏపి సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాలామంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు.దానిలో భాగంగా అంబులెన్స్‌లు ఎమర్జెన్సీలైఫ్ సేవింగ్ కోసం ఇస్తున్న ఏపి ప్రజలు నా హృదయానికి చాలా దగ్గర సీఎం సారధ్యంలో ఏపి ప్రభుత్వం అవసరం అయినవారికి ఉద్యోగాలు కల ్పనలో కృషిచేస్తున్నారు.ఏపి నా రెండవ ఇల్లు,ఇక్కడి ప్రజలు నన్ను ఇలా నిలబెట్టారు.నాభార్య ఏపికి చెందిన వ్యక్తి,ఆమె తెలుగు వ్యక్తి ఎవరికి ఏ అవసరం వచ్చినా ఒక ఫోన్ కాల్ దూరంలో ఉంటాను.ఇక్కడి వారు గొప్పవాళ్లు అయ్యాక నేమ్,సినిమాల్లో సంపాదించి నేమ్, ఫేమ్ సాధించాక వారు తిరిగి సొసైటీకి ఇవ్వాలి,కోవిడ్ సమయం నుండి సీఎంతో టచ్‌లో ఉన్నా మొదటిసారిగా ఏపి కే అంబులెన్స్‌లు ఇచ్చాను.

# సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ద్వారా రైతులకు అత్యాధునిక సేవలు

## - ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సిఓఇ)ద్వారా రైతులకు అత్యాధునిక సేవలు అందుబాటులో తెచ్చేలా సిఎం చంద్రబాబునాయుడు చొరవ చూపుతున్నారని ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా కుప్పం మండలం బంగానత్తం వద్ద గల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (హార్టీకల్చర్ హబ్)లో జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల అధికారులకు మూడవ విడత శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. సిఎం చంద్రబాబునాయుడు రైతుల సౌకర్యార్థం కుప్పంలో 2019 జనవరిలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభించారన్నారు. ఇక్కడ వివిధ రకాలైన కూరగాయల నారు మొక్కలు, అంటుకట్టడం, పూలమొక్కలు రాయితీతో రైతులకు అందించడం జరుగుతోందన్నారు. ఇటీవలే ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిఓఇని మరింత అభివృద్ధి చేసి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రాజెక్ట్ అధికారి న్యూఢిల్లీ ఎంబిసీ బ్రహ్మదేవ్ మాట్లాడుతూ కుప్పం సిఓఇలో అమలు చేస్తున్న పద్దతులు రైతులకు ఉపయోగకర ంగా ఉన్నాయన్నారు. ప్రధానంగా అంటుకట్టు విధానం జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల్లో అమలు చేసేందుకు దేశంలోని 12 రాష్ట్రాలనుంచి వచ్చిన అధికారులకు ఇక్కడ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఐడిహెచ్ పథకంలో యాంత్రీ కరణలో భాగంగా రైతులకు యాభైశాతం రాయితీతో పవర్ టిల్లర్లు, రోటోవేటర్లు, స్ప్రేయర్లు అందించడం జరుగుతోందన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ కుప్పం సిఓఇలో మూడో విడత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఉన్న అన్ని సిఓఇలకంటే కుప్పం సిఓఇలో కూరగాయల అంటు కట్టే విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోందన్నారు. కుప్పం సిఓఇ దేశంలోని మిగతా సిఓఇలకన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తూ రైతులకు ఉపయోగపడుతూ జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు సాధించిందన్నారు. అనంతరం రైతులకు రాయితీతో పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎపిఎంఐపి పిడి బాలసుబ్రమణ్యం, ఎడిహెచ్‌సిఓ కోటేశ్వరరావు, కుప్పం, శాంతిపురం ఉద్యానవన అధికారులు డింపుప్రియశ్రీ, వింధ్య, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, వివిధ రాష్ట్రాలవారు ఉన్నారు.



శిక్షణ తరగతులకు హాజరైన వివిధ రాష్ట్రాల అధికారులు

# టిడ్కో ఇళ్ల పూర్తికి రూ.6వేల కోట్లు అవసరం

## హాడ్కో రుణం రూ.4500 కోట్లు సాధించాం

### టిడ్కో రాష్ట్ర ఛైర్మన్ అజయ్‌కుమార్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** రాష్ట్రంలో టిడ్కో ఇళ్ళను పూర్తి చేయుటకు రూ. 6వేల కోట్లు కావాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితో హడ్కో నుంచి రూ.4,500 కోట్లు రుణం సాధించారని టిడ్కో ఛైర్మెన్ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం రాజీవ్‌నగర్ సమీపంలో సుమారు 6వేల ఇళ్ళను గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు నిర్మించారని అజయ్‌కుమార్ వివరించారు. సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు.

ఇళ్లు పూర్తి చేసి ఐదేళ్ళు గడచినా . . .

శ్రీకాళహస్తిలో 2019లో టిడ్కో ఇళ్ళను పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించి టోకెన్లు జారి చేసినట్లు ఛైర్మెన్ అజయ్ కుమార్ వివరించారు. అయితేఐదేళ్ళు పరిపాలించిన వైకాపా పాలకులు ఇళ్ళకు రంగులు మార్చారు.కానీ లబ్దిదారులకు అందించలేదన్నారు.తమ వారికి కట్టబెట్టుకోవటానికి లబ్దిదారులను తప్పు దారి పట్టించి జగనన్న కాలనీల్లో ఇళ్ళ స్థలాలు అందించి మోసం చేసారన్నారు.తెలుగుదేశం హయాంలోనే డబుల్ బెడ్‌రూం, సింగిల్ బెడ్‌రూంలు నిర్మించామని అయితే మౌళిక సదుపాయాలు కల్పించే దశలో ప్రభుత్వం మారిందన్నారు. 3 చదరపు ఇళ్ళను కేవలం రూపాయికి నిజమైన లబ్దిదారుల స్థానంలో వైకాపా బినామిలు తీసుకొచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని నిరుపేదలకు అన్యాయం చేసారని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.6వేల కోట్లు



శ్రీకాళహస్తిలో టిడ్కో లబ్దిదారులతో మాట్లాడుతున్న ఛైర్మెన్ అజయ్‌కుమార్

కావాలి: రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన ఇళ్ళనుపూర్తి చేయుటకు మౌళిక సదుపాయాలు కల్పించుటకు రూ.6వేల కోట్లు నిధులు అవసరం అని అయితే చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హడ్కోతోచర్చించి రూ.4500 కోట్లు రుణం సాధించారన్నారు. మరో 1200కోట్లు ఇళ్ళపై ఇచ్చిన బ్యాంకు రుణాలున్నాయని వివరించారు.ఈ ఏడాదిడిసెంబర్ నాటికి డబుల్, సింగిల్‌బెడ్ రూంలను పూర్తి చేసి లబ్దిదారులకు అందించేందుకు ప్రభుత్వం పక్కాగా ముందడుగు వేస్తుందని వివరించారు. లబ్దిదారుల పేరుతో గత ప్రభుత్వం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని నిధులు మళ్ళించుకొని జల్సాలు చేసుకున్నారని వివరించారు.

లబ్దిదారులను ఆదుకొనుటకు . . .

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు కేటాయించిన ఇళ్ళపై రుణాలను బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని అయితే లబ్దిదారులకు ఇళ్ళు అప్పగించకుండా పోవటంతో బ్యాంకులు వత్తిడి తెస్తున్నారని వారిని ఆదుకొనుటకురూ.145కోట్లు మంజూరు చేసి బ్యాంకులకు చెల్లిస్తున్నట్లు ఛైర్మెన్ వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఆయన లబ్దిదారులతో మమేకమయ్యారు.ఈ సమావేశంలో స్థానిక అధికారులు పూర్తి చేయుటకు రూ.50కోట్లు కావాల్సి ఉందని ఛైర్మెన్ దృష్టికి తెచ్చారు.ఈ కార్యక్రమాల్లో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట, సాయి,తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, బిజెపికి చెందిన అమర్‌నాథ్, మున్సిపల్ కమిషనర్ బియస్ గిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.లబ్దిదారులు పోలో మని తాము తమ ఆస్తుల్ని తాకట్టు పెట్టి డిపాజిట్‌చేసామని కొందరు తన భార్య తాళిబొట్లులను తాకట్టు పెట్టి మున్సిపాలిటికి డిపాజిట్‌చేసామని మరి కొందరు ఛైర్మెన్‌కు మొరబెట్టుకున్నారు.

# నూతన ఈద్‌గాహ్ నిర్మాణానికి శ్రీకారం

**తొట్టంబేడు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని శ్రీ విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని ఈదుల గుంటలో పురాతన ఈద్‌గాహ్‌లో అభివృద్ధికి సోమవారం ఉదయం ముఫ్తి నయిం సాహెబ్ ప్రార్థనలతో శ్రీకారం చుట్టారు. శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా మంత్రిగా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కంటిచూపు మేరలో ఉన్న స్థలాన్ని కేటాయించారు.సుమారు పాతిక సంవత్సరాల తరువాత ఆయన తనయుడు ఇక్కడ ప్రార్థనలకు ప్రశాంత వాతావరణం కల్పించుటకు చొరవ తీసుకున్నారు.ఇక్కడ ఈద్‌గాహ్ అబివృద్ధికి రూ.50లక్షలు మంజూరుకు ప్రకటించారు.ఈ నేపథ్యంలో రంజాన్ ప్రార్థనలు జరుపుటకు ఇంకా 50రోజులు ఉండటంతో పనులకు శ్రీకారం చుట్టారు. సోమవారం ముస్లిం పెద్దలు హాజరై పనులు చేపట్టడానికి శ్రీకారం చుట్టారు.ఇక్కడ ఆధునిక శైలిలో ఈద్‌గాహ్ గోడను నిర్మించుటకు ప్రార్థనలుజరిపారు.ఈద్‌గాహ్ గోడను గురించి చరవాణిలో శాసనసభ్యుడు వెంకట సుధీర్‌రెడ్డి మత పెద్దలతో పార్టీ నాయకులతో చర్చించారు. ఇక్కడ ఉత్తరదక్షిణంగా వంద అడుగుల గోడను మినార్‌ల నమూనాలను రూపకల్పన చేసారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించి ముస్లింలు ప్రార్థనలుచేసారు.

# సూర్యగమనానికి సూచిక రథసప్తమి

**తొట్టంబేడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** తెలుగుప్రజలు సూర్యుడిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగల్లో రథసప్తమి ముఖ్యమైనది. సూర్యుడిని జగత్తుకు వెలుగునిచ్చే దైవంగా హిందువులు ఆరాధిస్తారు. మాఘమాసంలోని శుక్లపక్షంలోని ఏడవ రోజును రథసప్తమిగా పాటిస్తారు. సూర్యుడి రథాన్ని ఏడు గుర్రాలు లాగుతుంటాయని, ఆ గుర్రాల గమనం ఈరోజు దక్షిణం నుంచి ఉత్తరానికి మళ్లుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఇలా సూర్యుడి గమనం దక్షిణం నుంచి ఉత్తరానికి మారేది రథసప్తమి రోజునే అని అంటారు. రథసప్తమి రోజు నుండే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది.దక్షిణ భారతదేశంలో ఈరోజున మకరసంక్రాంతి పండుగను జరుపుకుంటారు.నేటి నుంచి చలిక్రమంగా తగ్గి, ఎండ పెరుగుతుంది. ఈవిధంగా ఎండపెరగడం అనేది వ్యవసాయానికి కూడా కొంత ఉపయోగంగా ఉంటుంది కాబట్టే రైతులు కూడా రథసప్తమిని పాటిస్తారు. ఇలా వ్యవసాయంతో సంబంధం ఉన్న హిందువులు పండుగలు రెండే..ఒకటి సంక్రాంతి, మరొకటి ఈ రథసప్తమి. రథసప్తమిని సూర్యుడి జన్మదినంగా కూడా హిందువులుపాటిస్తారు. రథసప్తమి రోజున సూర్యుడి దేవాలయాలు ఉన్న ఒరిస్సాలోని కోణార్క్‌లోను, ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా అరసవెల్లిలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అరసవెల్లిలోని సూర్యుడి ఆలయంలో రథసప్తమి రోజు సూర్యకిరణాలు ఆలయంలోని సూర్యుడి విగ్రహం పాదాలను స్పృశిస్తాయని చెబుతారు.

# కేంద్ర బడ్జెట్ 2025-26 అన్ని వర్గాల వారికి మేలుచేసేలా ఉంది

## - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని

**విజయవాడ.ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్ 2025-26 అన్ని వర్గాల వారికి మేలుచేసేలా ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు వికసిత భారత్ ఫలాలు అందేలా ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వైకాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. జగన్ పాలనలో కేంద్ర పథకాలకు స్టిక్కర్లు వేసుకున్నారని వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లల్లో అద్భుతమైన పాలన అన్న వారు.. ఇప్పుడు తప్పు పడుతున్నారని తెలిపారు.మేము ప్రజల కోసం, రాష్ట్రం కోసం పని చేస్తుంటే... తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్‌లు మా పై బురద జల్లుతున్నాయి. ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తే... వైసీపీకి ఈసారి ఆ 11 సీట్లు కూడా రావు. ఆత్మ, పరమాత్మ అనుకున్న వాళ్లు కూడా వైకాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు.

# గత ఐదేళ్లలో అధ్వాన్నంగా మారిన క్రీడా వ్యవస్థ : శాప్ ఛైర్మన్ రవినాయుడు

## - పరిటాల ఘాట్ వద్ద నివాళి.. ఎమ్మెల్యే సునీతతో భేటి

**అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో** గత ఐదేళ్లలో క్రీడా వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారిందని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ రామగిరిలోని పరిటాల రవీంద్ర స్టేడియం అని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. ఆయన సోమవారం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా పరిటాల రవి ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల నివాసంలో ఎమ్మెల్యే సునీతతో బేటి అయ్యారు. క్రీడా పరంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే సునీత వివరించారు. పాఠశాలల్లో క్రీడల పరంగా ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. గతంలో తాము ఏర్పాటు చేసిన వాటిని కూడా పర్యవేక్షణ లేక నిర్వీర్యం చేశారన్నారు. రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి స్పోర్ట్స్ స్టేడియంల గురించి చర్చించారు. వైసిపి హయాంలో అవి ఎలా మరుగున పడ్డాయన్నది ఎమ్మెల్యే సునీత వివరించారు. అనంతరం రామగిరి ఎంజేపి పాఠశాలకు చెందిన జూడో టీం విద్యార్థులు శాప్ ఛైర్మన్‌ను కలిశారు. ఇటీవల రాష్ట్రంలో సాధించిన పతకాలతో ఎమ్మెల్యే సునీత సమక్షంలో శాప్ ఛైర్మన్‌ని కలిశారు. ఒక మారు మూల ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు ఇలా జూడో వంటి క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. ఈ పాఠశాలల్లో క్రీడలు ఆడుతున్న వారిని ప్రోత్సహించాలని, ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అక్కడి నుంచే నేరుగా రవినాయుడు రామగిరిలోని పరిటాల రవీంద్ర మెమోరియల్ స్టేడియంకు వెళ్లారు. స్థానిక టిడిపి నాయకులు, శాప్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులతో కలిసి స్టేడియంను పరిశీలించారు. టిడిపి హయాంలో 2 కోట్ల 20లక్షలతో స్టేడియం నిర్మిస్తే.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో దీనిని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. రామగిరి ప్రాంతంలో నాయకులు వివరించారు. వెంటనే వీటి మరమ్మత్తులకు అంచనాలు సిద్ధం చేయాలన్నారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్చం అందజేస్తున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు



# అధికారాన్ని ప్రజలే నిర్ణయించాలి

భయపెట్టే ప్రభుత్వాలు కాదు

గత ప్రభుత్వానిది అధికార దుర్వినియోగం..

అధికారాన్ని ప్రజల కోసం వినియోగించేది ఎన్డీఏ ప్రభుత్వం

ఏపీలో గత ఐదు సంవత్సరాల రాజకీయ ప్రయాణంపై

లోక్‌సభలో ఎంపీ శ్రీభరత్ భావోద్వేగ ప్రసంగం

వివరాలు 8లో..




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

మంగళవారం 04 ఫిబ్రవరి 2025






## గీతం విసిగా డాక్టర్ ఎరోల్ డిసౌజా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్‌గా ఐఐఎమ్ అహ్మదాబాద్ విశ్రాంతి డైరక్టర్ డాక్టర్ ఎరోల్‌డిసౌజా సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఆర్థిక శాస్త్రంలో నిపుణులు అయిన డాక్టర్ డిసౌజా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ హౌసింగ్ బ్యాంక్, భారత ప్రణాళికా సంఘం, నీతి అయోగ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ లకు సలహదారుగా వ్యవహరించారు. ప్యారిస్‌లోని సైన్సెస్ పో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా, సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ సీనియర్ ఫెలోగా, సిమ్లాలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టడీ విజిటింగ్ ప్రొఫెసర్‌గా, కొలంబియా విశ్వవిద్యాలయం విజిటింగ్ స్కాలర్‌గా సేవలందించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసిఎస్‌ఎస్‌ఆర్) నిపుణుల కమిటీలలో సభ్యుడుగా ఉన్నారు. ఇండియన్ జర్నల్ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్, క్వాంటిటేటివ్ ఎకనామిక్స్ జర్నల్‌ల సంపాదక వర్గం సభ్యుడుగా వ్యవహరిస్తున్నారు. ప్రొఫెసర్ డిసౌజా నియామకం పట్ల గీతం సలహదారు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ గొల్లు సూర్యనారాయణ అభినదనలు తెలిపారు.

# ఇక కేజీహెచ్‌లో పేదలకు ఉచితంగా క్యాన్సర్ వైద్యం

- రూ.40 కోట్లతో అందుబాటులోకి లేనాక్ మిషన్
- ఇన్స్టాలేషన్ ప్రక్రియ పూర్తి
- మరో మూడు నెలల్లో రోగులకు సత్వర సేవలు
- బ్రెయిన్ ట్యూమర్ రోగులకు వారంలోనే మెరుగైన వైద్యం
- గతేడాది కాలంలోభారీగా పెరిగిన ఓపి,ఐపి సేవలు
- కే జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద

**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఇకపై కింగ్ జార్జ్ ఆసుపత్రిలో సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్. పి.శివానంద తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబు, డిఎంఈ నరసింహులు సూచనలు, సలహాలు పాటిస్తూ కేజీహెచ్ ఆసుపత్రిలోని సమగ్ర క్యాన్సర్ విభాగం ద్వారా మెడికల్ ఆంకాలజీ,రేడియేషన్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ మూడు విభాగాల్లో రోగులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గతేడాదిలో కేజీహెచ్ లో ఈ మూడు విభాగాలకు సంబంధించి భారీగా ఓపి,ఐపి మైనర్, మేజర్ సర్జరీలు జరిగినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా మెడికల్ ఆంకాలజీ విభాగ అధిపతి డాక్టర్ కే. శిల్ప, రేడియేషన్ ఆంకాలజీ విభాగధిపతి డాక్టర్ పాండురంగ కుమారి,సర్జికల్ ఆంకాలజీ విభాగ అధిపతి డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో రోగులకు పూర్తిస్థాయిలో ఉచితంగా ఖరీదైన వైద్యం అందించడంతోపాటు లక్షలాది రూపాయలు విలువగల ఆపరేషన్లు కూడా సకాలంలో అందిస్తున్నట్లు సూపర్డెంట్ తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలో ఒడిస్సా, అండమాన్ నికోబార్ ప్రాంతాల నుంచి కూడా రోగులు కేజీహెచ్ లో క్యాన్సర్ వైద్య సేవలకు తరలివస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్క రేడియేషన్ ఆంకాలజీ విభాగానికి ఏడాదికి ఎనిమిది వందల మంది వరకు చికిత్స పొందుతున్నట్లు ఆయా విభాగ అధిపతి డాక్టర్ పాండురంగకుమారి తెలిపారు. ఇప్పటివరకు రేడియేషన్ అవసరమైన రోగులకు కోబాల్ట్60 మిషన్ ద్వారా వైద్యం చేస్తున్నట్లు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులో తెచ్చిన 40 కోట్ల విలువ గల లేనాక్ మిషన్ ద్వారా క్యాన్సర్ రోగులకు శరీరంలో ఏ ప్రాంతంలో క్యాన్సర్ కణాలు ఉన్న

తరువాయి 8లో..





## విఎంఆర్‌డిఎ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :**

విశాఖ మెట్రోపాలిటన్ రీజినల్ అభివృద్ధి అథారిటీ ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులకు తెలిపారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో వి.ఎం.ఆర్.డి.ఎ., అథారిటీ కమిషనరు కె.ఎస్. విశ్వనాథన్ తో కలిసి అనకాపల్లి జిల్లా అంతకాపల్లి, సిరసపల్లి మరియు బాటజంగాలపాలెం ప్రాంతాలలో అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించారు. అనకాపల్లి జిల్లాలో వి.ఎం.ఆర్. డి.ఎ.ద్వారా చేపడుతున్న కోడూరు నుంచి ఆసకపల్లి బృహత్తర ప్రణాళికా రహదారి, రావుగోపాలరావు ఆడిటోరియం ఆధునీకరణ, సుమారు 7 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టబోతున్న కొత్తూరు ఉద్యానవనం పనులను, తుమ్మపాలలో నిర్మించ తలపెట్టిన కన్వెన్షన్ సెంటర్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ వంటి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా వి.ఎం.ఆర్.డి.ఎ., అథారిటీ కమిషనరు కె.ఎస్. విశ్వనాథన్ వేపగుంట

తరువాయి 8లో..

## రైల్వే బడ్జెట్లో ఏపీకి రూ.9,417 కోట్ల కేటాయింపు

73 అమృత స్టేషన్లు అభివృద్ధికి రూ.2,051 కోట్లు

ం రూ.1132 కోట్లతో విశాఖ నెల్లూరు తిరుపతి రాజమండ్రి స్టేషన్ల ఆధునికరణ

వివరాలు వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రైల్వే శాఖ 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు రూ.9,417 కోట్ల రూపాయలను కేటాయించినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. 2009-14 సంవత్సరాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వార్షిక సగటు బడ్జెట్ వ్యయం రూ. 886 కోట్లు మాత్రమే అని, ప్రస్తుత సంవత్సరం కేటాయింపులు 2009-14 కాలంలో జరిగిన సగటు కేటాయింపుల కంటే దాదాపు 11 రెట్లు ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100 శాతం విద్యుదీకరణ చెందిందని మంత్రి తెలియజేశారు. 2009-14లో కేవలం 73 కిలోమీటర్లు మాత్రమే నిర్మించగా, 2014-2025లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా కొత్త రైల్వే ట్రాక్‌లు వేశామని ఆయన పేర్కొన్నారు. భద్రతను సులభతరం చేయడానికి, 770 ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు నిర్మించామని ఆయన అన్నారు. 2014 నుండి 1560 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించామని, ఇది శ్రీలంకలో మొత్తం పని కంటే ఎక్కువని ఆయన వివరించారు. 2014 నుండి 1949 కిలోమీటర్ల రైలు మార్గాన్ని విద్యుదీకరించామనీ మంత్రి వైష్ణవ తెలియజేశారు. ఏపీలో 43 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని 5,560 కిలోమీటర్ల కొత్త రైలు మార్గాలను రూ. 80,097 కోట్ల ఖర్చుతో నిర్మించనున్నామని తెలియజేశారు వేయనున్నారు. ఇది ఎలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లోని 21 ప్రత్యేక స్టాప్‌లు కలిగిన 15 జిల్లాలకు 8 వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టామని, మాల్డా పట్టణం-బెంగళూరు మధ్య 9 జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని 14 స్టాప్‌లను కవర్ చేసే ఒక అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని మంత్రి వెల్లడించారు. విశాఖపట్నం, నెల్లూరు, తిరుపతి, రాజమండ్రిలలో స్టేషన్లను రూ. 1132.43 కోట్ల వ్యయంతో ఆధునికరిస్తున్నామని ఆయన వివరించారు. అదేవిధంగా అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ. 2051 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని

తరువాయి 8లో..

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ముందస్తు జన్మదిన వేడుకలు ప్రారంభం

కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వేడుకలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముందస్తు జన్మదిన వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. వంశీ అభిమానులు, పార్టీ నాయకులు, స్థానిక మున్సిపల్ స్టేడియం వద్ద ఉన్న కళ్యాణ మండపంలో ప్రజలు అట్టహాసంగా ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య ఆయన భారీ కేక్ కట్ చేశారు. అనంతరం వంశీ ప్రసంగిస్తూ గత ఎన్నికలలో దక్షిణ నియోజకవర్గంలో 35 వార్డు ప్రజలు తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చారని, వారి అభిమానాన్ని ఎన్నటికీ మర్చిపోలేనని చెప్పారు. ఈ నియోజకవర్గ ప్రజలు తనకిచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంత ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలియజేశారు ఈ సందర్భంగా అభిమానులు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులతో కలిసి వంశీకృష్ణ విందులో పాల్గొన్నారు.

# ఆ గ్రామంలో తొలిసారి విద్యుత్ వెలుగులు

ఆనందంతో నృత్యం చేసిన గిరిజనులు

జిల్లా కలెక్టర్ కు అభినందనల వెల్లువ

**అనకాపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :**

మారుమూల గిరిజన గ్రామంలో తొలిసారి విద్యుత్ వెలుగులు రావడంతో నీలబంద గ్రామస్తులు ఆనందంతో నృత్యం చేసారు. జిల్లాలో గల ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు, మౌళిక సదుపాయాలు కల్పించాలన్న జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ఆశయం మేరకు అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం అర్ల పంచాయతీలోని నీలబంద గ్రామానికి విద్యుత్ శాఖ అధికారులు కరెంటు సౌకర్యం కల్పించారు. నీలబంద గ్రామానికి విద్యుత్ అధికారులు తొలిసారిగా విద్యుత్ వెలుగులను అందించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. అనకాపల్లి సర్కిల్ ఎస్.ఇ. గొప్పు ప్రసాద్ వివరాలు తెలియజేస్తూ ప్రతి మారుమూల గ్రామానికి మౌళిక సదుపాయాలు కల్పించాలన్న జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ప్రతిపాదనల మేరకు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ ఆదేశాలతో మారుమూల ప్రాంతాల్లో



విద్యుత్ సదుపాయం లేకుండా పీవీటీజీ గిరిజన ఆవాసాల్లో నివసిస్తున్న గిరిజనులకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ వారి ఇళ్ళకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం గ్రామీణ ప్రాంత పరిధి రోలుగుంట మండలం లో పిత్రుగెడ్డ గ్రామం నుండి సుమారు పదేళ్ల క్రితం వలసవెళ్లి నివాసం ఏర్పాటుచేసుకొన్న నీలబంద గ్రామానికి నెట్వర్క్ ను ఏర్పాటు చేయడం క్లిష్టతరమైనప్పటికీ, రోడ్డు సౌకర్యం లేని గ్రామానికి సిబ్బంది 6 కిలోమీటర్ల మేర విద్యుత్

తరువాయి 8లో..

## మేయర్ డిప్యూటీ మేయర్‌ను దక్కించుకోనున్న కూటమి

వైసిపి మేయర్ డిప్యూటీ మేయర్లు తొలగింపు

గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ముగియడంతో పావులు కదుపుతున్న కూటమి పెద్దలు

టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా మేయర్..

టిడిపి మేయర్ అభ్యర్థిగా, జనసేన, బిజెపి డిప్యూటీ మేయర్లుగా ఎన్నుకునే అవకాశాలు..



8 లో..

# అధికారాన్ని ప్రజలే నిర్ణయించాలి

**భయపెట్టే ప్రభుత్వాలు కాదు**

**గత ప్రభుత్వానిది అధికార దుర్వినియోగం..**

**అధికారాన్ని ప్రజల కోసం వినియోగించేది ఎన్డీఏ ప్రభుత్వం**

**ఏపీలో గత ఐదు సంవత్సరాల రాజకీయ ప్రయాణంపై లోక్సభలో ఎంపీ శ్రీభరత్ భావోద్వేగ ప్రసంగం**

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య పరిరక్షణ, సుపరిపాలన, ప్రజా విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వ వ్యవస్థలు పని చేయాలని విశాఖ ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. అధికారాన్ని ఎలా దుర్వినియోగం చేయొచ్చో గత ప్రభుత్వం చూపించింది. అదే అధికారాన్ని ప్రజలకు ఎలా ఉపయోగించవచ్చో తాను, తమ ఎన్డీయే ప్రభుత్వం చూపిస్తుందని అన్నారు. పార్లమెంటులో ఆయన సోమవారం అనే అంశాలపై భావోద్వేగ ప్రసంగం చేశారు. పార్లమెంట్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజాస్వామ్య విలువలు, వ్యక్తిగత అనుభవాలు, సాహిత్యాన్ని జోడించి ఆంధ్రప్రదేశ్లో గత ఐదు సంవత్సరాలలో చోటుచేసుకున్న ప్రధాన సంఘటనల్ని విపులంగా వివరించింది.

# మేయర్ డిప్యూటీ మేయర్ ను దక్కించుకోనున్న కూటమి

**వైసిపి మేయర్ డిప్యూటీ మేయర్లు తొలగింపు**

**గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ముగియడంతో పావులు కదుపుతున్న కూటమి పెద్దలు**

**టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా మేయర్..**

**టిడిపి మేయర్ అభ్యర్థిగా, జనసేన, బిజెపి డిప్యూటీ మేయర్లుగా ఎన్నుకునే అవకాశాలు..**

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ మేయర్ డిప్యూటీ మేయర్లు మార్పుకు రంగం సిద్ధమైంది. గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఈ వారంలో వీరిపై ఉన్న నిషేధం తొలగిపోతుంది. ముందస్తుగానే కనీసం నాలుగేళ్ల పరిమితి ఉండాలని వారిని తొలగించే అవకాశం లేకుండా వైసిపి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఆ జీవో కాలపరిమితి ముగియడంతో కోటమి పెద్దలు మేయర్ డిప్యూటీ మేయర్ పదవులు తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డారు. తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడిగా ఒక అభ్యర్థిని మేయర్గా నియమించేందుకు కూటమి పెద్దలు సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. డిప్యూటీ మేయర్గా వైసిపి ప్రభుత్వం ఇద్దరినీ నియమించింది అయితే కోట విప్లవతో మాత్రం ఆ సంఖ్యను ఐదుకు పెంచేయోచుల్లో ఉన్నట్లు కూడా తెలుస్తుంది. ప్రధానంగా మేయర్ పదవిని తెలుగుదేశం కూటమి అభ్యర్థి ఎన్నికయ్యే అవకాశాలు బలంగా వినిపిస్తోంది. జీవీఎంసీ పాలకవర్గంలో నిన్నటి వరకు వైసిపి అభ్యర్థులపై మెజార్టీగా ఉండేది కానీ మారిన పరిస్థితుల దృశ్య పలువురు వైసీపీ కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలోకి చేరడం, మరి కొంతమంది పరోక్షంగా తమ మద్దతును కూటమి వర్గానికి అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెజారిటీ సభ్యుల ఓటు కూటమి అభ్యర్థికే ముగ్గు చూపే అవకాశాలు బలంగా ఉన్నాయి. డిప్యూటీ మేయర్ పదవులను జనసేన బిజెపిల పంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. నగర మేయర్ గా ఉన్న గొలగాని హరి వెంకట కుమారి తొలగించడానికి దాదాపు రంగం సిద్ధమైంది. ఈమె కూడా వైసిపి పార్టీలో ఏ పార్టీ కార్యక్రమాల్లో కూడా పాల్గొకుండా ఉన్నారు. ఏది ఏమైనా సరే జీవీఎంసీలో కూటమి పాగావేశా అవకాశాలు మాత్రం కనిపిస్తున్నాయి.

## ఇక కేజీహెచ్లో పేదలకు ఉచితంగా క్యాన్సర్ వైద్యం

('7వ పేజీ తరువాయి)

గుర్తించి వాటికి సకాలంలో వైద్య సేవలు అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ అడ్వాన్స్డ్ మిషన్ ద్వారా బ్రెయిన్ ట్యూమర్ వంటి రోగాలను సైతం వారం రోజులు వ్యవధిలోనే పూర్తిస్థాయిలో నయం చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వాస్తవానికి ఇదే వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే రెండు నుంచి పది లక్షల వరకు ఖర్చు అవుతుందని, కానీ కేజీహెచ్ లో మాత్రం పూర్తిగా ఉచితంగానే ఆయా వైద్య సేవలు అందిస్తున్నట్లు సూపరింటెండెంట్ శివానంద్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం 40 కోట్లతో విలువ చేసిన ఈ లీనాక్ మిషన్ ఇన్స్టలేషన్ ప్రక్రియ పూర్తయినప్పటికీ రోగులకు సేవలు అందించేందుకు మరో మూడు నెలల సమయం పడుతుందని పూర్తిస్థాయిలో మిషన్ రన్నింగ్లోకి వచ్చిన తర్వాత రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు.

**విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామస్థాయి నుంచి ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని గ్రామస్థాయిలో క్యాన్సర్ రోగులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించిందుకే కేజీహెచ్ రిఫర్ చేస్తున్నారని, వారందరికీ కేజీహెచ్ లో అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ తెలిపారు. వారంలో రెండు రోజులు పాటు ప్రత్యేకంగా ఓపి సేవలు నిర్వహించి రోగులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లు పేర్కొన్నారు. సాధారణ క్యాన్సర్ తో పాటు బ్రెస్ట్ క్యాన్సర్ పై కూడా మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని ఆసుపత్రికి వచ్చే ఇతర ప్రాంతాల నుంచి రోగులకు కూడా వైద్య సేవలతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## విఎమ్ఆర్డిఎ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి

('7వ పేజీ తరువాయి)

నుంచి పినగాడి వరకు 150 అడుగుల మేర విస్తరించ తలపెట్టిన బృహత్తర ప్రణాళికా రహదారిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సర్వేశాఖ సహాయ సంచాలకులు గోపాలరాజు, వి.ఎం.ఆర్.డి.ఎ. ముఖ్య ప్రణాళికా అధికారి శిల్పా, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ఎల్.ఎ.ఒ. వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజనీర్ రాంబాబు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్, సహాయక ఇంజనీర్ నాయుడు, ప్రణాళికా విభాగపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బడ్జెట్లో ఏపీకి రూ.9,417 కోట్ల కేటాయింపు

('7వ పేజీ తరువాయి)

73 రైల్వే స్టేషన్లను అమృత్ స్టేషన్లుగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆధునీకరింపబడుతున్న 73 స్టేషన్లను అమృత్ స్టేషన్ అదోని, అనకాపల్లి, అనంతపురం, అనపర్తి, అరకు, బాపట్ల, భీమవరం టౌన్, బొబ్బిలి జంక్షన్, చీపురుపల్లి, చీరాల, చిత్తూరు, కడప, కుంబం, ధర్మవరం, ధోనే, కంబం, ధర్మవరం, దువ్వాడ ఇద్దలకొండ, ఈల దొనకొండ, ఈల దొనకొండ, జి. గూటి, గుడివాడ, గూడూరు, గుణదల, గుంటూరు, హిందూపూర్, ఇచ్ఛాపురం, కదిరి, కాకినాడ టౌన్ జంక్షన్, కొత్తవలస జంక్షన్, కుప్పం, కర్నూలు నగరం, మాచర్ల, మచిలీపట్నం, మదనపల్లె రోడ్, మంగళగిరి, మంత్రాలయం రోడ్, మార్కాపూర్, నడికుడిలో జం. నౌపడ జం, నెల్లూరు, నిడదవోలు జం, ఒంగోలు, పాకాల %జీవీ%, పలాస, పార్వతీపురం, పిడుగురాళ్ల, పీలేరు, రాజంపేట, రాయనపాడు, రేణిగుంట, రేపల్లె, సామర్లకోట, సత్తెనపల్లె, సత్యసాయి ప్రశాంతి నిలయం, సింహాచలం, సింగరాయకొండ, శ్రీ కాళహస్తి, శ్రీకాకుళం రోడ్, సూళ్లూరుపేట, తాడేపల్లి, తాడేపల్లి, తెనాలి, తిరుపతి, తుని, ఉప్పుగూడ, విజయవాడ, వినుకొండ, విశాఖపట్నం, విజయనగరం జం. స్టేషన్లు ఉన్నాయని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మనోజ్ కుమార్ సాహూ విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రైల్వే అభివృద్ధికి రికార్డు స్థాయిలో రూ.9417 కోట్ల నిధుల కేటాయించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో 10 స్టేషన్లలో విజయనగరం, శ్రీకాకుళం రోడ్, సింహచలం, పార్వతీపురం, నౌపడ జంక్షన్, అరకు, బొబ్బిలి, చీపురుపల్లి, దువ్వాడ, కొత్తవలస స్టేషన్లలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. విశాఖపట్నంలో రూ.800 కోట్లకు పైగా పెట్టుబడితో మేజర్ స్టేషన్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని తెలియజేశారు.

## ఆ గ్రామంలో తొలిసారి విద్యుత్ వెలుగులు

('7వ పేజీ తరువాయి)

స్తంభాలను మోసుకొనివెళ్లి విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. గ్రామంలో 4 కుటుంబాలకు చెందిన 20 మంది నివసిస్తున్నారని, వారి ఇళ్లకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించామన్నారు. అదేవిధంగా రావికమతం సెక్షన్ లోని చీమలపాడు పంచాయితీలోని సోవ్వురవలస ఆవాసాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించామని ఆయన తెలిపారు. కాగా గ్రామంలో విద్యుత్ సౌకర్యం కల్పించిన విషయంలో జిల్లా కలెక్టర్ చూపిన చొరవ కు ప్రశంసలు కురుస్తున్నాయి.

## స్వచ్ఛంద సంస్థ నిర్మించిన పాఠశాల భవనాలు ప్రారంభం



ఆనందపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని గంభీరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విశాఖపట్నం రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ నిర్మించిన భవనాలను సోమవారం ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అయిన కేశవ మజ్జి, అనికేత వర్మ, మురళి గన్నమనేని రౌండ్ టేబుల్ సభ్యులు పాఠశాలకు రూ.50 లక్షల వ్యయంతో నాలుగు గదులను నిర్మించారు. పాఠశాలకు కావలసిన మిగిలిన వసతులు కూడా సమకూరుస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. ముఖ్యఅతిథిగా వచ్చిన కేసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చక్కని భవనాలు సమకూరి నందున పెద్ద సంఖ్యలో పిల్లల్ని చేర్చుకోవాలని, ఉపాధ్యాయులు కష్టపడి పాఠశాలను మరింత అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు యు వి వి ప్రసాద్ ఈ సందర్భంగా భవనాలు నిర్మించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని వి.జానకి, విద్యాశాఖ అధికారులు వి. జోగీందర్ నాథ్, గంగరాజు, రౌండ్ టేబుల్ సభ్యులు అభిషేక్, చైతన్య, అమిత్ చౌదరి, మక్సుద్ అహ్మద్ పాల్గొన్నారు.

## రైల్వే కార్మికులు భారీ ర్యాలీ

**రైల్వే శతాబ్ద ఉత్సవాలు పాల్గొన్న సీనియర్ డి. ఇ. బి షణ్ముఖరావు**

మాధవధార - ఫిబ్రవరి 3, ప్రభాత వార్త




భారతీయ రైల్వే ఏర్పాట నేటికి వంద సంవత్సరాలు పూర్తి అవ్వడం, దాని విజయ వెనుక ప్రతి కార్మికుడి హస్తము ఉండడం ఎంతో ఆనందమని సీనియర్ డిఇ బి షణ్ముఖరావు అన్నారు. సోమవారం ఉదయం మర్రిపాలెం రైల్వే స్టేషన్ నుంచి ఎలక్ట్రికల్ లోకో షెడ్ మెయిన్ గేట్ వరకు సుమారు 500 మంది కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. డి ఈ సాహెూ, జనరల్ ఎస్ఎస్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఈ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది. రైల్వేలో ఉద్యోగం చేయడం తమ అందరికీ చాలా ఆనందంగా ఉందని మూల మహేష్, రాజశేఖర్ తదితరులు తెలిపారు.

## రేవిడి గ్రామంలో ఉపాధి హామీ కూలీ ఆకస్మిక మృతి



పద్మనాభం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :

మండలంలో రేవిడి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీ ఆకస్మికంగా మృతి చెందినట్లు ఎ.పి.ఒ. జి.వరలక్ష్మి అన్నారు. గ్రామంలో సాగునీటి కాలువ పనులు చేస్తున్న సమయంలో రేవిడి గ్రామ పరిధిలో రౌతులపాలెంకి చెందిన సారిక గురువులు (65),ఆకస్మికంగా కుప్పకూలి పోయాడు. దీంతో అక్కడే ఉన్న కూలీలు రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు చూపించగా అప్పటికే మృతిచెందినట్లు చెప్పారు. మృతుడు గురువులకి బార్య సూరిప్పమ్మ ఉంది.

## హిందీ ప్రతిభా పరీక్షలలో మెడల్స్ను సాధించిన పొట్నూరు యు.పి.పాఠశాల విద్యార్థులు

పద్మనాభం, ఫిబ్రవరి 3 ,ప్రభాతవార్త:



ఇటీవల దశమందం విద్యా సేవా సదన్ ఆధ్వర్యంలో జరిగిన హిందీ ప్రతిభా పరీక్షలలో బంగారు, సిల్వర్ మెడల్స్ ను సాధించిన పొట్నూరు యు.పి.పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు బి.అప్పలరాజు అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు ఆరు బంగారు పతకాలు, నాలుగు వెండి పతకాలతో పాటు ఇరవై ఆరు మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికేట్లు సాధించారని ఆయన అన్నారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించిన హిందీ ఉపాధ్యాయరాలు చిన్నారిని ఆయన అభినందించారు.

## ఘనంగా శ్రీ శివ సాయి సాంస్కృతిక సంస్థ రజతోత్సవ వేడుకలు



జగదాంబ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

శ్రీ శివ సాయి సంస్కృతిక సినీ సంగీత సంస్థ రజతోత్సవ వేడుకలు మద్దిలపాలెం కళాభారతి ఆడిటరియం లో సంస్థ అధ్యక్షుడు, గాయకుడు వి ఏమ్ గోపాల్ రావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి "తేట తేట తెలుగుల.. తెల్లవారి వెలుగుల " శీర్షికన మూడు గంటల పాటు ఆద్యాంతం అలరించింది. సంస్థ గాయని గాయకులు పలు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించారు.గాయకులు వి ఎం గోపాల్ రావు, రంజిత ఆలపించిన "నిను చూడక నేనుండలేను" పాట అందరిని అలరించింది.మాజీ ఎడిసిపి, గాయకుడు మహమ్మద్ ఖాన్, స్వాతి ఆలపించిన "గోదారి గట్టు మీద రామ చిలకవే" తదితర పాటలు అందరిని అలరించాయి.ఈ సందర్భంగా గాయకుడు గోపాల్ రావుని సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## 10న వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ అష్టమ వార్షికోత్సవం

పద్మనాభం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



మండలంలో కృష్ణాపురం గ్రామంలో కొలువు దీరిన వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ అష్టమ వార్షికోత్సవంను ఈ నెల పదివ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని వారు కోరారు. ఆ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారికి కలశాల ఊరేగింపుతో పాటు పలు పూజలు జరపనున్నట్లు తెలిపారు.అలాగే మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన కార్యక్రమంను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ వార్షికోత్సవంకి సంబందించి ఏర్పాట్లును చేస్తున్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సేవా స్ఫూర్తితో పలు వార్డులలో సేవా కార్యక్రమాలు

**నిమగ్నమైన కూటమి శ్రేణులు - వాడ వాడలా వెల్లువెత్తిన సేవా కార్యక్రమాలు**



విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :

నియోజకవర్గం లో పండుగలా ఎమ్మెల్యే వంశీకృ ష్ణ శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు ఈరోజు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని 36 వార్డు 34 వార్డు కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు . 36వ వార్డు ఏవిఎన్ కాలేజీ ఎదురుగా ఉన్న ప్రేమ సమాజంలో వున్న వారితో కలసి కేక్ కటింగ్ చేశారు. అదేవిధంగా దక్షిణ నియోజకవర్గం లో కాలుష్యం నియంత్రించాలని కోరుతూ మొక్కను నాటారు. ప్రజలందరూ కాలుష్య నివారణ కు తమ వంతుగా ప్రతి ఒక్కరు మొక్కలు విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న కూటమి శ్రేణులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో అనంతరం 34వ వార్డులో గీతం సంగీత్ ఎదురుగా ఉన్న ఎస్ జి సి కళ్యాణమండపం లో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులు భారీ గజమాల వేసి సన్మానించారు ఎమ్మెల్యేగా సౌత్ ఎమ్మెల్యేగా వంశీకృష్ణ శ్రీనివాస్ గారు రాకతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వంశీకృష్ణ శ్రీనివాస్ గారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు..

## ముంపునకు గురికాకుండా గ్రామాలను కాపాడండి

గాజువాక,ఫిబ్రవరి 03,ప్రభాతవార్త:



గోదాముల నిర్మాణంతో పరిసర గ్రామాలకు వర్షాల సమయంలో ముంపు వాటిల్లే ప్రమాదం ఉందంటూ గాజువాక సమీపం 68 వ వార్డు మింది,అక్కిరెడ్డిపాలెం,పంచవటి టౌన్ షిప్ ప్రాంతాల ప్రజలు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాలకు ఆనుకొని భారీ గోదాముల నిర్మాణం జరగడమే కాకుండా వరద నీరు పోయే ప్రధాన కాలువలను మూసివేయడంపై మండిపడ్డారు.ఈ మేరకు వైసీపీ నేత గుడివాడ లతీశ్ పార్టీలకు అతీతంగా నేతలందరినీ సమాయత్తం చేసి గోదాముల పరిసరాలను సంబంధిత అధికారులకు చూపించారు. గతంలో జింక్ పరిశ్రమ వల్ల అనేక ఇబ్బందులు పడ్డామని,తీరా కంపెనీ మూసాక అంతా ఊపిరి పీల్చుకున్న సమయంలో ఇప్పుడు ఇక్కడ గ్రీన్ పెట్రోలియం కోక్ నిల్వలు ఉంచేందుకు భారీ గోదాముల నిర్మించారని దీనిపై పోరాటం సాగిస్తామని చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా గోదాములకు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం కాలువలు ఉండాలని సూచించారు. ప్రజల్లో మరింత ఆందోళన రేగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేతలు అనంతలక్ష్మి,గుంటూరు లక్ష్మీనరసింహమూర్తి, యార్లగడ్డ వెంకన్న చౌదరి,ఆయా కోలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి గోదాముల పరిసరాలను పరిశీలించారు.

## విశాఖలో తొలిసారి 'ఈట్ ష్యూర్' రుచులు

జగదాంబ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నగరంలో రీబెల్ ఫుడ్స్ సంస్థ అనేక బ్రాండ్లతో 'ఈట్ షబ్యుర్'బుధవారం ప్రారంభం అయింది. షడ్రుచులతో ఆహారాన్ని వడ్డించడంలోనూ డిజిటల్ రంగాన్ని వాడుతూ కుటుంబ సభ్యులంతా విందారగించేలా ఈ సంస్థ సేవలందించనుందని సంస్థ కో%–%ఫౌండర్ సాగర్ కొచ్చర్ తెలిపారు. అర్ధరాత్రి వరకు ఆహారాన్ని అందుబాట్లో ఉంచుతామని ఫ్రాంచైజీ భాగస్వామి విష్ణువర్మ కలిదిండి అన్నారు.

## ఆర్.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పద్మనాభం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



మండలంలో రేవిడి వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పూర్వ విద్యార్థులు అపూర్వ కలియిక సమ్మేళన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఇదే పాఠశాలలో 1999బి2000 విద్యా సంవత్సరంలో పదివ తరగతి చదివిన విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరై ఇదే పాఠశాల ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక నుండి పదవ తరగతి వరకు చదివిన కాలంలో చేసిన చిలిపి చేష్టలను గుర్తుకుతెచ్చుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులను నేర్పిన పూర్వ గురువులను ఘనంగా సన్మానించారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధనకు తన వంతు కృషి



జగదాంబ ఫిబ్రవరి 3 ప్రభావార్త

ఈ నెల 27వ తేదీన జరగనున్న విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఎమ్మెల్సి ఎన్నికల్లో అన్ఎయిడెడ్, ఎయిడెడ్ విద్యా సంస్థల సంఘాలు, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు బలపరచిన ప్రముఖ విద్యా వేత్త డా. సుంకర శ్రీనివాస రావు ఎమ్మెల్సిగా పోటీ చేస్తున్నారు. ఈ సంధర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించెడమే కాకుండా ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉపాధ్యాయుడిగా, డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా తనకున్న అనుభవంతో టీచర్స్ సమస్యల సాధనకు కృషి చేస్తానని తనకు టీచర్ ఎమ్మెల్సి ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని, 18 ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు మద్దతిస్తున్నట్టు తెలిపారు.

## ఘనంగా సామూహిక అక్షరభ్యాస వేడుక



గాజువాక,ఫిబ్రవరి 03,ప్రభాతవార్త:

వసంతి పంచమి సందర్బంగా సామూహిక అక్షరభ్యాస వేడుక ఘనంగా జరిగింది. జీవీఎంసీ 69వ వార్డ్ తుంగ్లాం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి ఆలయంలో వేద పండితులు,అర్చకుల సమక్షంలో పిల్లలకు సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పాల్గొని పిల్లలకు పుస్తకాలు పెన్నులు అందించి ఆశీర్వాదంచేసారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల తల్లితండ్రులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న లారీలు సీజ్



గాజువాక, ఫిబ్రవరి 03,ప్రభాతవార్త :

నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల నుండి ఇసుకను తరలిస్తున్న నాలుగు లారీ లను గాజువాక ఎమ్మార్వో తోట శ్రీవల్లి అదుపులోకి తీసుకొని సీజ్ చేసారు. ప్రజలకు ఉచిత ఇసుక ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో గాజువాక ఆటోనగర్ లో సాండ్ డిపో ఏర్పాటు చెయ్యడం జరిగిందని అయితే ప్రభుత్వ ఆదేశాలను బేకతారు చేసి అక్రమ వ్యాపారాలు చేస్తున్నారన్నారు. లారీ లపై నిఘా పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో సాండ్ విజిలెన్స్ అధికారులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు లారీ లను శుక్రవారం రెండు,శనివారం ఒకటి పట్టుకున్నట్టు తెలిపారు. అలాగే బి సి రోడ్డు లో అక్రమంగా ఇసుకను డంప్ చేస్తున్న లారి ని సైతం అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. ఇసుక తరలించే లారీలకు సరైన పత్రాలు లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మార్వో శ్రీవల్లి పేర్కొన్నారు. అయితే లారీల యజమానులు సోమవారం తమ వద్దకు వచ్చారని జారీమనా కడితేనే లారీలను విడిచిపెడతామని తేల్చి చెప్పినట్లు గాజువాక ఎం ఆర్ ఓ తోట శ్రీవల్లి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



ఢిల్లీ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని వాయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో భాగంగా సింహపురి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబిసి జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ కులగణనకు పూర్తిగా సంఘీభావం తెలియపరచుతూ ఇప్పటికే రెండు మూడు రాష్ట్రాల్లో. బీసీ కుల గణనపై సర్వేలు చేయించి అసెంబ్లీలో తీర్మానానికి సిద్ధమైన తెలంగాణ ,బీహార్ రాష్ట్రాల్లో సర్వే పూర్తి చేయడం అసెంబ్లీలో తీర్మానం చేయడానికి అన్ని ఏర్పాట్లు అక్కడ ప్రభుత్వాలు చేయడం దేశవ్యాప్తంగా కులగణనకు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా బీసీ కులగణను చేపడతారని రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎంత బహిరంగ ప్రకటించడం పనిచేయడం ఓబీసీలు అందరూ సంతోషం వ్యక్తం చేయడం ఢిల్లీలో సింహపురి అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రియాంక గాంధీ ప్రచార కార్యక్రమంలో ఢిల్లీ యూనివర్సిటీ నార్త్ సౌత్ ఓ బి సి స్టూడెంట్స్ యూనియన్ నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు బస్సు యాత్ర ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనిరి. దీనిపై రాహుల్ గాంధీ పార్లమెంట్లో నిరంతరం కులగణను కట్టుబడి ఉన్నామని తెలియపరచడం మొన్నటి వరకు రాజ్యసభలో వైయస్సార్ పార్టీ ప్రతిపక్ష నేత విజయసాయిరెడ్డి కూడా కూలగణన పై తమ వాదన బలంగా వినిపించారు దేశవ్యాప్తంగా అన్ని పార్టీల మద్దతుతో దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని జ్యోతిరావు పూలే ఓబీసీ అసోసియేషన్ జాతీయ కమిటీ. గత కొన్ని సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులను రాజ్యసభ సభ్యులను కేంద్ర మంత్రులను అన్ని పార్టీల అధ్యక్షులను నిరంతరం కలుస్తూ దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని. ప్రజల్లో బీసీల్లో కులగణనపై ఆంధ్రప్రదేశ్ ఢిల్లీ అన్ని రాష్ట్రాల్లో కూడా బీసీ కులగణన పై రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి బీసీల్లో చైతన్యానికి తీసుకొచ్చి అన్ని జ్యోతిరావు పూలే ఓబిసి అసోసియేషన్ రాష్ట్ర కమిటీలు ఇప్పటికే అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు పెట్టడం జరిగిందని కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా బీసీ కులగణన పై తమ సంఘీభావం తెలియపరచాలని దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు బిసి కుల గణన చేపట్టి తీరాలని అవసరమైతే అన్ని పార్టీల పార్లమెంట్ సభ్యులను నిలదీస్తామని పార్టీ అధ్యక్షులను కూడా దీనిలో మినహాయింపు లేదని ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న బీసీలందరూ తమ యొక్క పరిధిలో ప్రత్యక్ష పరోక్షంగా తమ యొక్క మద్దతును తెలియపరచాలని బీసీ కులగలను జరిగే వరకు ఈ పోరాటం ఆగదని మాకు మద్దతు పలికే రాజకీయ పార్టీలకు మేము కూడా బహిరంగంగా మద్దతు తెలియపరుస్తామని దీనిలో రెండో ఆలోచన లేదని ఈ సందర్భముగా జ్యోతిరావు పూలే ఓ బి సి అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు తెలిపిరి

## బి ఎం డబ్ల్యూ ఆర్ 13జిఎస్ అడ్వెంచర్ విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :




ఆల్ –న్యూ బి ఎం డబ్ల్యూ ఆర్ 13 జి ఎస్ అడ్వెంచర్ భారతదేశంలో విడుదల చేశారు. ఈ అడ్వెంచర్ మోటార్సైకిల్ పూర్తిగా బిల్ట్–అప్ యూనిట్ గా అందుబాటులో ఉంటుంది మరియు డెలివరీలు ఏప్రిల్ 2025 నుంచి ప్రారంభమవుతాయి. శ్రీ.విక్రమ్ పవా, ప్రెసిడెంట్ మరియు సిఈఓ బి ఎం డబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "అన్ని కొత్త బి ఎం డబ్ల్యూ ఆర్ 13 జి ఎస్ అడ్వెంచర్ ప్రపంచంలో పెద్ద అడ్వెంచర్ మోటార్సైకిళ్లలో కొత్త బెంచ్మార్క్. కొత్త అడ్వెంచర్ %+ూ%, 'ది రాక్', అతిపెద్ద ట్రావెల్ ఎండ్యూరోస్ పోర్ట్ఫోలియోలో అధిగమించలేనిదిగా ఉంటుంది. రెండు దశాబ్దాలకు పైగా ఫ్లాట్ ట్విన్ బాక్సర్ ఇంజిన్తో కూడిన పెద్ద %దీవీఔ +ూ% అడ్వెంచర్ సుదూర మోటార్సైకిల్ ప్రయాణాలకు పర్యాయపదంగా ఉంది. ఇది విస్తృత శ్రేణి ప్రామాణిక పరికరాలతో అమర్చబడింది, అత్యంత వ్యక్తిగతీకరించబడింది మరియు ఇది అపరిమితమైన మోటార్సైకిల్ అనుభవాన్ని ఆస్వాదించడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తుంది. ఆల్–న్యూ BMW R 1300 GS అడ్వెంచర్, లెజెండ్ ఇప్పటికే సంపూర్ణ సాహసానికి సంబంధించిన ప్రకటన – ఇది రాక్ సాలిడ్" అని వివరించారు.ఆల్–న్యూ బి ఎం డబ్ల్యూ ఆర్ 13 జి ఎస్ అడ్వెంచర్ ఎక్స్–షోరూమ్ పరిచయ ధరలు దిగువ పేర్కొన్న విధంగా ప్రారంభం అవుతాయి:

**ఎం డబ్ల్యూ ఆర్ 13 జి ఎస్ అడ్వెంచర్ (బేస్) - INR 22,95,000**

అదనంగా, వ్యక్తిగతీకరణ కోసం మూడు ఆప్షన్ స్టైల్స్ అందుబాటులో ఉన్నాయి – ట్రిపుల్ బ్లాక్, స్టైల్ GS ట్రోఫీ మరియు 719 కరాకోరం. లిఇన్వాయిస్ సమయంలో ఉన్న ధరలు వర్తిస్తాయి. డెలివరీ ఎక్స్–షోరూమ్ విధానంలో చేస్తారు. ఎక్స్–షోరూమ్ ధర (GST మరియు కాంపన్సేషన్ సెస్తో సహా) వర్తిస్తుంది కానీ రోడ్ ట్యాక్స్, RTO స్టాట్యుటరీ ట్యాక్సెస్/ఫీస్, ఇతర లోకల్ ట్యాక్స్/ సెస్ లెవీస్ మరియు ఇన్సూరెన్స్ ఇందులో కలిసి ఉండదు. ధరలు మరియు ఎంపికలు ముందస్తు నోటీసు లేకుండా మారవచ్చు. మరింత సమాచారం కోసం, దయచేసి మీ స్థానిక అధీకృత BMW మోటోరాడ్ డీలర్ను సంప్రదించండి.

ఆల్–న్యూ BMW R 1300 GS% అడ్వెంచర్ దిగేవ పేర్కొన్న కలర్ స్కీమ్లలో అందుబాటులో ఉంది – రేసింగ్ రెడ్లో బేసిక్ వేరియంట్, ఐచ్ఛిక స్టైల్స్ – ట్రిపుల్ బ్లాక్ బ్లాక్స్టార్మ్ మెటాలిక్ పెయింట్వర్క్లో అందుబాటులో ఉంది. అదే విధంగా GS ట్రోఫీ రేసింగ్ బ్లూ మెటాలిక్ పెయింట్వర్క్లో లభిస్తుంది మరియు 719 కరాకోరమ్ ఆరేలియస్ గ్రీన్ మాట్ మెటాలిక్ పెయింట్వర్క్లో అందుబాటులో ఉంది. కస్టమర్లు తమకు నచ్చిన %దీవీఔ% మోటోరాడ్ మోటార్సైకిళ్లను సొంతం చేసుకునేలా చేయడానికి, %దీవీఔ% ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా అనుకూలీకరించిన మరియు సౌకర్యవంతమైన ఆర్థిక పరిష్కారాలను అందిస్తుంది. డెలివరీ జరిగే ముందు కస్టమర్లు తమ లోన్లను ఆమోదించవచ్చు. పూర్తి మనశ్శాంతి కోసం, అన్ని BMW మోటోరాడ్ బైక్లు 'మూడు సంవత్సరాలు, అపరిమిత కిలోమీటర్లు' కోసం స్టాండర్డ్ వారంటీతో వస్తాయి. వారంటీని నాల్గవ మరియు ఐదవ ఏడాదులకు పొడిగించే అవకాశం ఉంది. రోడ్–సైడ్ అసిస్టెన్స్, 24x7 365 రోజుల ప్యాకేజీ బ్రేక్డౌన్ మరియు టోయింగ్ పరిస్థితులలో తక్షణ సేవలను మరింత నిర్ధారిస్తుంది.

## పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు రావాలి: ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు



నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆ విధంగా ఫలితాలు ఉండాలని ఉప విద్యాశాఖ అధికారి బి.అప్పారావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని డిఎల్ పురం వేంపాడు ఉన్నత పాఠశాలలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన విద్యార్థుల సామర్థ్యం పైన పూర్తి స్థాయిలో మాట్లాడారు ప్రధానంగా పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు వారి సామర్థ్యాన్ని బట్టి ఏ విధంగా చదివించాలనేది వారికి ఆలోచన తెలియ జేయాలని సూచించారు.



అనంతరం ఎనిమిదో తరగతి మూడో తరగతి విద్యార్థుల స్థాయిని స్వయంగా పరిశీలించి విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వాతావరణం చూసి విద్యార్థులు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వేంపాడు ఉన్నత పాఠశాలలో తరగతులు ముగింపు అనంతరం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను స్వయంగా పరిశీలించారు. మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు కోరారు. ఆయనతోపాటు ఎంఈఓ నరేష్ ఉన్నారు.

## ఆలయం నిర్మాణానికి స్ఫూర్తిగా నిలిచిన దాతలు

గొలుగొండ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



సిహెచ్ నాగపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయానికి గ్రామానికి చెందిన దుంపలపూడి చందక చంద్ర లక్ష రూపాయలు విరాళాన్ని గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఆలయాలు నిర్మాణాల్లో దాతలు స్ఫూర్తి మరింత ఉత్సాహం ఇస్తుందని పదిమందికి నిదర్శనంగా గ్రామానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఇప్పటికే తుది చేరుకున్న ఆలయానికి మరింత ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలగాన రామారావు,బొప్పన ప్రసాద్, దుంపలపూడి సత్యనారాయణ అప్పన్న దివానం, జానపద వరహాలు తోపాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎలక్ట్రికల్ యూనియన్ రాష్ట్ర నాయకులు.!



నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర ఎలక్ట్రికల్ యూనియన్ రాష్ట్ర నాయకులు సోమవారం దర్శించుకున్నారు. వారికి జిల్లా నాయకులు కోల్నాటి సాయితోపాటు ఎస్.రాయవరం మండలానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు స్వాగతం పలికి పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు.

## విద్యార్థులచే విద్యా దీక్ష..



ఎలమంచిలి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

వసంత పంచమి సందర్భముగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంపపాలెం లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులచే విద్యా దీక్ష కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఏవీహెచ్ శాస్త్రి విద్యార్థులచే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించుటకు కష్టపడి చదువుతామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.సత్యనారాయణ, కె.ఆర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## పాఠశాలలోని టీవీని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



పట్టణంలోని తులసి నగర్లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని టీవీని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ భీమర శెట్టి రాము పట్టణ పోలీస్ స్టేషన్లోఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో శనివారం పాఠశాలకు యధావిధిగా అన్ని తరగతుల్లోని కిటికీలు తలుపులు మూసివేసి తాళం వేసి వెళ్లడం జరిగిందని సోమవారం పాఠశాల తలుపులు తెరిచి చూడగా తూర్పు దళలో ఉన్న తరగతి గదిలో ప్రభుత్వం అందించిన ఒనిడా స్మార్ట్ టీవీ రాళ్లతో పగలగొట్టడం జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## వైఎస్ఆర్ సిపి ఫీజు పోరు గోడ పత్రిక విడుదల..

### ఆందోళన జయప్రదం చేయండి :మాజీ ఎమ్మెల్యే కంబాల

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపచేయాలని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 5వ తేదీన జరిగే ఫీజు పోరు ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పిలుపునిచ్చారు. అన్ని మండల కేంద్రాల్లో ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ముందుగా ఫీజు పోరు ఆందోళన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు బొల్లి శెట్టి గోవింద, సీరం నరసింహమూర్తి, లోడగల చంద్రరావు, మధువర్మ, కర్రి సత్యనారాయణ, శ్రీను, ఎలమంచిలి తాతబాబు, లతోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం : పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ

డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



చట్టాలపై విద్యార్థులు అవగాహన చాలా అవసరమని చట్టాలపై తెలుసు కోవాలని పశు సంవర్ధక శాఖ వైద్య అధికారి రాజశ్రీ అన్నారు. మండల కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమశాఖ బాలికల పాఠశాలలో సోమ వారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత జంతువుల సంక్షేమ చట్టాలపై అవగాహన కల్పించారు. జంతువులపై కుతర్ల చట్టం 1960, జంతువు లకు అవసరమైన నొప్పి లేదా బాధలను నివారించడంపై ఈ చట్టం అమలు జరుగుతుందన్నారు. వన్యప్రాణుల రక్షణ చట్టం, అనిమల్ బర్త్ కంట్రోల్ చట్టం 1972 ఇండి యన్ ప్రినల్ కోడ్ 1860 జంతు విషయం నుంచి రక్షించే నిబంధనలు కలిగి ఉంటుందన్నారు. ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థులకు అవగాహన కలిగించారు. జంతువులను చంపితే అనేక సెక్షన్లు 428,429,503 ఉంటుందని ఆమె అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై సీసీ కెమెరాలు ఏర్పాటు ..!

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గంలోని హైవేపై అత్యాధునిక మైన సాంకేతిక పరిజ్ఞానంతో సీసీ కెమెరాలను స్థానిక పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్.రాయవరం మండలం ధర్మ వరం హైవే నుంచి పాయకరావుపేట పట్టణం వరకు ప్రధాన జంక్షన్లతో పాటు హైవే జంక్షన్లలోనూ, పోలీస్ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. సిఐలు జి.అప్పన్న, కె.కుమారస్వామి, ఎల్.రామకృష్ణ పర్యవేక్షణలో సోమవారం ఈ పనులను ప్రారంభించారు. హైవే మొత్తం సుమారు 100 కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సిఐలు తెలిపారు. వారితోపాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన జెసి డా.ఎం.జె. అభిషేక్ గౌడ



పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

ఐటిడిఏ పిఓగా పూర్తి అదనపు బాధ్యతలను జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ (2020ఐ ఎఎస్) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళుతున్న పి.ఓ. వి.అభిషేక్ ఉదయం పి.ఓ. బాధ్యతలు నుండి రిలీవ్ అయ్యారు. డా.అభిషేక్ గౌడ 2024 జూలై 22 నుండి జాయింట్ కలెక్టర్గా విధులు నిర్వహిస్తు న్నారు. నూతన పి.ఓ.గా బాధ్యతలు స్వీకరించిన డా.ఎం.జె.అభిషేక్ గౌడకు ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం.వేంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం. హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, డి.ఆర్.డి.ఏ. పి.డి.వి. మురళి, గురుకులం ప్రిన్సిపాల్ పి.ఎస్.ఎన్. మూర్తి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ జి.డేవిడ్ రాజు, ఎ.ఇ.దుర్గా ప్రసాద్ జేసారు. తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మానవతా దృక్పథులు.. కొయ్యూరు విలేకరులు..!

### బ్లడ్ క్యాన్సర్ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొయ్యూరు, జనవరి 3, ప్రభాతవార్త



బ్లడ్ క్యాన్సర్తో గత కొంతకాలంగా బాధపడి ఈ ఆదివారం మృతి చెందిన రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన బాలుడు గోకిరి శ్యాం ప్రకాష్ (14) కుటుంబానికి ఆర్థిక సాయం అందించి విలేఖరులు తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. డి.కనకరాజు (విశా లాంధ్ర), లవకుశ (అఖండ భూమి), జె.సత్యనారాయణ( వార్త), రమణమూర్తి( ఆంధ్రజ్యోతి), జె.సురేష్ రెడ్డి (పెన్ పవర్), కే.సత్యనారాయణ (ఈనాడు), పి.సత్యనారాయణ( ఆంధ్ర వాయిస్), బాబ్జి (సీఎం టీవీ) తమవంతుగా విరాళాలు ఇవ్వగా, రాజేంద్రపాలెం కులశేఖర్ వైన్ షాప్ యజమాని నడింపాలెం చిన్న రూ.1000లు, అలాగే డి.కనకరాజు, రమణమూర్తి కుటుంబీకులు కూడా మరికొంత ఆర్థిక సాయం చేయగా, మొత్తం రూ. 8వేలు సోమవారం స్థానిక గిరిజన సంఘ నేత నర్సి పాపారావు చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

## మార్చి 8 వరకు మీకోసం రద్దు : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి3, ప్రభాతవార్త

శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గం, మరియు తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్ర నియోజక వర్గానికి సంబంధించి శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో జనవరి 29వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి సోమ, బుధ, శుక్రవారం లలో రంపచోడవరం, చింతూరు, పాడేరు ఐటీడీఏలు, జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికను మార్చి 8వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదుదారులు ఎవరు ఫిర్యాదులు, విజ్ఞప్తులు అందించడానికి రావద్దని కలెక్టర్ సూచించారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిని గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

మన్యం జిల్లా కేంద్రం పార్వతీపురంలో కూటమి అభ్యర్థుల సమావేశం స్థానిక ఎమ్మెల్యే విజయచంద్ర అధ్యక్షతన పార్వతీపురం నియోజకవర్గం కురుపాం సాలూరు పాలకొండ నియోజకవర్గాల కూటమి నాయ కులతో సమావేశం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి రాష్ట్ర మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గోనారు ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఏర్పడిందని గత ఎన్నికల్లో వైసీపీని గుణపాఠం చెప్పడానికి అన్ని వర్గాల ప్రజలు అందరూ ఏకమై వైసీపీని ఓడించామని గత వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగులకు రైతులకు విద్యార్థులకు కార్మికులకు గత వైసిపి అన్యాయం చేసిందని అభివృద్ధి సంక్షేమం అందించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ద్వారానే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు నిరుద్యోగులకు 20 లక్షల ఉపాధి అవకాశాల కోసం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దావోస్ నుండి కంపెనీలు తరలి వస్తున్నాయని రాష్ట్ర రాజధాని అభివృద్ధి చెందాలన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలన్నా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రానున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ దిశగా ఓటరుగా ఉన్న ఉపాధ్యాయులతో ప్రతి ఒక్కరూ కలిసి కూటమి అభ్యర్థిత్వాన్ని గెలుపుకు ప్రతి ఒక్కరి కృషి ఉండాలని రాష్ట్ర జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో పాటు కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

పాడేరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త



శ్రీ సరస్వతీ మాత జన్మ నక్షత్రమైన వసంత పంచమి పురస్కరించుకొని పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వేదమంత్రోచ్చారణ సర స్వతి ఆశీర్వచన కార్యక్రమంతో యాజ మాన్యం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆధ్యాత్మిక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, కుర్తాడ రామారావు, కుడుముల వెంకటరమణ, పాఠశాల ప్రిన్సిపల్ ఐ.రాజేష్, మూర్తి, విద్యార్థులు తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొన్నారు. శ్రీ సరస్వతీ మాత కరుణాకటాక్షాలు, ఆశీర్వచనం ఉండి చిన్నారుల అక్షరా భ్యాసం పునాది అయి మంచి విద్యావంతులుగా, సకల విషయాల్లో చిన్నారులు రాణించాలని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, సరస్వతి దేవుని ప్రార్థిస్తూ శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా చిన్నారులకు వారి తల్లిదండ్రులకు వారి కుటుంబాలకు ఉండాలని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పేర్కొన్నారు.

## పరీక్షలు దగ్గర పడుతున్నాయి.. పరీక్షలు రాసినా పాస్ కాలేను..

### నన్ను క్షమించండి.. నా మరణానికి ఎవరూ కారణం కాదు..



చింతపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

పరీక్షలు రాసిన పాస్ కాలేనని తీవ్ర ఆందోళనతో పరీక్షలు దగ్గర పడుతున్నాయి పరీక్షలు రాసిన పాస్ కాలేను నన్ను క్షమించండి.. అని లేఖరాసి ఓ ఇంటర్మీడియట్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం గూడెంకొత్తవీధి మండలం లక్కవరపుపేట గ్రామ పంచాయతీకి చెందిన సుర్ల విశ్వతేజ్(17) చింతపల్లి గిరిజన సంక్షేమశాఖ గురుకుల జూనియర్ కళాశాలలో హెచ్ఎస్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు గృహానికి వెళ్లిన విద్యార్థి కళాశాల తిరిగి ప్రారంభం నుంచి నేటి వరకు కళాశాలకు హాజరుకాలేదు. వారం రోజులుగా స్వగృహం, కళాశాలకు వెళ్లకుండ గా స్నేహితులు, బంధువులు ఇళ్లల్లో ఉంటున్నాడు. ఓవైపు కళాశాలకు వెళ్లకపోవడం, ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గరప డుతుండడంతో ఆందోళన చెందిన విద్యార్థి ఓ లేఖనురాసి చింతపల్లి వైటీసీ భవనం వెనుక క్రొత్తగా నిర్మిస్తున్న గృహం వద్ద సోమవారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 'అమ్మా..నాన్న నన్ను క్షమించండీ, చెల్లిని జాగ్రత్తగా చూసుకోండి, నా మరణానికి ఎవరు కారణం కాదు. కళాశాలకు హాజరుకాకపోవడం వల్ల పరీక్షలు రాసినా పాస్ కాలేను. నా ముఖాన్ని మీకు చూపించలేకపోతున్నాను' అనిలేఖలో రాసి తన జేబులో పెట్టుకు న్నాడు. స్థానికులు ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యుల సమక్షంలో పంచనామ, పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈఘటనపై ఆత్మహత్యాగ కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు సీఐ తెలిపారు. కాగా అందొచ్చిన కొడుకు తల్లి పేరు ఏం పేరు ఆత్మహత్య చే సుకోవడంపై తండ్రి లక్ష్మణరావు, తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా వి.ఆర్.పురం మండల వాసి



వి.ఆర్.పురం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

మండలంలోని అడవివెంకన్నగూడెం గ్రామానికి చెందిన బొప్పిన.కిరణ్ కుమార్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. నెల్లూరు నగరంలో ఈ నెల 1,2,3 తేదీలు మూడు రోజుల పాటు సిపిఎం 27.వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా 49.మందిని ఎన్నుకోగా, వారిలో కిరణ్ కుమార్ ఒకరు. కిరణ్ కుమార్ ప్రస్తుతం సిపిఎం అల్లూరి సీతారామరాజు (రంపచోడవరం) జిల్లా కార్యాదర్శిగా పనిచేస్తున్నారు. ఈయన రాష్ట్ర కమిటీకి రెండవసారి ఎన్నికవ్వటం పట్ల సోమవారం పలువురు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎంపిపి కారం.లక్ష్మి, జడ్.పి.టి.సి వాళ్ళ.రంగారెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, మండల నాయకులు పంకు.సత్తిబాబు, వడ్లాది.రమేష్, కమ్మచిచ్చు సత్తిబాబు, గుండిపుడి లక్ష్మణ్ రావు, కారం సుందరామయ్య, వైసిపి నాయకులు ముత్యాల శ్రీను ఉన్నారు.

## పార్టీకి గోపాల్ సేవలు మరువలేనివి

### కుటుంబీకులకు పరామర్శిస్తూ కన్నీటి పర్యంతమైన అరుకు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



అరుకు నియోజకవర్గం అరుకు వేలి మండలం మాదల గ్రామ వాసి వైసిపి పార్టీ మండల కార్యదర్శి సీనియర్ నాయకుడు. శెట్టి గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయము విధితమే ఆ సమయంలో ఇతర దేశం అమెరికాలో ఉన్న అరుకు మాజీ ఎమ్మెల్యే స్వదేశీ గమనం అనంతరం నేడు హుటా హుటిన గోపాల్ స్వాగ్రామమైన మాదల గ్రామానికి వైసీపీ నాయకులు ప్రజాప్రతినిధులతో పాటు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు పరామర్శ సమయంలో కుటుంబ సభ్యులందరూ బోరున విలపించడంతో ప్రజానేత కన్నీటి పర్యంతం అయ్యారు.ఇలాంటి నాయకుడిని పోగొట్టుకోవడం దురదృష్టకరమని మచ్చలేని నాయకుడని పార్టీకి ఆయన సేవలు మరువలేనివని గుర్తు చేసుకుంటూ దుఃఖసాగరమయ్యారు. కొంత ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని పార్టీ ముఖ్య నేత మరణం వైసీపీ అధినేత జగనన్నకి చేరవేసి పార్టీ సహాయ నిధి కుటుంబానికి అందే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపిన ప్రజా సేవకుడు మన అరుకు మాజీ శాసనసభ్యులు. చెట్టి ఫాల్గుణ మాజీ ఎమ్మెల్యేతో పాటుగా కన్నీటి పర్యంతమైన వైసీపీ నాయకులు తదితరులు ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సర్పంచ్ గ్రామపంచాయతీ నాయకులు పెద్దలు వైసిపి పార్టీ ముఖ్య నాయకులు పి అశోక్ కుమార్, శెట్టి అప్పాలు, చిరంజీవి, సోషల్ మీడియా కన్వీనర్ రంజిత్ కుమార్, ప్రజా ప్రతినిధులు అనేకమంది పాల్గొని పరామర్శించారు.

## 12న రాష్ట్రవ్యాప్త మన్యం బంద్కు జేఏసి పిలుపు

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:



స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 12న రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ కు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ( జెఎసి) పిలుపు నిస్తున్నట్టు అల్లూరి జిల్లా కన్వీనర్ రామారావు దొర వెల్లడించారు. సోమ వారం పాడేరు గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో జెఎసి ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర మాట్లాడుతూ విశాఖపట్నం నోవాటేల్ హోటల్లో టూరిజం ప్రాపరిశ్రామికవేత్తల సమావేశంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏజెన్సీ భూముల రక్షణకు ఉద్దేశించిన 1/70 భూ బాదలయింపు నిషేధ చట్టన్ని సవరణ చేయాలని కలెక్టర్లకు సూచించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈనెల 12వ "రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్కు పిలుపు నిస్తున్నామన్నారు.అయ్యన్న ఆదివాసులకు క్షమాపణలు చెప్పాలని జెఎసి డిమాండ్ చేస్తుందన్నారు. అరుకులో నిర్వహించిన చలి ఉత్సవాలు వలన ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయల పరిరక్షణకు గాని, మౌలిక సదుపాయాల కల్పనకు ఏ చర్యలు తీసుకున్నారో లెక్కలు చెప్పాలని అయన డిమాండ్ చేసారు. ఉత్సవాల ముసుగులో కొట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేసి బాధ్యతగల ఐ.ఎ.యస్ అధికారులు సైతం స్టేజీల మీద మైమరిచి చిందులు వేయటం వలన ఆదివాసీలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఆంధ్ర - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల పట్ల వివక్షతతో కోర్టులో బలమైన వాదనలు వినిపించపోవడం వలన జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ నియమాలననుసరించి "షెడ్యూల్ ప్రాంతాల ఉద్యోగ నియామకల చట్టం" చేసే అవకాశాలు ఉన్న పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి రాష్ట్ర కమిటి పిలుపును అందుకుని అన్ని జిల్లా శాఖలు భాధ్యత తీసుకుని ఈ నెల 12 తరికిన జరిగే "రాష్ట్రవ్యాప్త ఏజేన్సీ బంద్" కు అడివాసీలందరూ స్వచ్ఛందంగా రోడ్లమిదకు వచ్చి విజయవంతం చేయాలనీ జెఎసి కోరిందన్నారు.కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు శతక బుల్లి బాబు,బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సుర్లా అప్పారావు, ఆదివాసి జేఏసీ జిల్లా నాయకులు కావేర్లమన్మధరావు, తామర సురేష్ బాబు, ఆదివాసి జేఏసీ పాడేరు మండల నాయకులు లంకెల విశ్వేశ్వరరావు జేఏసీ మండల నాయకులు బోయిని నాగరాజు ఉప్పెడిపుట్టు పెసా గ్రామసభ ఉపాధ్యక్షులు వంతల కృష్ణారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీజర్సింగి కృష్ణారావు అల్లూరి జిల్లా ప్రచార కార్యదర్శి బి.ఎస్.పిలు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పీజు పోరు కార్యక్రమం విజయవంతం చెయ్యండి

హుకుంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చెయ్యాలని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పీజు పోరు కార్యక్రమని విజయవంతం చేయాలని అల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమిడవెంకట పూర్ణిమ కోరారు. ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 5వ తేదీ బుధవారం నిర్వహించే కార్యక్రమం విజయవంతం చేయాల న్నారు .వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు, విద్యార్థి తల్లితండ్రులు అందరూ హాజరు కావాలన్నారు.

## ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్లో హెడ్ కానిస్టేబుల్ కుమారునికి రజత పథకం


హుకుంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండల కేంద్రం పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న జివివి సత్యనారాయణ కుమారుడు హర్షవర్ధన్ కు ఆయన తండ్రి ఇరువురకు ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. విశాఖ పోర్టు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదోవ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025లో అండర్ 14 కేటగిరీలో బూటన్ తో తలపడి మూడవ స్థానంలో రజత పతకం కైవసం చేసుకున్నాడు. ఈ బహుమతి ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతుల మీదగా బహుమతి అందుకున్నాడు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ అందరూ తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో చదువుపై శ్రద్ధ పెట్టాలి అంటూ చెబుతుంటారు కానీ నా యొక్క తల్లిదండ్రులు మనకు చదువుతోపాటు మనలో ఏదో ఒక కళా ఉండాలి చదువుతోపాటు ఏదో ఒక రంగంలో రాణించాలని నన్ను ఈ రంగం వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించడమే కాకుండా నాలో ఉన్న ప్రతిభను గుర్తించిన నా తల్లిదండ్రులకు జీవితాంతం రుణపడి ఉంటా నన్నారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు గెలిచేందుకు అహర్నిశలు శ్రమించి నా తల్లితండ్రులు, కుటుంబ సహకారంతో మరిన్ని పథకాలు సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉషోదయలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస

చోడవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



శ్రీ పంచమి సందర్భంగా జెర్రిపోతుల రమణాజి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చోడవరం ఉషోదయ పబ్లిక్ స్కూల్లో సోమవారం సామూహిక ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం సుమారు 250 మంది చిన్నారులు ఈ కార్యక్రమంలో అక్షరాభ్యాసం చేసుకున్నారు. సుమారుగా చోడవరం చుట్టుప్రక్కల 20 గ్రామాల నుండి చిన్నారులు, తల్లిదండ్రులు 500 మంది రెండు విడతలుగా ఈ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యా సంస్థ చైర్మన్ జె.రమనాజీ, కరస్పాండెంట్ కృష్ణకుమారి, ప్రిన్సిపల్ పి శ్రీనివాస్, డీన్ ఎస్ వెంకట వాసు, ఉషోదయ పబ్లిక్ స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమణ జి మాట్లాడుతూ చిన్నారులందరికీ ఆ సరస్వతీ మాత కృపాకటాక్షాలు ఉండాలని, వారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.

## అన్ని మహిళా సంఘాలు ఏ గ్రేడ్‌కు చేరాలి.. ఏ.పి.డి దేగలయ్య

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలో అన్ని మహిళా సంఘాలు ఏ గ్రేడ్ స్థాయికి చేరడానికి వి.ఓ.ఏలు కృషి చేయాలని ఏ.పి. డి. దేగలయ్య అన్నారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన ప్రగతి పై సమావేశం జరిగింది. ఏ పి. డి మాట్లాడుతూ శ్రీ నిధి రుణాల బకాయిలు మార్చి నెలాఖరుకు పూర్తి కావాలన్నారు. వి.ఓఏ సంఘాలు అభివృద్ధికి అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ.పి. డి.దేగలయ్య, ఏ.పి.యం రామాంజనేయులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, కార్యదర్శి సాగిన దేవి, క్లస్టర్ శ్రీ నిధి మేనేజర్ నానాజీ, సి. సి.లు.ఎం.సుధాకర్, సి.హెచ్.వి.వి. సత్యనారాయణ, వి.కల్యాణ చక్రవర్తి, కె.లక్ష్మీ నారాయణ,ఎల్. లింగమ్మ, ఎల్. రామకృష్ణ, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో చదువు రాని నిరక్షరాశులయిన మహిళలకు అక్షరాలు నేర్పే కార్యక్రమాన్ని ఎంపిక చేయబడిన డ్వాక్రా మహిళలు జయప్రదం చేయాలని ఎండిఓ దెందు కూరు సీతారామరాజు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి సోమవారం జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ప్రతి ఒక్క మహిళ చదువు నేర్చుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆ ఉపయోగాలు కొద్దిగా తెలుసుకోవాలని అందులో భాగంగా సైబర్ నేరాలకు



గురి కాకుండా ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామాల్లో సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు అవకాశం ఉన్న కమ్యూనిటీ హాలు అంగన్వాడి కేంద్రాల వద్ద ఈ చదువు నేర్పే కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతి పంచాయతీకి 10 నుండి 20 మంది నిరక్షరాస్యలకు నేర్పించాలని కోరారు. మంగళవారం నుంచి అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభం అవ్వాలని ఎంఈఓ నరేష్, వెలుగు ఎపిఎం శ్రీనివాస్ సూచించారు. అనంతరం సంబంధిత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది రాజు తదితరులు ఉన్నారు.

## ట్రావెల్ బస్సు ఢీ: మహిళ మృతి.!

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం ఒక ట్రావెల్ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఒక మహిళ మృతి చెందింది సిఐ కె. కుమారస్వామి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి..! మండలం లోని ఉపమాక శివారు సారిపల్లి వాణి పాలెం గ్రామానికి చెందిన ఎలమంచిలి నూకాలమ్మ(50) సారిపల్లివాణిపాలెం జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా విశాఖపట్నం నుంచి తుని వైపు వస్తున్న ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడ మృతి చెందిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఏఎన్ఎంను సత్కరించిన గ్రామస్తులు..!

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



గ్రామానికి 25 సంవత్సరాలు సేవలందించి బదిలీపై వెళ్తున్న ఏఎన్ఎం ఎల్ వెంకటలక్ష్మి గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన ఏఎన్ఎం వెంకటలక్ష్మి 25 సంవత్సరాల పాటు గ్రామానికి సేవలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో జడ్పిటిసి గోసలకాసులమ్మ మాట్లాడుతూ 25 సంవత్సరాలు గ్రామంలో ఈరోజు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రజలకు కూడా ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా గౌరవ్రప్రదంగా ఉత్తమ సేవలు అందించి బదిలీపై వెళ్లడం బాధాకరమైన విషయమని అన్నారు. వెంకటలక్ష్మి లాంటి వ్యక్తి గ్రామంలో ఇన్నాళ్లు పనిచేయడం మా గ్రామస్తుల అదృష్టమని అన్నారు మత్స్యకార సొసైటీ నాయకులు పిక్కి కోదండ రావు మాట్లాడుతూ ఆమె అందించిన సేవలకు గ్రామం ఏమి ఇచ్చిన రుణం తీర్చుకోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు పిక్కి గంగరాజు, రాంబాబు, తాతీలు, స్వామి తోపాటు ఉన్నారు.

## భీమవరం పరిశీలకులుగా బుద్ధ

అనకాపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త




తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రులు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ పోటీ చేస్తున్నందున వారి విజయానికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం పరిశీలకులుగా భీమవరం నియోజకవర్గానికి మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు నియమితుల య్యారు. తన బృందంతో ఈరోజు భీమవరంలో నియోజకవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతామాలక్ష్మి, జిల్లా అధ్యక్షులు రామరాజు పాల్గొన్నారు. సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ మన అభ్యర్థి రాజశేఖర్ విజయానికి సమిష్టి నిర్ణయంతో సమిష్టి కృషితో కూటమి పార్టీలు ఐక్యతతో అభ్యర్థి విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు రాజశేఖర్‌ను గెలిపించి కానుకగా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

## మూడు రోజులుగా గెడ్డలో నిర్విరామంగా గాలింపు చేపడుతున్న ఓడి ఆర్ఎఫ్ బృందం.. అయినా లభ్యం కానీ విద్యార్థుల ఆచూకీ

### సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబీకులను ఓదార్చిన ఒడిస్సా రాష్ట్రం పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కదం

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



సెల్ఫీలు రీల్స్ మోజులో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుని మత్స్య గడ్డలో నాటు పడవ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు విద్యార్థుల ఆచూకీ మూడు రోజులు గడుస్తున్నప్పటికీ లభ్యం కాకపోవడంతో వారి కుటుంబీకులు సంఘటన స్థలంలో ఉంటూ రోధనలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న జోలా పుట్టు ప్రధాన జలాశయం లో శనివారం సాయంత్రం గల్లంతైన ఇద్దరు విద్యార్థుల ఆచూకీ మూడు రోజులు గడుస్తున్న నేటికీ లభ్యం కాలేదు. కోరాపుట్ ఓడిఏఆర్ఎఫ్ బృందాల గాలింపు చర్యలు మూడు రోజులుగా నిర్విరామంగా కొనసాగుతూనే ఉన్నాయి. జోలాపుట్టు జలాశయం నీటినిల్వలు పూర్తిస్థాయిలో ఉండడంతో పాటు మత్స్య గడ్డ అడుగు భాగంలో పెద్దపెద్ద బండరాళ్లతో పాటు లోతు అధికంగా ఉండటంతో ఓడిఆర్ఎఫ్ బృందాలు లోపలికి వెళ్లి వెతికేందుకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. దీంతోపాటు నీటి అడుగు భాగంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలు చేపట్టే బృందాలకు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. ఇదిలా ఉండగా నాటు పడవ మునిగిన ప్రదేశంలో గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో నాటు పడవను గాలింపు బృందాలు గుర్తించి పడవను అతి కష్టం మీద ఒడ్డుకు తీసుకువచ్చారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లభించకపోవడంతో విద్యార్థుల ఆచూకీ లభించకపోవడంతో గాలింపు చర్యలను నిలిపివేశారు. సంఘటన విషయాన్ని తెలుసుకున్న ఒడిస్సా రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ పొట్టంగి నియోజకవర్గం ఎమ్మెల్యే రామచంద్ర కదం సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాలింపు చర్యలపై పురోగతిని ఓడిఆర్ఎఫ్ బృందాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒడిస్సా రాష్ట్రం నందపూర్ ఎస్ డి పివో సంబిత్ మజ్జి సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పర్యవేక్షించారు. నాటు పడవ బోల్తా పడిన ఘటనలో ప్రాణాలతో బయటపడ్డ మరో విద్యార్థి కిముడు గౌతమ్‌ను సంఘటనా స్థలానికి పిలిపించి సంఘటన జరిగిన తీరును ఆ విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగిన సమయంలో తోటి స్నేహితులను కాపాడేందుకు సతవిధాల ప్రయత్నం చేశానని అయినప్పటికీ ఒకరి తర్వాత ఒకరు నీటిలో పూర్తిగా మునిగిపోవడంతో చేసేదిలేక తాను ఒక్కడినే బయటకు వచ్చానని ఆ విద్యార్థి కన్నీటి పర్యంతమవుతూ సంఘటన వివరాలను ఎస్డిపిఓకు వివరించాడు. శనివారం సంఘటన జరిగిన సమయం నుండి నేటి వరకు ముంచంగిపుట్టు తాసిల్దార్ నర్సమ్మ జోలపుట్టు వీఆర్ఏ సుభద్ర రెవెన్యూ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ ఒడిస్సా అధికారులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. లమతా పుట్టు తహసిల్దార్ ప్రగతి జ్యోతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్లు గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సంఘటనలో గల్లంతైన విద్యార్థులు శివ వంతల్, అమిత్ వంతల్ కుటుంబ సభ్యులు జలాశయం ఒడ్డున ఓడిఆర్ఎఫ్ బృందాలు బయటకు తీసిన నాటు పడవను చూసి రోధించడం అందరినీ కలచివేస్తోంది. చీకటి పడటంతో గాలింపు చర్యలను నిలిపివేశారు తిరిగి మంగళవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టి ఎలాగైనా విద్యార్థుల ఆచూకీని కనుకుంటామని ఓడిఆర్ఎఫ్ బృందాలు చెబుతున్నాయి.

## మహిళ హత్య కేసులో ముద్దాయి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

### అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా

చోడవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



సుమారు మూడు వారాల క్రితం చోడవరం మండలంలో జరిగిన ఒక మహిళ హత్య కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కి తరలించారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చోడవరం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జనవరి 9వ తేదీన చోడవరం మండలం లక్కవరం గ్రామానికి చెందిన బొబ్బల రెడ్డి నరసింహమూర్తి భార్య నరసమ్మ అదే గ్రామానికి చెందిన గోపాలయ్య పొలంలోకి మేకలు మేతకై కత్తి పట్టుకుని వెళ్లింది. అయితే చీకటి పడిన భార్య ఇంటికి రాకపోవడంతో భర్త ఆమె వెళ్లిన ప్రాంతానికి వెళ్లి వెతకగా ఆమె స్పృహ కోల్పోయి బండారు లక్ష్మమ్మ పొలంలో కనిపించింది. ఆ మెడలో గల మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడు కూడా కనిపించలేదు. ఆమె శరీరంపై రక్తస్రావం గుర్తించిన భర్త భార్య మృతి చెందినట్లు నిర్ధారించుకుని ఆ రాత్రి 9 గంటలకు చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విస్తృత దర్యాప్తును ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హత్య జరిగిన చుట్టుపక్కల ప్రాంతాలను విచారించి సిసి టీవీ ఫుటేజ్ లను పరిశీలించి, అనేకమంది సాక్ష్యాన్ని విచారించి ముఖ్యమైన సమాచారాన్ని సేకరించినట్లు చెప్పారు. సిసిటిఎన్ఎస్ ఉపయోగించి నిందితుడి గత నేరాలను ధృవీకరించి, కాల్ డేటా రికార్డులను సేకరించి మెసేజ్లు, కాల్ లాక్స్, బ్యాంక్ స్టేట్మెంట్ల ద్వారా కీలక సమాచారం సేకరించమన్నారు. నిందితుడు హత్య చేసిన తర్వాత బంగారం వస్తువులను విజయనగరం జిల్లా కొత్తవలస ముత్తూట్ ఫైనాన్స్లో 1,85 వేల రూపాయలకు తాకట్టు పెట్టినట్టు గుర్తించమన్నారు. బ్యాంకు లావాదేవీలు పరిశీలించి, ఏటీఎం రిసీట్లు, అండర్ ట్రాన్స్ఫర్లు ట్రాక్ చేసి, నిందితుడే ఆర్థిక లావా దేవిలను అనుసరించడం జరిగిందన్నారు. అలాగే నిందితుడే కదలికలపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి మధ్యప్రదేశ్, ఒడిస్సా, చతిస్గడ్ రాష్ట్రంలో అతడు కదలికలు గుర్తించమన్నారు. సి డి ఆర్ డేటా లో ఉన్న బి పార్ట్ నెంబర్లను ఉపయోగించి ప్రత్యేక వాట్సాప్ గ్రూపు ఏర్పాటుచేసి మిగిలిన నిందితుల వివరాలు సేకరించమన్నారు. జిల్లా జైలు అధికారుల నుంచి అతడి పై ఉన్న పాత కేసులు, నిందితుడే అత్యంత సన్నిహితుల సమాచారం సహకరించామన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల మూడో తేదీన చోడవరం మండలం గజపతినగరం వద్ద నిందితుడు విజయనగరం జిల్లా కు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని నుంచి హత్యకు ఉపయోగించిన ఆయుధం, మృతురాలు బంగారాభరణాలు, నిందితుడు హత్య సమయంలో ధరించిన దుస్తులు, కేసుకు సంబంధించిన ముఖ్యఆదారాలు స్వాధీన పరుచుకుని సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు చేదించడంలో చోడవరం పోలీసులు చేసిన కృషిని ఎస్పీ అభినందించారు. అలాగే వారు తీసుకున్న నిఘా పద్ధతులు, సాంకేతిక ఆధారాలతో నిందితుని అరెస్ట్ చేయడం ఆ కుటుంబానికి న్యాయం జరగడానికి వీలు కలిగిందన్నారు. ఈ కేసులో ఐటీ కోర్ జట్టు, అనకాపల్లి ఎస్పీ, అదనపు ఎస్పీ(క్రైమ్స్) అలాగే సబ్ డివిజనల్ డీఎస్పీ ప్రత్యేక పర్యవేక్షణ అభినందనీయం. ఈ కేసు పురభివృద్ధి సాధించడంలో అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేక పర్యవేక్షణలో క్రైమ్స్ అదనపు ఎస్పీ ఎల్ మోహన్ రావు, అనకాపల్లి డిఎస్పి శ్రావణి, చోడవరం సీఐ పి అప్పలరాజు వారి సిబ్బంది కృషితో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. ముఖ్యంగా చోడవరం పోలీస్ సిబ్బందిని సిఐను ఎస్పీ అభినందించారు.

## ఉత్సవ గోడపత్రిక విడుదల

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలోని రేబాక గ్రామంలో కొత్తగా నిర్మించిన గూడుపమ్మతల్లి ఆలయం (క్షేత్రం) ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి రేబాకలో కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు, సర్పంచ్ సాధిరెడ్డి శ్రీను, గ్రామ పెద్దలు అమ్మవారి ఆలయ ప్రతిష్ట కరప స్తోత్రాలు ఆవిష్కరించి, గ్రామస్తులకు పంపిణీ చేశారు. శ్రీహరిరాజు మాట్లాడుతూ శక్తి పీఠంగా గూడుపమ్మతల్లి ఆలయాన్ని దాతల సహకారంతో పునర్నిర్మించా మని చెప్పారు. 7వ తేదీన ఆలయ ప్రారంభోత్సవం, అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట జరుగుతుందని చెప్పారు.

## జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా పెరిగిన కాఫీ ధరలు



### జిసిసి చింతపల్లి డివిజనల్ మేనేజర్ పి దేవరాజు

చింతపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

గిరిజన సహకార సంస్థ కాఫీ ధరలను పెంచిందని డివిజనల్ మేనేజర్ పి. దేవరాజు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జాతీయ మార్కెట్ ధరలు ఆధారంగా గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారి కాఫీ ధరలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఆదివాసీ రైతులకు అంతర్జాతీయ ధరలు అందించాలనే లక్ష్యంతో జీసీసీ కాఫీకి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నదన్నారు. గిరిజన సహకార సంస్థ మార్కెట్ ప్రారంభంలో ప్రకటించిన ధరలు కంటే జాతీయ మార్కెట్లో పెరిగిన ధరలు ఆధారంగా రెండు సార్లు జీసీసీ కొనుగోలు ధరలు పెంచడం జరిగిందన్నారు. మూడో సారిగా అరబిక చెర్రీ కిలో రూ.200 నుంచి రూ.230, రొబస్టా చెర్రీ రూ.130 నుంచి రూ.160గా పెంచడం జరిగిందన్నారు. పార్చిమెంట్ కిలో రూ.350 ధరకు కొనుగోలు చే స్తున్నామన్నారు. ఇప్పటికే జీసీసీ పాత ధర చొప్పున కాఫీ గింజలు విక్రయించిన రైతులకు కూడా పెంచిన ధరలు వర్తిస్తాయని, అదనపు ధరను రైతులకు రెండు, మూడు రోజుల్లో రైతులకు అందజేస్తామన్నారు. జీసీసీ ధరలు పెంచడంతో రైతులు కాఫీ గింజలను సంస్థకు విక్రయించి అధిక ధర పొందాలన్నారు. రైతులు దళారీలను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. రైతుల వద్దకు జీసీసీ ఉద్యోగులు వచ్చి కాఫీ గింజలు నేరుగా కొనుగోలు చేస్తారన్నారు. రైతులు జీసీసీ మార్కెటింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు కాఫీ దరలు. మార్కెటింగ్ కోసం 8633323525, 7013070990 నంబరకు కాల్ చేసి పూర్తి సమాచారాన్ని పొందవచ్చును అన్నారు.

## మూగబోయిన బిఎస్ఎన్ఎల్ సేవలు - మోగడం లేదు చరవాణిలు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలో సిరిబల గ్రామంలో గత 20 రోజుల నుండి బిఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోవడంతో ఆ ప్రాంతీయులకు ఇబ్బందులు తప్పడం లేదు.అత్యవసర సమయంలో ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న కుటుంబాలకు చరవాణిలా ద్వారా సమాచారం చేరవేయడానికి పదుల కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.తరచూ సాంకేతిక సమస్యతో సిగ్నల్ సమస్యలు తలెత్తుతున్నాయని అనారోగ్య సమస్యలు సంభవిస్తే అంబులెన్స్‌కు సమాచారం అందించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత బిఎస్ఎన్ఎల్ శాఖ అధికారులు స్పందించి సాంకేతిక సమస్యను పరిష్కరించి సిగ్నల్స్ పునరుద్ధరించాలని కోరుతున్నారు.

## హై వే రోడ్డులో వాటర్ ట్యాంకర్ బోల్తా -క్లీనర్ మృతి

కొయ్యూరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త



హై వే రోడ్డు నిర్మాణంలో భాగంగా వాటర్ ట్యాంకర్ బోల్తా పడిన దుర్ఘటనలో ట్యాంకర్ క్లీనర్ అక్కడక్కడే మృతి చెందిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కాకరపాడు నుంచి చింతపల్లి వెళ్ళే హైవే రోడ్డు నిర్మాణం చేపడుతున్న నేపథ్యం లో సోమవారం సాయంత్రం కాట్రగెడ్డ సమీపంలో జరుగు తున్న రోడ్డుకు వాటర్ ట్యాంక్ ద్వారా నీటితో రోడ్డు పను లను తడిపిస్తుండగా వాటర్ ట్యాంక్ బోల్తా పడింది. దీంతో ట్యాంకర్ ఒక పక్కగా ఒరిగిపోవటంతో ట్యాంకర్‌లో ఉన్న క్లీనర్ ఆ ట్యాంకర్ కింద పడి అక్కడక్కడే మృతి చెందాడు. మృతుడు ఎం. మాకవరం నకు చెందిన గలివెరి నాగరాజు అలియాస్ చిన్నగా తెలిపారు. మృతుడు నాగరాజు కు భారతితో వివాహం అయి రెండేళ్లు అయ్యింది. ప్రమాదవ శత్తూ చోటు చేసుకున్న ఈ దుర్గటనపై హై వే అధికార్లు. విచారం వ్యక్తం చేయగా నాగరాజు మృతి చెం దాడన్న వార్త ఆయన కుటుంబానికి తెలియటంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి వుంది. జరిగిన సమాచారం పోలీసులు తెలియజేసైనట్టు బంధువు లు తెలిపారు.

## చెత్త సంపద కేంద్రాలు వినియోగం పై దృష్టి సారించాలి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



చెత్తసంపద కేంద్రాలు వినియోగంలోకి వచ్చేందుకు పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్ని పంచాయితీల కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమీక్సించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. వచ్చే నెల ఎనిమిదో తేదీ వరకూ కోడ్ అమలులో ఉన్న రీత్యా గ్రీవెన్స్ జరుగదన్నారు. ఆధార్ లేని చిన్నపిల్లలకు మొబైల్ ఆధార్ కేంద్రాల్లో నమోదు చేయించాలన్నారు. సర్వేలో లేనివారిని చేర్పించి వేగవంతంగా సర్వే పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఇఓపిఆర్డీ కోటేశ్వరరావు, కార్యదర్శులు శ్రీనివాస్, వంశీ, కిషోర్, నాగూర్ వల్లీ, యం. శ్రీనివాస్, శిరీష, కోనేటి రాంబాబు, సుమ్మర్ల రాంబాబు, కొచ్చా రాంబాబు పాల్గొన్నారు.

## చిన్నారులకు పలక పెన్సిల్స్ నోట్ పుస్తకాలు చాక్లెట్స్ పంపిణీ

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



వసంత పంచమి వేడుకల్లో భాగంగా శ్రీ అక్షర ఉన్నత పాఠశాలలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు పలక పెన్సిల్స్ నోట్ పుస్తకాలు చాక్లెట్స్ పంపిణీ చేస్తున్న పాడేరు వనిత క్లబ్ ( వాసవి క్లబ్ ) విభాగం మహిళలు అధ్యక్షులు డి ప్రసన్న సెక్రెటరీ వి.సత్య గౌరీ, ట్రెజరస్ ఉప్పల వైదేహి, రమ్యశ్రీ వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గాది శ్రీనివాసులు గెలిపిద్దాం..

చింతపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ అభ్యర్థి గాదే శ్రీనివాసుల నాయుడుని ఉపాధ్యాయులు గెలిపించాలని పీఆర్టీయూ ఉమ్మడి జిల్లాల కన్వినర్ డి. గోపీనాథ్ అన్నారు. సోమవారం మండలంలోని గిరిజన సంక్షేమశాఖ బాలికలు, బాలూర ఆశ్రమపా ఠశాలలను సందర్శించిన ఆయన ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా పీఆర్టీయూ ఉమ్మడి జిల్లాల కన్వినర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, అభివృద్ధికి గాదే శ్రీనివాసులు నాయుడు ప్రత్యేక కృషి చేశారన్నారు. ఆయన కృషి ఫలితంగానే సీఆర్టీల రెగ్యులైజేషన్ చేశారన్నారు. భవిష్యత్ లో ఉపాధ్యాయుల పదో న్నతులు, సీఆర్టీల క్రమబద్ధీకరణ ఇతర సమస్యలు పరిష్కరించుకోవాలంటే ఆయన విజయం సాధించాల న్నారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ అభ్యర్థి గాదే శ్రీనివాస్తులనాయుడుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యూవీగిరి, రాష్ట్ర కార్యదర్శి కిట్లంగి ప్రసాద్, పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సెలర్ కొర్రు మత్స్యలింగం, మండలాధ్యక్షుడు సంజీవరావు, నాయకులు చిట్టిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సి.పి.యం రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులుగా రామారావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త




సి.పి.యం రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులుగా లోతా రామారావు ఎన్నికయ్యారు. నెల్లూరు పట్టణంలో మూడు రోజులు పాటు సీపీఎం రాష్ట్ర మహా సభలు జరిగాయి. రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల నుండి 450 మంది ముఖ్య నేతలు మహాసభలకు హాజరయ్యారు. రాష్ట్ర స్థాయి కంట్రోల్ కమీషన్ సభ్యులుగా ఐదుగురు ఎన్నికకాగా వారిలో రంపచోడవరం నుండి రామారావు ఒకరు కావడం విశేషం. 19 సం. పాటు సీపీఎం పార్టీ సేవలను చేస్తున్న రామారావు ప్రస్తుతం జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ఐదుగురు కమిటీ పేర్లను ప్రకటించారని రామారావు అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఆటుపోట్ల కు తట్టుకొన్నవారికి గుర్తింపు వెతుక్కోంటూ వస్తాదని రామారావు నేను ఈ స్థాయికి ఎంపిక కావడానికి ఉద్యమాలు, శ్రేయోభిషుల సహకారమని రామారావు అన్నారు. రామారావుకు మండలంలో పలువురు అభినందనలు తెలియజేసారు. పార్టీ జిల్లాకార్యదర్శిగా పని చేస్తున్న బొప్పన కిరణ్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని రామారావు అన్నారు.

## ప్రేరణ కార్యక్రమం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టిన పోలీస్ శాఖ

చింతూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ప్రేరణ కార్యక్రమం ద్వారా మన్యంలోని మారు మూల పల్లెలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువ కులకు ఉద్యోగాలు కల్పించలనే లక్ష్యంగా ఈ కార్య క్రమానికి శ్రీకారం చుట్టినట్టు చింతూరు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్టు ఆయన తెలిపారు. సోమవారం చింతూరు లోని ఏపీఆర్ఎస్ ప్రాంగణంలో ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నిత్యం ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా ఆయన విలేకరులకు తెలిపారు.జాబ్ మేళా నందు ఎన్నో సోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ ఉన్నికృష్ణన్ మరియు హెచ్ఆర్ ప్రవీణ్ కుమార్, వారి సిబ్బందితో హాజరై, వివిధ కంపెనీలకు ఎంప్లాయ్ రిక్రూట్మెంట్ నిర్వహించగా చింతూరు సబ్ డివిజన్ వివిధ గ్రామాల నుండి అభ్యర్థులు సుమారు 105 మంది హాజరవడం జరిగింది. మారుమూల గ్రామాల నుండి ప్రభుత్వ స్కూల్స్,కాలేజీ నందు చదువుకుని, అవగాహనలేమి, సరైన మార్గదర్శకత్వం లోపించుటవలన ,నిరుద్యోగిగా ఉండరాదని, అలాంటి వారికి పోలీస్ తరపున మార్గదర్శకం కలిగించి ,గ్రామీణ ప్రాంత విద్యావంతులను ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని దృఢ సంకల్పంతో ప్రేరణ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందిని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐ చింతూరు టి దుర్గాప్రసాద్ , సిఐ ఎటపాక ఎం కన్నప్ప రాజు, ఎస్ఐ చింతూరు పి. రమేష్, ఎస్సై మోతుగూడెం కే.శివ నారాయణ, పోలీస్ సిబ్బంది హాజరైనారు. ఈ ప్రోగ్రాం నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసినారు.

## కూటమి ప్రభుత్వ పాలనతో అభివృద్ధి పథకాలకు పెద్దపీట

### తెదేపా భాజపా జనసేన మండల అధ్యక్షులు రమేష్,శేఖర్, బాలరాజు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వ నెలల పాలనలోనే సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని జీకేవీధి తెదేపా భాజపా జనసేన మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, కాకూరి శేఖర్,కొయ్యం బాలరాజు అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనిదెల పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన పనిచేస్తుందన్నారు. వృద్ధులకు వితంతువులకు 4000 దివ్యాంగులకు 6000 పెన్షన్ పంపిణీ, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పేదల కోసం ప్రత్యేకంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి 5 రూపాయలకే భోజనం, చెత్త పన్ను రద్దు, ల్యాండ్ టైటాలింగ్ యాక్ట్ రద్దు,డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇతర అనేక సంక్షేమ పథకా లు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. సంక్షేమం అభివృద్ధి ఓర్వలేక కూటమి ప్రభు త్వంపై బురదజల్లే ప్రయత్నం పలు పార్టీలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సంక్షేమమే లక్ష్యం గా ప్రభుత్వ పాలన ముందుకు సాగుతుందని ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం ఉందన్నారు. సంక్షేమం అభివృద్ధి అంశాలను కూటమి కార్యకర్తలు ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.

## టూరిజం అభివృద్ధిలో భాగంగా చలి ఉత్సవాలు : రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



అరకులోయలో మూడు రోజులపాటు జరిగిన చలి ఉత్సవాలు ఘనంగా జరిగాయని ఎన్నడూ లేని విధంగా చలి ఉత్సవాలు జరగడం వైసిపి ఓర్వలేకపోతుందని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఉత్తరాంధ్ర అరుకు పాడేరు చింతపల్లి లంబసింగి ఇతర పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి లో భాగంగానే చలి ఉత్సవాలు మూడు రోజులు జరిపామని గత వైసీపీ ప్రభుత్వంలో ఎప్పుడు ఇలా జరగలేదని కూటమి ప్రభుత్వంలో ఇంత ఘనంగా జరగడాన్ని చూసి వైసిపి ఓవలేకపోతుందని ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం వైసీపీ నాయకులు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని చలి ఉత్సాహాల్లో వెళ్ళిన ప్రతి ఒక్కరూ ఆనందంలో ఉన్నార న్నారు. చలి ఉత్సవాల్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యటకులు అరుకు అందాలను చూసి ఉబ్బి తప్పిపోయారని అనేకమంది ఆనందాన్ని వ్యక్తం చేశారని ప్రజల కోసం హెలికాప్టర్ రైట్స్ పేరాడ్ రైట్స్ హార్ట్ టెక్ బెలూన్స్ లాంటి అనేక కార్యక్రమాలు చేశామని అడ్వాన్జర్ స్పోర్ట్స్ వల్ల యువకుల్లో నూతన ఉత్సాహం వచ్చిందని గిరిజన ప్రాంతం పర్యాటకంగా ఇంకా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ద్వారా స్థానిక ఆదివాసులకు ఉపాధి అవకాశాలు లభిస్తుందని ప్రజలు మెచ్చే మంచి కార్యక్రమాలు భవిష్యత్తులో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇచ్చే కార్యక్రమాలు చేస్తే వైసిపికి నచ్చదని కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందన్నారు. ఆదివాసి సమస్యలపై అసెంబ్లీలో వెళ్లి మాట్లాడే నైతిక హక్కు కోల్పోయిన ఎమ్మెల్యేలు అరకు చలి ఉత్సవాలు కోసం ప్రభుత్వానికి విమర్శించడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తులు సలహా సూచనలు ఇవ్వాలి తప్పితే విమర్శించటం వల్ల ఒరిగేది ఏమీ లేదని ఇప్పటికైనా చలి ఉత్సవాలపై విమర్శలు ఆపాలని లేదంటే ప్రజా ఆగ్రహానికి మీరు గురి కాక తప్పదని వైసిపి నాయకులను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank — ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్ (2500), విశాఖపట్నం. ఫోన్: 0891-2547932/989, 8331015615.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారుడు మా బ్యాంకు శాఖనందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, నోటీసులు పంపినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ ఖాతాదారులకి తెలియజేయునది ఏమనగా తేది 18-02-2025 మధ్యాహ్నం 2.00 గంటలోపుగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంకుకు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో తేది. 18-02-2025 మంగళవారం మ॥ 03:00 గం॥లకు బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఖాతాదారునికి ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా వివరంగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 180024069867 | శ్రీ. సంపత్ సుబ్బ రామయ్య, తండ్రి: నరసయ్య, ఎల్ఐజి బి 114, సెక్టార్ 6, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం. | 1.97.9 గ్రాములు |
| 180024067390 | | 2.77.33 గ్రాములు |
| 180024068953 | | 3.81.2 గ్రాములు |

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనువారు 18-02-2025 తేదీన మధ్యాహ్నం 2.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును 'కెనరా బ్యాంక్, ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్' పేరున కెనరా బ్యాంక్ డి.డి. తీయవలెను. (2) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (3) మరిన్ని వివరములకు బ్రాంచ్‌ను సంప్రదించండి. ఫోన్: 8331015615.

తేది: 03-02-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్

## 300 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలం యర్నాగులపేట జంక్షన్ వద్ద ఉన్న ఆదిత్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి మందిరంలో వసంత పంచమి సందర్భంగా కరస్పాండెంట్ చింటు రాజారావు, ప్రిన్సిపాల్ శిమ్మ అప్పన్న అధ్యక్షతన సోమవారం ఉచితంగా 300 మంది చిన్నారులకు వేద పండితులు సుసరాపు అరుణ్‌కుమార్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. విశ్రాంతి ఉపాధ్యాయులు వారణాశి రామారావు, మెండ రామినాయుడు, రాళ్లపాటి నర్సింగరావు, బొడ్డేపల్లి పాపారావు మాస్టర్‌ల చేతుల మీదుగా ఈ అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఇంత మంది ఉపాధ్యాయులచే అక్షరాభ్యాసం చేయడం ఎంతో సంతోషంగా ఉందని చిన్నారుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అక్షరాభ్యాసం చేసిన చిన్నారులకు పాఠశాల యాజమాన్యం ఉచితంగా పలక, బలపం అందజేశారు. ఇంత గొప్ప కార్యక్రమం చేయడం చాలా సంతోషకరంగా ఉందని పాఠశాల యాజమాన్యంకు ఎంఈఓ ఎల్.వి.ప్రతాప్‌తో పాటు పలువురు అభినందించారు. అలాగే ఊడికలపాడు శ్రీరామ మందిరంలో ప్రవచనకారులు, ఉపాధ్యాయులు సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సనపల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోటబొమ్మాళిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ మండల అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లయినా లేదని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలో ఎక్కడ చూసిన వివిధ రాజకీయ నాయకులు ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ కార్యాలయానికి వెళ్లే రహదారిలో, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల రహదారిలో, లఖందిడ్డి, యలమంచిలి గ్రామాలకు వెళ్లే రహదారిలో చాలా చోట్ల టీడీపీ, వైకాపా, జనసేన నాయకులు ఫ్లెక్సీలు దర్శనం ఇస్తున్నాయి. ఈ రహదారి గుండా ప్రతిరోజు అధికారులు పయనించినప్పటికి కనీసం పట్టించుకోవడం లేదని పలువురు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలని కోరుతున్నారు.

## సీతంపేటలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

సీతంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



స్థానిక వివేకానంద విద్యాభారతి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో సరస్వతి దేవి జన్మదినం అయిన వసంత పంచమి సందర్భంగా సోమవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని స్థానిక పురోహితులు వేమకోటి సాయిశర్మ పిల్లల చేత అక్షరాభ్యాసం జరిపించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు సరస్వతి పూజ చేయించి అక్షరాలను దిద్దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ, కందుల రాజేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పరుగు పోటీల్లో గురుకుల విద్యార్థికి బంగారు పతకం

సీతంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సీతంపేట గురుకుల రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థి పత్తిక రాజేష్ పరుగు పందెం పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఆదివారం మంగళగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో బంగారు పతకం సాధించడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. సీతంపేట మండలం ఈతమానుగూడకు చెందిన రాజేష్ మొదటి నుంచి క్రీడల పట్ల మంచి ప్రతిభ కనబర్చేవాడు. దీంతో విద్యార్థిని క్రీడలను ప్రోత్సహిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ నీలం నాయుడు విద్యార్థికి ప్రోత్సహించేవారు. దీంతో విద్యార్థి బంగారు పతకం సాధించడం ఎంతో గర్వకారణమని విద్యార్థి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## 5న ప్రధానోపాధ్యాయుల సమావేశం

సీతంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ పరిధిలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో పని చేస్తు ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ ఈ నెల 5న సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సమావేశం జరగనుందని డిడి అన్నదొర తెలిపారు. ఈ సమావేశానికి పూర్తిస్థాయి నివేదికలతో హాజరు కావాలన్నారు. మార్చిలో జరగనున్న 10వ తరగతి పరీక్షలు సంబంధించి శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి తీసుకోవల్సిన ప్రణాళికలపై ఈ సమావేశంలో ప్రస్తావించడం జరుగుతుందన్నారు.

## ఫీజుపోరుకు తరలి రండి

### -రాష్ట్రష కళింగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ హేమసుందరరాజు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరుతూ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో ఈ నెల 5న శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం వద్ద ఫీజు పోరు కార్యక్రమానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు సోమవారం పిలుపునిచ్చారు. విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి పెట్టి ఫీజులు కట్టాలని గట్టిగా చెప్పడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఫీజు చెల్లించే వరకు ఉద్యమం చేసి ప్రజలకు అండగా ఉండామని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఇటీవల టెక్కలి నియోజవర్గంలో 26 కమిటీల అధ్యక్షులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## దక్షిణాది మార్కెట్‌కు విస్తరించిన న్యూస్పాప్

టెక్కలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ 24/7 కన్వీనియన్స్ రిటైల్ చైన్ అయిన న్యూస్పాప్, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 20 కొత్త ఫ్రాంచైజ్ అవుట్‌లెట్లను ప్రారంభించడంతో అధికారికంగా దక్షిణ మార్కెట్‌లోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణ అనేది న్యూస్పాప్ తన జాతీయ ఉనికిని విస్తృతం చేయడానికి కనబడిచే నిబద్ధతను నొక్కి చెబుతుంది. కంపెనీ విశాఖపట్నంలో ఒక అవుట్‌లెట్‌తో ఆంధ్రప్రదేశ్‌లో తన మొదటి జెండాను పాతింది.

## ఆధునీకరణ ద్వారా డిజిటల్ ఇండియాను మెరుగుపర్చుట

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఆధునీకరణ ద్వారా డిజిటల్ ఇండియాను మెరుగుపర్చుట అని సెల్ఫ్రేర్స్ ఇండియా సీఈఓ, ఛైర్పర్సన్ అరుంధతీ భట్టాచార్య తెలిపారు. ఇండియా వర్టివల్ ప్రదేశంలో ఉంది, అది ఏ నడిపే ఆధునీకరణ, డిజిటల్ మౌలిక సదుపాయాలు మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పనివారు డిజిటల్ ఎకానమీలో వారి అంతర్జాతీయ నాయకత్వాన్ని నిర్వచిస్తాయి. యూనియన్ బడ్జెట్ 2025 అనేది చాలా పెద్ద ఆర్థిక ప్రణాళిక. అది డిజిటల్ ఇండియాకి ఒక బోల్డ్ బ్లూ ప్రింట్. అది టెక్నాలజీ మీద నడిచే పురోగతికి ఎక్కువ విలువని ఇస్తుంది. అది ఏఐ నడిపించే ఆధునీకరణ మరియు ఆర్థిక ఎదుగుదలలో పాటు ప్రయాణిస్తుంది.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

పాలకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



వసంత పంచమి సందర్భంగా పాలకొండ పట్టణంలోని పలు పాఠశాలల్లో సోమవారం ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని డాక్టర్ సివిల్ నాయుడు విద్యాసంస్థలో సరస్వతి విగ్రహానికి వేద పండితులు లక్ష్మణా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్.శివానంద్, అధ్యాపకులు ఆదినారాయణ, రాధాకృష్ణ, శ్యామలరావు, బుల్లిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే రవీంద్రభారతి పాఠశాలలో సరస్వతీదేవి జన్మదినం అయిన వసంతపంచమి రోజున సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని స్థానిక పురోహితులు కె.రామశేఖర్ పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ప్రతి సంవత్సరం రవీంద్రభారతి పాఠశాలలో సామూహిక ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ పాఠశాల ప్రిన్సిపాల్ పి.భవాని ప్రసాద్ తెలిపారు. డివిజనల్ ఇన్‌ఛార్జ్ మక్క శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల చెరువు తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దు

రేగిడి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలంలోని మీసాల డోలపేట, వెంకంపేట పంచాయతీ గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 136, 202-ఎ, 202-20, 202-2శ్రీ, 200, 202-3, 202-2బి, 203-1 భూమిలో చేపల చెరువు తవ్వకాలను నిలిపి వేయాలని మీసాల డోలపేట మరియు వెంకమ్మపేట గ్రామ రైతులు ఎచ్చెర్ల కృష్ణ, సుంకరి అప్పలనాయుడు, పందిరి అచ్చెయ్య, ఆవాల మన్మధరావు, నందిగాన వెంకటనాయుడు, నెల్లి సూర్యనారాయణ, రౌతు కళ్యాణరావులు సోమవారం స్థానిక తహశీల్దార్ ఎన్.చిన్నారావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఈ చేపల చెరువులో త్రవ్వడం వలన మీసాల డోలపేట గ్రామం నందు చాలా మంది యొక్క రైతుల భూములు పాడవుతున్నాయని పంట పొలాలు అన్నీ కూడా నీట మునిగి ఒక్క పంట కూడా చేతికి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా భూమి యొక్క విలువ సుమారు 30వేల నుంచి 15 వేల రూపాయలకు పడిపోయిందని అలాగే ప్రజల ఆరోగ్యాలు చాలా నాశనం అవుతున్నాయని చేపలకు వేసినటువంటి ఎరువులు వలన మిగతా కల్తీ పదార్థాల వలన భూమి కలుషితమై చుట్టుప్రక్కల ఉన్న గ్రౌండ్ వాటర్ కూడా విషపూరితమై చాలా ప్రమాదకరంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. ఒకప్పుడు మూడు పంటలు పండిన ఈ భూములు ఇప్పుడు ఒక్క పంట కూడాచేతికి రాకపోవడంతో రైతులందరూ తీవ్ర ఆందోళన చెందుతుతున్నామని ఈ చేపల చెరువుల తవ్వకాన్ని అడ్డుకోవడానికి ఎంత దూరమైనా ప్రయాణిస్తామని అవసరమైతే మత్స్యశాఖ, కలెక్టర్ కార్యాలయం, గ్రామ సచివాలయాల ముందు కూడా తీవ్రమైన నిరసన, ధర్నా చేయడానికి మా ప్రాణాలను సైతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ అధికారులు తమ రెండు గ్రామాల యొక్క సమస్యను దృష్టిలో పెట్టుకుని ఈ చేపల చెరువు యొక్క తవ్వడానికి అనుమతి శాశ్వతంగా నిలిపి వేయాలని మీసాల డోలపేట, వెంకంపేట గ్రామ రైతులు కోరుతున్నారు.

## సమిష్టిగా పని చేసి గ్రామాలు అభివృద్ధి చేసుకోండి

### వర్గాలను ప్రోత్సహించను -మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నియోజకవర్గంలో కార్యకర్తలంతా సమిష్టిగా పని చేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పాడిపరిశ్రమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కోసం మంజూరు చేసిన నిధులతో డ్రైనేజీలు, లింకురోడ్లు, సీసీరోడ్లు, పాఠశాల ప్రహరీలు నిర్మాణం చేపట్టాలని, ప్రతి కార్యకర్త గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు ఈర్ష్యభావాలకు పోకుండా అభివృద్ధి చేసుకోవాలని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి సమస్య అంచలంచెలుగా నెరవేర్చేందుకు కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. సూపర్‌సిక్స్ అమలులో ఎటువంటి రాజీ లేదని, ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామని, మిగిలినవి త్వరలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ నేతలు చౌదరి బాబ్జి, బోయిన గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి పర్వదినాన అక్షరాభ్యాసం చేసిన 'లోతుగెడ్డ'

కొత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



వసంత పంచమి సందర్భంగా కొత్తూరు మండలం కర్లెమ్మ ఆర్అండ్ఆర్ కాలనీలో స్థానిక తెదేపా నేత, మండల ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు చేతుల మీదుగా సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రుల ఆహ్వానం, కోరిక మేరకు ఆయన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదట సరస్వతీదేవిని పూజించి అనంతరం పిల్లలకు ఓంకారం మరియు అ, ఆలతో అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పుచ్చ అప్పారావు, మెట్టూరు బిట్1 సర్పంచ్ అదపాకల శంకరరావు, పడాల వెంకటకృష్ణ, రౌతు అనంతరావు, చల్ల లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేరళ పర్యటనలో సీతంపేట గిరిజన రైతులు

సీతంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మారిషస్ ఫైనాపిల్ పంటపై అవగాహన కల్పించడంలో భాగంగా కేరళ వెళ్లిన సీతంపేట గిరిజన రైతులు సోమవారం కేరళలో పండిస్తున్న మారిషస్ ఫైనాపిల్ పంట సాగు విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మారిషస్ ఫైనాపిల్ పంట సాగుకు కేరళ రైతులు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకున్నారు. పంట సాగు యొక్క విధానాలను పీహెచ్‌ఓ వెంకట గణేష్ రైతులకు వివరించారు. అదే విధంగా ఫైనాపిల్ ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. ప్రాసెసింగ్ యూనిట్‌లో పైనాఫిల్ ప్రాసెసింగ్ చేయు విధానాలను పరిశీలించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ హెచ్‌ఓ జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ చైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా

పాలకొండ, పిబ్రవరి 3 ప్రభాతవార్త



పాలకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నిక ప్రక్రియపై నగర పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఏకాభిప్రాయానికి రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు యశ్వంత్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల నాలుగో తేదీన మంగళవారం నాడు ఎన్నిక జరగనుందని తెలిపారు. ఆయనతో పాటు నగర పంచాయతీ కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు ఉన్నారు.

## చైర్‌పర్సన్ ఎన్నికల్లో కూటమి నాయకులు తీరు మార్చుకోవాలి

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కళావతి, విక్రాంత్


పాలకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నగర పంచాయతీలో సోమవారం నిర్వహించిన చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియలో స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రవర్తించిన తీరుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, పాలకొండ మాజీ ఎమ్మెల్యే, పాలకొండ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ విశ్వాసరాయి కళావతిలు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు సోమవారం పాలకొండలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసీపీలో కౌన్సిలర్‌గా గెలిచిన ఆకుల మల్లేశ్వరికి వైసీపీ బి ఫామ్ ఇచ్చిచైర్‌పర్సన్‌గా గెలిపించుకోవాలని వైసీపీ పార్టీ కౌన్సిలర్లుతో కలిసి నిర్ణయించు కోవడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో కూటమి పార్టీలకు పాలకొండ నగర పంచాయతీ పాలకవర్గంలో బలం లేకున్నా అడ్డదారుల్లో పదవులు పొందాలనుకోవడం సిగ్గుచేటని అన్నారు. కూటమి అధికార పార్టీ నాయకులకు, స్థానిక ఎమ్మెల్యే జయకృష్ణకు పదవులే ముఖ్యం తప్పా పాలనపై, సంక్షేమంపై, అభివృద్ధిపై, ఇచ్చిన హామీలపై శ్రద్ధ లేదని వారన్నారు. పాలకొండ నగర పంచాయతీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను సక్రమంగా నిర్వహించాలని అధికారులను వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీరితోపాటు పాలకొండ నగర పంచాయతీకి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, నాయకులు ఉన్నారు.

## మాజీ మంత్రి కళాను పరామర్శించిన మంత్రి కొండపల్లి, గుమ్మడి

రేగిడి, ఫిబ్రవరి 3 ప్రభతవార్త





మండల కేంద్రం రేగిడి గ్రామంలో మాజీ మంత్రి, చీపురపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు, మాజీ ఎమ్మెల్యే కిమిడి గణపతిరావును రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, గుమ్మడి సంధ్యారాణి, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు తదితరులు సోమవారం పరామర్శించారు. ఎమ్మెల్యే కళా వెంకటరావు సోదరుడు ల్యాండ్ లార్డ్, ఆధ్యాత్మిక వేత్త కిమిడి సత్యనారాయణ నాయుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర మంత్రి పరామర్శించారు. మృతికి గల కారణాలను కళాను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించిన గొప్ప వ్యక్తిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.



# శ్రీకాకుళం వార్త

## రైల్వే అండర్ పాసెజ్ కోసం కదం తొక్కిన ప్రజానీకం

### జీఎం ఎదుట ఏకరువు పెట్టిన ప్రజాప్రతినిధులు, సంఘాలు -అండర్ పాసెజ్‌కి ప్రత్యామ్నాయంగా ఓవర్ బ్రిడ్జికి ప్రతిపాదనలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రత్తకన్న ఎల్సి గేట్ వద్ద రైల్వే అండర్ పాసెజ్ కావాలని కోరుతూ ప్రజాసంఘాలు ఏకరువు పెట్టాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ రైల్వేస్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. ఇదే సమయంలో జనసేన పార్టీ భారీ నిరసనకు పిలుపునిచ్చింది. అండర్ పాసెజ్ కావాలని కోరుతూ ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీలు కలిసి పెద్దఎత్తున జిఎం దృష్టికి తీసుకు వెళ్లారు. ఎంఎల్‌సి నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, జనసేన నియోజకవర్గ నాయకులు దాసరి రాజు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, ట్రేడ్‌సెల్ జిల్లా కన్వీనర్ బి.సాయికామేష్ మరియు రైల్ యూజర్స్ కమిటీ ప్రతినిధులు ప్రతి ఒక్కరు అండర్ పాసెజ్‌లు లేక ఎల్సి గేటు వల్ల పడుతున్న ఇబ్బందులను జిఎం దృష్టికి తీసుకువచ్చారు. సాంకేతికపరమైన కారణాల రీత్యా అండర్ పాసెజ్ వీలు కాదని ప్రత్యామ్నాయంగా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు హామీ ఇచ్చారు. అలాగే పాతాళేశ్వరాలయానికి వెళ్లే జగనన్న కాలనీ వద్ద అండర్ పాసెజ్ నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. హౌరా-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ కల్పించాలని, కటక్, పలాస పాసింజర్‌ను శ్రీకాకుళం వరకు పొడిగించాలని కోరారు. రైలు యూజర్స్ కమిటీ ప్రతినిధులు 3వ ప్లాట్‌ఫారం అభివృద్ధి చేసి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. కాయ కామేష్, పూరి-అహ్మదాబాద్ హాల్ట్‌తో పాటు రైల్వేస్టేషన్‌లో లిఫ్ట్ ఎస్కలేటర్ ఏర్పాటు చేయాలని కోరారు. బిజెపి తరపున బాబూరావు, కృష్ణ, మార్కండేయ, మంగి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రైలు యూజర్స్ కమిటీ తరపున అనపాన దొరబాబురెడ్డి, బత్తుల తిరుమల, ప్రఫుల్‌పండా, అనిల్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు జాతీయ జెండాను అందించి శాలువతో సన్మానించి సమస్యలను వివరించారు. ఆటో యూనియన్, ట్యాక్సీ యూనియన్, మేజిక్ ఆటో యూనియన్, స్వర్ణభారతి, ఆదిత్య, సత్యసాయి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. జెడ్ఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్, రంగా రౌళో జిఎం దృష్టికి పలు సమస్యలు తీసుకు వెళ్లారు.

## స్వర్ణభారతిలో సామూహిక అక్షరాభ్యాసం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా సరస్వతిదేవి పూజ నిర్వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చాట్ల సుజాత, చాట్ల నవీన, ఏఓ నీలిమరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 15 మంది అక్షరాభ్యాసంలో పాల్గొన్నారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో గల సరస్వతిదేవి ఉప ఆలయంలో మూర్తి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు.

## సరస్వతి విగ్రహం ప్రతిష్ట

కవిటి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



సహలాలపుట్టుగ ఒడియా ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి విగ్రహ ప్రతిష్ట మరియు పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. పూజా కార్యక్రమం సురేష్ పాడి పౌరోహిత్యంలో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్నలిమాయి ఆవిష్కరించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రుక్కు ప్రధాన్ దంపతులు మరియు ఉపాధ్యాయులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 2022-23 పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సరస్వతి విగ్రహానికి ఆర్థిక సహాయం అందించారు. పాఠశాల హెచ్ఎం ప్రసన్నలిమాయి, ప్రమోద్‌కుమార్ పాడి, రుక్కు ప్రధాన్, గౌరీ ప్రధాన్, బృందావన్ దొళాయి, శ్రీనివాస్ బెహరా, త్రిలోచన పొల్లాయి, జి.హేమలత, జి.అన్నపూర్ణ, సుదర్శనదాస్, మోహన్ ప్రధాన్, మున్నా ప్రధాన్, స్కూల్ మేనేజ్‌మెంట్ ఛైర్మన్ జానకి ప్రధాన్, సభ్యులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సోంపేట రైల్వేస్టేషన్‌లో సూపర్‌ఫాస్ట్ హాల్టు కల్పించాలి

కంచిలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



సోంపేట రైల్వేస్టేషన్‌లో సూపర్‌ఫాస్ట్ ట్రైన్ హాల్ట్ కల్పించాలని పలువురు జీఎం పరమేశ్వర్ పంక్వా ల్‌ను కోరారు. సోమవారం సోంపేట రైల్వేస్టేషన్‌లో ఈస్ట్‌కోస్ట్ జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్, ఖుర్దా రోడ్ డిఆర్ఎం హెచ్‌పి బెస్వాల్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పలువురు జిఎంను సోంపేట రైల్వేస్టేషన్ సమస్యలను వినతిపత్రం ద్వారా కోరారు. సోంపేట రైల్వేస్టేషన్ కన్సల్టింగ్ సభ్యులు బొండాడ పురుషోత్తం యాదవ్, సంజయ్‌శర్మ, షావుకారి తిరుపతిరావు, నాగేంద్ర పట్నాయక్, వూనా రవికుమార్, వైకాపా, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, కామేష్‌రెడ్డి, ఎక్స్ సీటీఐ రాళ్ల సూర్యనారాయణలు జక్కెర, అంపురం, గొల్ల కంచిలికి వెళ్లే గేట్లు వద్ద అండర్ పాస్ నిర్మించాలని, సోంపేట రైల్వేస్టేషన్ ఒకటి, రెండు ప్లాట్‌ఫారాలపై షెల్టర్లు నిర్మించాలని, వికలాంగులకు వృద్ధుల కోసం విభిన్న ప్రతిభావంతులకు బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేయాలని, కాలినడక వంతెన ఏర్పాటు చేయా లని, పూరి అహ్మదాబాద్, హిరాఖుడ్, ఫలక్‌నుమా, వందే భారత్, పలు రైళ్లకు హాల్ట్ కల్పించాలని, ముఖ్యంగా ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారంపై రైలు వచ్చే విధంగా చూడాలని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో కంచిలి మండలంకు చెందిన అనేక మంది రైల్వే ప్రయాణీకులు ప్రజలు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు నజరానా

సోంపేట విడబ్ల్యుఐలో పని చేస్తున్న టిడబ్ల్యుఐ అధికారికి నగదు పారితోషికం 3వేలు, డిటియం సెవెన్ 3వేలు, డిటిఎం ఫైవ్ రూ.10000 పారితోషికం అందజేశారు.

## ద్విచక్ర వాహనంపై జారిపడి వ్యక్తి మృతి

సీతంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సీతంపేట మండలం సోమగండి పంచాయతీ పరిధిలో ఉన్న ఎర్ర కువ్వరి గూడ గ్రామానికి చెందిన సవర కూర్మయ్య (47) ద్విచక్ర వాహనంపై జారిపడి తీవ్ర గాయాలు పాలై కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనవరి 31వ తేదీన సీతంపేట నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సోమగండి మలుపు వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి జారి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకు వెళ్లగా అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలపారు.

## మాధవ్ బజార్‌లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన సీఐ అశోక్‌కుమార్

రాజాం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీలో మాధవ్ బజారు సమీప ప్రాంతాల్లో సోమవారం రాజాం పట్టణ సీఐ అశోక్‌కుమార్‌తో పాటు మిగతా సిబ్బందితో కలిసి రోడ్లపైన, ఫుట్‌పాత్, అలాగే రోడ్లకు ఇరువైపులా కాలువలపై వ్యాపారం చేస్తున్న వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి స్వచ్ఛందంగా తమ వ్యాపారాలు తొలగించుకోవాలని సూచించారు. వాహన దారులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. అలాగే రోడ్లపై, బజారులో ట్రాఫిక్ సమస్యలు కలిగించినా, నిబంధనలను వ్యతిరేకించినా అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో పోలీస్ సిబ్బందికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకరించారు.

# నష్టాల ఊబిలో టమోటో రైతులు

చీపురుపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నిత్యం కూరలలో ఉపయోగపడే టమాటో ఒకప్పుడు వంద నుంచి 200 రూపాయలు వరకు కిలో ధర పలికేది. అప్పటిలో మార్కెట్ కమిటీల ద్వారా సబ్సిడీలపైన కూడా ప్రభుత్వం వినియోగదారులకు సరఫరా చేసేది. ఇది గమనించిన రైతులు టమాటో సాగు చేస్తే బతకులు బాగుపడతాయనుకుని ఆశపడ్డారు. ఆ ఆశలు కాస్త నిరాశలయ్యాయి. లక్షలలో పెట్టుబడులను పెట్టి, కుటుంబాలతో పాటు రాత్రనక పగలనక టమాటో సాగు పైనే దృష్టి సారించిన రైతు కుటుంబాలకు ఒక్కసారిగా టమాటో ధర కుదేలు కావడంతో రైతు కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. పండించిన పంట పొలాల వద్దకే దళారులు వెళ్ళి నచ్చితే కిలో రెండు రూపాయలకు ఇవ్వండి లేదంటే మానేయండంటూ రైతులకు దళారులు తేల్చి చెప్పడంతో పండించిన పంటను నేలపాలు చేసుకోలేక, కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోయినప్పటికీ రైతులు చేసేది లేక కిలో రెండు రూపాయలకే అమ్ముకోవాల్సిన దుస్థితి మండలంలో నెలకొంది. రైతుల వద్ద కిలో టమాటో ఎట దిరైటాఫ్ రెండు రూపాయలు మాత్రమే బయట మార్కెట్లో దళారులు 20 రూపాయల నుంచి 30 రూపాయలు వరకు కిలో టమాటాలు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో టమాటో రైతులు కుదేలువుతూ అప్పన్న హస్తం కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. కోటి ఆశలతో లక్షల్లో పెట్టుబడులు పెట్టిన తమకు లాభాలు రాకపోవడం సంగతి దేముడెరుగు కనీసం పెట్టుబడైనా తమకు ప్రసాదించు స్వామి అని దేవుడుకు మొరపెట్టుకుంటున్నారు. గంపెడశలతో టమాటో పండించిన రైతులు అదే గంపెడశలతో పండిన పంటలను నేలపాలు చేస్తూ కన్నీటి పర్యంతమవుతున్నారు. మొక్క నాటిన దగ్గర నుంచి కొనసాయం వచ్చే వరకు కుటుంబాలతో సహ కష్టపడినప్పటికీ కష్టానికి తగిన ప్రతిఫలం రాలేదంటూ టమోటా రైతులు వపోతున్నారు. పంట ఆశాజనకంగా పండినప్పటికీ దళారుల పుణ్యమా అంటూ టమాటా ధరలు ఒక్కసారిగా కిందకు పడిపోయాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు గ్రామాలు వారీగా నష్టపోయిన రైతులను గుర్తించి వారికి తగిన నష్టపరిహారం అందజేయాంటూ రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రత్యేకించి చీపురుపల్లి మండలంలోని అలజంగి, పేరిపి, ఇటుకలపల్లి, గజ్జవలస, నడిపల్లి తదితర గ్రామంలో ఎక్కువ మంది రైతులు టమాటా పంట సాగుపైన దృష్టి సారించారు. పంటను నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వాపోతున్నారు.

# అశోక్ గజపతి రాజుతో భేటీ అయిన బీజేపీ అధ్యక్షుడు

విజయనగరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి



బీజేపి జిల్లా అధ్యక్షునిగా నియమితుడైన ఉప్పల పాటి రాజేష్ వర్మ సోమవారం టీడీపీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, విజయనగరం ఎమ్మెల్యే పూస పాటి అదితి గజపతి రాజుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అశోక్‌గజపతి రాజు, అదితి గజపతిరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.

# కిమిడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కొండపల్లి

విజయనగరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి



గత వారం రోజుల కింద చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు సోదరుడు కిమిడి సత్యనారాయణ పరమపదించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు సోమవారం కిమిడి కుటుంబాన్ని పరామర్శించారు. కిమిడి సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కిమిడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియచేశారు.

# నాన్న నేను బడికి వెళతాను...

శృంగవరపుకోట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నాన్న నేను బడికి వెళతాను అన్న మాట ఈ రోజుల్లో చిన్నారులుసై అంటున్నారు. అదేవిధంగా సోమవారం వసంత పంచమి పర్వదినం పురస్క రించుకుని సరస్వతి పూజ సందర్భంగా చిన్నారులు అక్షరాభ్యాసం దిద్దుకున్నారు. మండలంలోని భవానీనగర్‌లో గల డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ వరలక్ష్మి సూచనల మేరకు స్కూల్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్కూల్లో ప్రిన్సిపాల్ వై.జానకీదేవి పర్యవేక్షణలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వదంతో నూతనంగా విద్యను అభ్యసిస్తున్న చిన్నారులచే సామూహికంగా అక్షరాభ్యాస వేడుకలు నిర్వహించారు. అలాగే స్కూల్లో బోర్డు ఎగ్జామ్స్‌కి సిద్ధమవుతున్న పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులకు కూడా రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని వేద పండితులతో ఆశీర్వచనం చేయించారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఘనంగా చిన్నారుల అక్షరాభ్యాసం కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకల్లో చిన్నారు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు

గజపతినగరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బొండపల్లి మండలం కిండాం ఆగ్రహారం గ్రామంలో సిఐ జె.జనార్ధనరావు ఆధ్వర్యంలో సోమవారం నిరన్వహించిన దాడుల్లో వరదా శ్రీనివాసరావు అనే వ్యక్తి తొమ్మిది మద్యం బాటిళ్లతో పట్టుబడ్డాడు. ఈ మేరకు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ జనార్ధనరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐలు పి.నరేంద్రకుమార్, ఎస్.కొండలరావు, హెచ్.సి. సి.హెచ్ లోకాబిరామ్, కానిస్టేబుళ్లు అపాపరావు, బి.గంగాధరుడు పాల్గొన్నారు.

# అంచనాల కమిటిలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబుకు చోటు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ అంచనాల కమిటి (కమిటి ఆన్ ఎస్టిమేట్స్) సభ్యుడుగా ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి ప్రసన్నకుమార్ సూర్యదేవర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటికి వి.జోగేశ్వరరావును చైర్మన్‌గా, మరో 11 మంది ఎంఎల్‌ఎలను, ఎంఎల్‌సిలను సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 11 మంది సభ్యుల్లో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు ఒకరు. అంచనాల కమిటిలో ఎంఎల్‌సి సురేష్ బాబుకు చోటు దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తంఅవుతోంది. పలువురు నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# కుష్టు వ్యాది బాధితులకు రూ.పది వేలు వితరణ

నెలిమర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



కుష్టు వ్యాధి బాధితులకు ప్రత్యేక పాదరక్షల నిమిత్తం వైసిపి నాయకుడు బొత్స లక్ష్మణరావు కుమారుడు బొత్స చైతన్య బాబు పది వేల రూపాయిలను వితరణగా అందజేసినట్లు లెప్రో సొసైటీ రిసోర్స్ ఎగ్జెక్యూటివ్ లెంక రమణ తెలిపారు. వైసిపి నాయకుడు పతివాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బొత్స చైతన్య బాబు తన జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ విరాళం అందజేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా లెంక రమణ మాట్లాడుతూ జిల్లా కుష్టు నివారణ అధికారి సహకారంతో బాధితులకు అంగవైకల్యం నివారణకు రిఫరల్ సెంటర్ల ద్వారా సేవ అందిస్తున్నట్లు తెలిపారు. విరాళాల సొమ్ముతో బాధితులకు ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్‌కేర్ కిట్‌లు కొనుగోలు చేయడంతో పాటు ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వ్యాధిగ్రస్తులకు సహకరించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన సూచించారు.

# రహదారి భద్రతా మాసోత్సవాలు -2025

పార్వతీపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రహదారి భద్రతపై ప్రజలు బాగస్వాములు కావాలని జిల్లా రవాణాశాఖాదికారి టి.దుర్గాప్రసాద్ రెడ్డి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలు 2025లో భాగంగా సోమవారం స్థానిక సురేష్ స్కూల్‌లో విద్యార్థులకు రహదారి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాన్ని నడిపి వ్యక్తి తప్పనిసరిగా 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్‌ను కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్ ధరించాలని అన్నారు. ది ్వచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, అందుకు బారీ జరిమానాతో పాటు మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ కేన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు. ఓవర్‌స్పీడ్‌తో వాహనంను నడిపి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. పరిమితికి మంచి అధికంగా ప్రయాణీకులతో వాహనం నడపరాదని అన్నారు. స్కూల్ పిల్లలను తీసుకెళ్ళి బసుసలు, ఆటోల డ్రైవర్లు ఎక్కువ మంది పిల్లలను వాహనంలో ఎక్కించి ప్రయాణించడం వల్ల తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, పరిమితికి మించి పిల్లలను వాహనంలో ఎక్కించవద్దని కోరారు. దీనిని పిల్లల తల్డింద్రుల సహకారం ఎంతైనా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు రహదారి భద్రతకు సంబందించి మాక్ టెస్ట్, క్విజ్ పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సహయ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.సత్యనారాయణ, ఎ.వరప్రసాద్, మెడికల్ ఆఫీసర్ పి.నారాయణరావు, సురేష్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసాలు

కురుపాం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



సరస్వతీ దేవి జన్మదినం వసంత పంచమి పర్వదినం సందర్భంగా కురుపాంలో ఘనంగా ఉచిత సామూహిక అక్షరాభ్యాసం పాఠశాల్లో కార్యక్రమం చేపట్టారు. సోమవారం కురుపాంలో వసంత పంచమి సందర్భంగా స్థానికంగా గల సరస్వతి విద్యానికేతన్‌లో అలాగే విజ్ఞాన బారతి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో 50 మంది బాలబాలికలకు అక్షరాభ్యాసం ఆ చదువుల తల్లి దీవెలనతో గావించడం జరిగింది. వారికి శిశు విహార్ తరగతిలో సుమారు 30 మంది బాలబాలికలను చేర్పించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్ తూముల పాండురంగరావు, సరస్వతి విజ్ఞాన కేంద్రం ప్రదానోపాధ్యాయులు కె.శ్రీరామ్ మూర్తిమాస్టర్ తెలిపారు.

# విఆర్‌ఒ ఇల్లు రేకులషెడ్ వేస్తుండగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో వ్యక్తి మృతి

పాచిపెంట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రేకులషెడ్డు నిర్మాణం చేపడుతుండగా ఇంటిపై ఉన్న విద్యుత్ వైరును ఇనపరాడ్డుకి తగలడంతో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అయి వ్యక్తి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ కృపారావు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం మృతుడు కె.రామారావు విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం గొల్లలపేట గ్రామానికి చెందిన వారిని తెలిపారు. దినసరి వేతనం కోసం మండలంలో కర్రివలస గ్రామం ఎన్.మంగమ్మ కేసలి విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్నారని ఆమె స్వగ్రామం కర్రివలస గ్రామం కావడంతో తన ఇంటి ముందు రేకులు షెడ్ నిర్మాణం కోసం దినసరి వేతనం కె.రామారావు తన కుమారుడు గత నాలుగు రోజులుగా ఇంటి ముందు రేకుల షెడ్డు నిర్మాణం చేపడుతున్నారని ప్రమాదవశాత్తూ ఆదివారం సాయంత్రం గోడ ఎక్కి ఇనుపరాడ్‌కు మీదకు ఎక్కిస్తుండగా విద్యుత్ వైర్ తగలడంతో విద్యుత్ షార్ట్‌షర్క్యుట్ అయి కిందకు రామారావు పడిపోయారని తరువాత ఆయనను చికిత్స కోసం సాలూరు తీసుకెళుతుండగా మార్గమద్యంలో మృతి చెందినట్లు మృతుడు భార్య లక్ష్మి పాచిపెంట పోలీసులకు ఫిర్యాదు చేశారని హెచ్.సి కృపారావు విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకర్లకు తెలిపారు.

# 382 వికలాంగ పింఛన్లు తనిఖీలు

దత్తిరాజేరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



దత్తిరాజేరు మండలంలోని 17 గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న అన్నీ గ్రామాలకు 382 వికలాంగ పింఛన్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో వై.వి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం విలేర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10,11,12 తేదీలలో కొన్ని గ్రామాలకు 17,18,19 తేదీలో మరికొన్ని గ్రామాలకు 23,25 మిగతా గ్రామాలకు ధృవపత్రాలు వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. చేతులు కాళ్లకు సంబందించిన ఆరోథ ఫిజిషియన్ వైద్యులు గజపతినగరం చేయడం జరుగుతుందన్నారు. చెవి, ముక్కు కళ్లు తదితర వ్యాధులకు విజయనగరంలో తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శివాజీ పాల్గొన్నారు.

# నేడు తోటపల్లి కాలువల ద్వారా సాగునీరు విడుదల


గరుగుబిల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



తోటపల్లి పాత రెగ్యులేటర పరిధిలో కుడి, ఎడమ కాలువలు ద్వారా ఆరుతడి పంటలు పండించు కునేందుకు మంగళవారం నాడు ఇరిగేషన్ అధికారులు సాగునీరు విడుదల చేస్తున్నారు. గత కొద్ది సంవత్సరాల నుంచి కుడి ఎడమ కాలువల ద్వారా రబీ సీజన్‌లో అరుతడి పంటలు పండించుకునేం దుకు సాగునీరు విడుదల చేయాలని రైతులు పలుమారు ఇరిగేషన్ అధికారులను కాలువల పరిధిలో ఆయా గ్రామాల రైతులు కోరినప్పటికీ అభివృద్ధి పనుల నేపథ్యంలో రబీసీజన్‌కి సంబందించి ఆరుతడి పంటలు పంటించుకునేందుకు సాగునీరు విడుదల చేయలేమని తెలియజేస్తుండేవారు అయితే ఈ ఏడాది రబీ సీజన్‌కి సంబందించి పాత రెగ్యులేటర్ కుడి ఎడమ కాలువల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ఆరుతడి పంటలు పండించుకునేందుకు సాగునీరు విడుదల చేయాలని అధికారులపై ఒత్తిడి తెచ్చారు. దీంతో రబీ సీజన్‌కు సంబందించి కుడి, ఎడమ కాలువల ద్వారా ఆరుతడి పంటలు పండించుకునేందుకు ఈ నెల నాలుగో తేదీన సాగునీరును విడుదల చేయనున్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్‌లో ముందుస్తు చర్యలు చేపట్టాలి

గుర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్యాధికారిణి జీవన్ రాణి వైద్యాధికారులకు సూచించారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆమె వైద్యాధికారులకు సూచనలు అందించారు. ఆమె రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు అమలు జరుగుతున్న హెల్త్ పోగ్రాంపై మాట్లాడారు. సాఫ్ట్‌కి హెల్త్‌పోగ్రామ్స్‌ని అమలు పరచడంలో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న లెప్రసీ, టీబి, బోదకాలు, బిపి, సుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ పోగ్రామ్స్‌పై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో వైద్యాధికాకరులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు

నెలిమర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నెల్లిమర్లలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర మాఘమాస శుద్ధ వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో విద్యార్దులు, తల్లిదండ్రులులో సరస్వతి దేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. విఘ్నేశ్వర పూజ, గాయత్రి హోమం, పూర్ణాహుతి, సరస్వతి అష్టోత్తర పూజా తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులతో అక్షర స్వీకార కార్యక్రమం జరిపించారు. పాఠశాల హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శిశుమందిర్ కార్యదర్శి కందర్ప మురళీకృష్ణ, ఉపాధ్యాయులు అప్పలనాయుడు, ఇందిరా బాల, ఆరిపాక చరితాదేవి, రొంగలి శాంతి కుమారి, విజయకుమారి, అచ్చియ్యమ్మ, విద్యార్దులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొండగుంపాంలో అంగన్‌వాడీ బోధకులు పైడిరాజు, గౌరి, ఆదిలక్ష్మిల ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బొద్దల శారదతో పాటు అధిక సంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

కురుపాం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



కురుపాంలో గల ఏపీ మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు సోమవారం కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ పి.నారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు పలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అలాగే ముఖ్యంగా రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళభద్రతకు గల చట్టాలపైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థి దశ నుంచి ఆల మార్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎస్.ఐ నారాయణరావు పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి.రమేష్ నాయుడు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సివిల్ రైట్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్.ఐ రమేష్‌నాయుడు మాట్లాడుతూ చట్టాలపై ప్రజలకు మరింత అవగాహన కల్గిఇంచేందుకు సివిల్ రైట్స్‌డే కార్యక్రమం గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వారణాసి శ్రీనివాసరావు, అమరాపు మధుసూధనరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొండపల్లి

గజపతినగరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



గజపతినగరం దిగువ వీధిలో వెంచేసి ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం సాయంత్రం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి హారతి, తీర్థ ప్రసాదాలను మంత్రి శ్రీనివాసరావు స్వీకరించారు. అంతకుముందు ఆలయ దర్మర్త కందుల వెంకట చిన్నయ్య స్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంత్రి కొండపల్లి శ్రీనివాసుకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దుశ్శాలువతో మంత్రి శ్రీనివాసును సత్కరించారు. అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి.వి.వి.గోపాలరాజు, వైకుంఠం ప్రదీప్‌కుమార్ సర్పంచ్ నరవ కొండమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఊరేగింపు

సాలూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ 14 ఏళ్ళ తరువాత ఈ ఏడాది మే నెల 18,19,20 తేదీలలో ఎంతో వేడుకగా జరపాలని పెద్దలు నిర్ణయించిన సంగతి విదితమే. అందులో భాగంగా సోమవారం శ్యామలాంబ అమ్మవారి విగ్రహాన్ని పట్టణంలోకి తేవడంతో పట్టణ ప్రజలు ఆనందోత్సహాలతో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే శంఖనాధాలు, మంగళవాయిద్యాలు మధ్య భక్తులు పట్టు వస్త్రాలతో పుష్పాలతో అమ్మవారిని స్వాగతించారు. దర్మకర్త యువరాజు ఈ పండుగను జరపాలని ఎంతో కృషి చేశారు. కన్నుల వైభవంగా జరిగిన ఈ ఊరేగింపులో టౌన్ ప్రెసిడెంట్ చిట్టి, అప్పారావు, కృష్ణ, చంద్ర పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన బియ్యం వేలం పాట

గజపతినగరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



6ఎ కేసు కింద వివిధ కేసుల్లో పట్టుబడ్డ 55,339 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని సోమవారం సివిల్ సప్లయిస్ ఉప తహశీల్దార్ సత్యనారాయణ, మూర్తి, తిరుపతిరావు ఆధ్వర్యంలో స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వేలం శారు. ఈ వేలం పాటలో ఐదుగురు వ్యాపారులు పాల్గొనగా, అత్యధిక రేటుకు జామి మండలం తన వరం గ్రామానికి చెందిన కుసుమించి తాతాజీ వేలం పాటను దక్కించుకున్నారు. కేజి ఒక్కంటికి 27రూపాయలు చొప్పున మొత్తం 14 లక్షల 94 వేల 153 రూపాయలకు పాటను తన సొంతం చేసుకున్నాడు. అనంతరం అధికారులు తాతాజీ పేరును అధికారికంగా ప్రకటించారు.



# అలజంగిలో అభివృద్ధి పనులు

చీపురుపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని అలజంగి పంచాయతీ ప్రధాన కేంద్రంలో గ్రామ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలజంగి ఎంపిటిసి తెలుగుదేశం పార్టీ నాయకులు శానపతి శ్రీనివాసరావు సారథ్యంలో సోమవారం ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో 6.25 లక్షల రూపాయలు కోవెల వీధిలో ప్రజలకు అవసరమైన సిసి రోడు నిర్మానాన్ని పూర్తి చేశారు. అదేవిధంగా గ్రామంలోని 2.63 లక్షల రూపాయల వ్యయంతో సిసి కాలువలు నిర్మాణం జరిపి ముగురు నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపడుతున్నారు. చీపురుపల్లి లావేరు రోడ్డుకి ఆనుకుని ప్రదాన కాలువలో నిత్యం మురికి నీరు నిల్వలు పేరుపోవడంతో కూటమి పాలకుల సహకరంతో నిధులు మంజూరు కావడంతో రహదారికి ఆనుకుని ప్రదాన కాలువ నిర్మాణం 2.62 లక్షలు రూపాయలతో సరదాగా నిర్మాణం జరుపు తున్నారు. గ్రామ సమస్యలను కూటమి నాయకుల దృష్టికి తీసుకెళ్లడంఒ గ్రామాలలో మౌలిక వసతులు కల్పన కోసం నిధులు మంజూరు చేయడం వల్ల అభివృద్ధి పనులు జరుపుతున్నామని ఆయన వివరించారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం : సిఐటియు


సాలూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త




సాలూరు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పట్టణ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కార్మికులు నిరసన చేపట్టారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని నినాదాలు చేశారు. అలాగే రాష్ట్రానికి సరిపడే బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిటీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విభజన చట్టం ప్రకారం మన్యం జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి సరిపడే నిధులు నేటికి లేవని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ అభివృద్ధి కోసం మన్యం జిల్లా మెడికల్ కాలేజీ కోసం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ కోసం అలాగే విద్యా సంస్థలు పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రత్యేకించి ఎలాంటి నిధులు లేవన్నారు. అంతేకాకుండా రాష్ట్రానికి నిధులు వచ్చేలా కృషి చేయాలని లేకపోతే భవిష్యత్‌లో పోరాటాలకు సిద్దపడతామని హెచ్చరించారు. డి.రాముడు, టి.శంకర్, శ్రీను, రవి, మధు, పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానం చాటుకున్న విద్యార్థులు

రామభద్రపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



1997-98 సంవత్సరానికి సంబందించిన పదోతరగతి చదివిన విద్యార్థులు వీరితో చదివిన రేజేటి సన్యాసిరావు మృతి కారణంగా ఇతను కుటుంబానికి 17 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఇలాంటి సహయ సహకారాలు అందించడంలో మీ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి శ్రీనివాసరావు, బంటు ధనంజి, వి.సంతోష్‌కుమార్, ముచ్చెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 'కన్నప్ప' నుంచి ఎక్సైటింగ్ ప్రభాస్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను మోహన్ బాబు అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ పెంచేశారు. ప్రతీ సోమవారం కన్నప్ప చిత్రంలోని పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సోమవారం నాడు కన్నప్ప నుంచి ప్రభాస్ పాత్రను రివీల్ చేశారు. రుద్రుడిగా ఈ చిత్రంలో ప్రభాస్ అద్భుతంగా కనిపించ బోతున్నాడు. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు.. శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోషిస్తున్న పవర్ ఫుల్



పాత్రను అందరికీ పరిచయం చేశారు. ప్రభాస్ వేషధారణ, లుక్ చూస్తుంటే దైవత్వం ఉట్టి పడేలా కనిపిస్తోంది. ఇప్పటికే కన్నప్ప నుంచి శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ ఫస్ట్ లుక్ పోస్టర్లను చిత్రయూనిట్ రివీల్ చేసింది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, శరత్ కుమార్, మోహన్ బాబు, బ్రహ్మానందం వంటి మహా మహులెందరో నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన టీజర్ అందరిలోనూ అంచనాలు పెంచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాలను సందర్శించే పనిలో పడింది. సినిమా విడుదలయ్యే లోపు పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటామని విష్ణుమంచు తెలిపారు.

# 7న 'తండేల్' భారీ రిలీజ్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ రోజు



'తండేల్' జాతర ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. తండేల్ జాతర ఈవెంట్‌లో హీరో అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ, అతిథులకు ప్రేక్షకులకు, అక్కినేని అభిమానులందరికీ నమస్కారం. ఈ వేడుకకు వచ్చిన సందీప్ రెడ్డి వంగాకి థ్యాంక్. అరవింద్ వాసు లేకుండా నెక్స్ట్ సినిమా ఎలా ఫినిష్ చెస్తాననే భయం పట్టుకుంది. వారు సినిమాలో అంతలా కాంట్రిబ్యూట్ చేస్తారు. గీత ఆర్ట్స్ పేరు నా కెరీర్‌లో టాప్‌లో వుంటుంది. తండేల్ నా కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీ.తండేల్ రాజుకి నాకు రియల్ లైఫ్‌లో చాలా డిఫరెన్స్ వుంటుంది. ఈ క్యారెక్టర్ నేను చేయగలనని నమ్మిన వాసు, చందుకి థాంక్ యూ. క్యారెక్టర్‌లోకి ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వడానికి చాలా టైం ఇచ్చారు. చందుతో ఇది మూడో సినిమా. నన్ను చాలా డిఫరెంట్‌గా ప్రజెంట్ చేస్తాడు. సాయి పల్లవి అద్భుతమైన నటి. తనని అందరూ ఇష్టపడతారు. తను చాలా పాజిటివ్ పర్సన్. ఈ సినిమాకి ట్రూ రాక్ స్టార్ దేవి. చార్ట్ బస్టర్ సాంగ్స్ ఇచ్చారు. డీవోపీ శాం, ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర లిరిక్ రైటర్స్ టీం అందరికీ థ్యాంక్ యూ. శ్రీకాకులం వచ్చిన మత్స్యకారుల కుటుంబాలకి ధన్యవాదాలు. వారి వలనే నా క్యారెక్టర్‌కి ఒక ఐడియా వచ్చింది. వారికి సముద్రం తప్పితే మరొకటి తెలీదు. వారు లేకపోతే ఈ సినిమా లేదు. వారి నుంచి చాలా నేర్చుకున్నాను. ఫిబ్రవరి 7 థియేటర్స్ లో దుల్లకొట్టేద్దాం అన్నారు. హీరోయిన్ సాయి పల్లవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. దేవిశ్రీ ప్రసాద్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఆయన డ్యాన్స్ చేస్తూనే సాంగ్స్ కంపోజ్ చేస్తారు. అందుకే పాటల్లో అంత ఎనర్జీ వుంటుంది. ఇందులో బ్యూటీఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. శ్యాం దత్ విజువల్స్ ఫెంటాస్టిక్ విజువల్స్ ఇచ్చారు. నాగేంద్ర ప్రతి సెట్‌కి లైఫ్ తీసుకొచ్చారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్స్. అరవింద్ నాకు తండ్రిలాంటి వారు. బన్నీవాసు చాలా పాషన్ తో సినిమాని చేశారు. వారి నిర్మాణంలో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది. సందీప్ రెడ్డి వంగా ఫిల్టర్ లేకుండా మాట్లాడతారు. ఫిలిం మేకర్‌కి ఆ వాయిస్ వుండాలి. ఆయన ఈ వేడుకకు రావడం ఆనందంగా వుంది. చైతన్య ఈసినిమా కోసం చాలా ట్రాన్స్‌ఫార్మ్అయ్యారు. ఈ సినిమా కోసం ఆయనలో ఓ ఆకలి కనిపించింది. చాలా హార్డ్ వర్క్ చేశారు. శ్రీకాకుళం నుంచి వచ్చిన అందరికీ థ్యాంక్ యూ. మేము మీ సినిమానే తీశాం. చాలా మంచి సినిమా ఇది. మీ అందరికీ నచ్చాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ, 'తండేల్' ట్రైలర్ టీజర్ సాంగ్స్ ఏది చూసి సినిమాలో ఎమోషనల్ కనెక్ట్ కనిపిస్తోంది. సాయి పల్లవి చైతన్య కెమిస్ట్రీ చాలా రియల్‌గా అనిపిస్తోంది. బన్నీ వాసు ఆల్ ది వెరీ బెస్ట్. కేడీ సినిమాకి వర్క్ చేసినప్పుడు చైతన్య సెట్స్‌కి వచ్చేవారు. అప్పుడే ఆయన నాకు చాలా నచ్చారు. ఆయన బయట వేసుకునే కాస్ట్యూమ్స్ నా సినిమాలకి రిఫరెన్స్‌గా చూపిస్తాను. దేవిశ్రీసర్ మ్యూజిక్‌కి హ్యాట్సప్ అన్నారు.

# లాంఛనంగా 'సతీ లీలావతి' ప్రారంభం

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో వైవిధ్యమైన పాత్ర లతో కథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించు కున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోమన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నం.1గా భీమిలీ కబడ్డీజట్టు, ఎస్.ఎం.ఎస్ (శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి'.

సోమవారం ఉదయం ఈ సినిమా పూజా కార్యక్రమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, చిత్ర సమర్పకులు జెమినీ కిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనంద ప్రసాద్, అన్నే రవి, డైరెక్టర్ తాతినేని సత్య తండ్రి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొ న్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు తాతినేని సత్య 'ఆహ్లాదాన్ని కలిగించే చక్కటి ఎంటర్‌టైనర్‌గా 'సతీ లీలావతి' రూపొందుతుంది. మనస్ఫూర్తిగా నవ్వుకునే రొమాంటిక్ డ్రామాగా అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో సినిమా తెరకెక్కు తుంది. లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జోడీ ఫ్రెష్ లుక్‌తో మెప్పించనున్నారు.



# 'ప్రొడక్షన్ నం.7' నుంచి 'కె-ర్యాంప్'

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం గతేడాది 'క' సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశారు. ఆయన కెరీర్‌లోనే 'క' సినిమా హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. అలాంటి డిఫరెంట్ సబ్జెక్ట్ తరువాత కిరణ్ అబ్బవరం ఎలాంటి సినిమా చేస్తారు? ఎలాంటి సబ్జెక్టులు ఎంచుకుంటారు? అన్న కుతుహలం ఆడియెన్స్‌లో పెరిగిపోయింది. ఈ క్రమంలో కిరణ్ అబ్బవరం 11వ ప్రాజెక్ట్ అప్డేట్ వచ్చింది. 'సామజవరగమన', 'ఊరుపేరు భైరవకోన' వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత హాస్య మూవీస్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నంబర్ 7గా సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ నిర్మిస్తున్న కొత్త ప్రాజెక్ట్‌కి 'రీర్యాంప్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ మూవీని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ 'రీర్యాంప్' సినిమాకు కొత్త డైరెక్టర్ జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం జరిగిన ఈ సినిమాకు పూజా కార్యక్రమానికి దిల్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి క్లాప్ కొట్టారు. నిర్మాత అనిల్ సుంకర కెమెరా స్విచ్చాన్ చేశారు. డైరెక్టర్స్ విజయ్ కనక మేడల, రామ్ అబ్బరాజు, యదు వంశీ, రైటర్ ప్రసన్న స్క్రిప్ట్ అందజేశారు. యోగి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, వంశీ నందిపాటి, సీనియర్



నరేష్ పాల్గొన్నారు. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ చూస్తుంటే నిజంగానే ర్యాంప్ ఆడించేలా ఉన్నారు. ఇదేదో యాక్షన్ సీక్వెన్స్‌కు సంబంధించిన స్టిల్‌లా కనిపిస్తోంది. కిరణ్ అబ్బవరంను పూర్తిగా చూపించలేదు గానీ.. చుట్టూ ఆ మందిని చూస్తుంటే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్లాన్ చేసినట్టుగానే ఉన్నారు. టైటిల్ లోగోలో ఉన్న ఆ బొమ్మ, ఆ మందు సీసా, ఆ ఫుట్ బాల్‌ను చూస్తుంటే అందరిలోనూ ఆసక్తిరేకెత్తించేలా ఉన్నాయి.

# త్వరలోనే 'అసుర సంహారం' షూటింగ్

క్రైమ్, సస్పెన్స్, త్రిల్లర్ చిత్రాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలని చూసేందుకు ఆడియెన్స్ ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ క్రమంలో 750 చిత్రాలకు పైగా నటించి మెప్పించి తనికెళ్ల భరణి ప్రస్తుతం ప్రధాన పాత్రలో 'అసుర సంహారం' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఈ మూవీని శ్రీ సాయి ప్రవర్తిక బోయళ్ళ సమర్పణలో శ్రీ సాయి తేజో సెల్యూలాయిడ్స్ బ్యానర్ మీద సాయి శ్రీమంత్, శబరిష్ బోయెళ్ళ నిర్మించనున్నారు. ఈ



మూవీకి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం ఇలా అన్నిం టిని కిషోర్ శ్రీకృష్ణ హ్యాండిల్ చేయనున్నారు. అసుర సంహారం సినిమాలో తనికెళ్ల భరణితో పాటుగా.. మిధున ప్రియ ప్రధాన పాత్రలో నటించనున్నారు. విలేజ్ క్రైమ్ డ్రామాగా రూపొం దుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలో ఇతర తారాగణం గురించి, ఇతర వివరాల గురించి త్వరలోనే ప్రకటించనున్నారు. ఈ మూవీలో తనికెళ్ల భరణి విలేజ్ డిటెక్టివ్‌గా ఓ విభిన్నమైన పాత్రలో ప్రేక్షకులను అలరించనున్నారు. నటీనటులు: తనికెళ్ల భరణి, మిధున ప్రియ తదితరులు.

# 'ప్రేమిస్తావా'కు భారీ రెస్పాన్స్

ఆకాష్ మురళి, అదితి శంకర్(స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె) జంటగా 'పంజా'ఫేం విష్ణు వర్ధన్ తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ప్రేమిస్తావా'. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా తమిళంలో 'నేసిప్పాయా' పేరుతో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ 'ప్రేమిస్తావా' అనే టైటిల్‌తో జనవరి 31న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసిన ఈ సినిమా అందరినీ అలరించి సూపర్ హిట్ అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరో ఆకాష్ మురళి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా ఆడియన్స్ సపోర్ట్‌కి థ్యాంక్. నన్ను తెలుగు ఇండస్ట్రీలోకి ఎంతో ప్రేమతో వెల్ కమ్ చేయడం ఆనందంగా వుంది. చాలా మంది ఆడియన్స్ ఇది నా డెబ్యు సినిమాలా అనిపించడం లేదని చెప్పడం గొప్ప కాంప్లిమెంట్‌గా భావిస్తున్నాను. సినిమాకి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందంగా వుంది. తెలుగులో సినిమాలు చేయాలని వుంది. ఇంత ప్రేమని అందించిన ఆడియన్స్‌కి థాంక్ యూ సో మచ్. ఇందులో లవ్ స్టోరీ అందరూ రిలేట్ చేసుకునేలా వుందనే కాంప్లిమెంట్స్ రావడం ఆనందంగా వుంది. చేజ్ సీన్స్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా మీ అందరికీ నచ్చడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. డైరెక్టర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు లో సినిమా చాలా అద్భుతంగా రీచ్ అయ్యింది. స్క్రీన్స్ పెరుగుతున్నాయని మైత్రీ వారు చెప్పడం చాలా ఆనందంగా అనిపించింది. మాకు సపోర్ట్ చేసిన మీడియాకు, ఆడియన్స్‌కు థాంక్ యూ సో మచ్. మీ సపోర్ట్ ఎప్పుడూ ఇలానే వుండాలని కోరుకుంటున్నాను. రిలేషన్షిప్ నేపథ్యంలో జరిగే రొమాంటిక్ డ్రామా ఇది. పోర్చుగల్ లొకేషన్ తీసిన సీన్స్ చాలా భారీ ఖర్చుతో తీయడం జరిగింది. జైలు సెటప్ కూడా అద్భుతంగా వుంది. యాక్షన్ సీన్స్ చేయడం చాలా డిఫికల్ట్. ఇందులో వుండే క్రైమ్ ఎలిమెంట్ అందరినీ సర్ప్రైజ్ చేస్తోంది. ఆకాష్ చాలా ట్యాలెంటెడ్. చాలా చక్కగా నటించాడు. తనే రియల్‌గా స్టంట్స్ చేశాడు. అదితి శంకర్ అద్భుతంగా నటించింది. కల్కి నటన ఈ సినిమాకి మరో ఆకర్షణ. చాలా నేచురల్‌గా చేసింది. లవ్ జోనర్ నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. రాబోయే సినిమా మరో కొత్త జోనర్ ట్రై చేయాలని వుంది. నిర్మాత స్నేహ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరి సపోర్ట్‌కు థాంక్ యూ. సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మంచి రివ్యూలు వచ్చాయి. మా టీం తరపున ఆడియన్స్‌కి థాంక్ యూ సో మచ్ అన్నారు. తారాగణం: ఆకాష్ మురళి, అదితి శంకర్, ఆర్ శరత్ కుమార్, ప్రభు, కుష్బూ సుందర్.





నభా నటేష్ నయా లుక్

# 14న 'ఇట్స్ కాంప్లికేటెడ్'

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ చిత్రం కృష్ణ అండ్ హిస్ లీల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్స్టంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీ పై ఒక రిఫ్రెషింగ్ టేక్, ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు, రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారు. డిజిటల్ లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది ఈ సినిమా టైటిల్‌ను ఇట్స్ కాంప్లికేటెడ్‌గా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా కంటెంట్‌కి పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యింది. రానా దగ్గుబాటి, సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పెరెపు ఓ హిలేరియస్ వీడియోతో ఈ అనౌన్స్మెంట్ చేశారు. ప్రమోషనల్ యాక్టివిటీస్ గురించి కూడా హింట్ ఇచ్చారు. ట్యాలంటెడ్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందించిన ఈ సినిమాకి షానియల్ డియో, సాయి ప్రకాష్ ఉమ్మడిసింగు డీవోపీగా పని చేశారు, ఇట్స్ కాంప్లికేటెడ్ హ్యూమర్, ఎమోషనల్ హై అందిస్తుందని ప్రామిస్ చేస్తోంది.



# సిసిఎల్ జెర్సీ లాంచ్ ఈవెంట్

సిసిఎల్ 11వ సీజన్ అండ్ తెలుగు వారియర్స్ థ్రిల్లింగ్ గేమ్ షెడ్యూల్‌ను ప్రకటించింది. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) ఫిబ్రవరి 8న బెంగళూరులో 11వ సీజన్‌ను ప్రారంభంకానుంది, ఇది మైదానంలో మరపురాని క్షణాలను అందిస్తోంది. ఈ సీజన్‌లో నాలుగుసార్లు ఛాంపియన్‌లుగా తమ లెగసీ కంటిన్యూని చేయడానికి వారి ప్రతిష్టాత్మకమైన 5వ టైటిల్ గెలుపు కోసం సిద్ధమవుతున్న బలమైన జట్టు తెలుగు వారియర్స్ పై అందరి దృష్టి ఉంది. ఈ సందర్భంగా తెలుగు వారియర్స్ జెర్సీ లాంచ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. తెలుగు వారియర్స్ కెప్టెన్ అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సిసిఎల్ 14 ఏళ్ల జర్నీ. గ్లింప్స్‌లో చూస్తే ఓ చోట మరీ చిన్నపిల్లాడిలా కనిపించాను. సిసిఎల్ ఆడుతూ పెరిగాను. విష్ణు, సచిన్ పాషన్‌తో ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. మేము నాలుగు సార్లు టైటిల్ గెలిచాం. ఈసారి కూడా టైటిల్ కొట్టి ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలుస్తామనే నమ్మకం వుంది. అన్నిటికంటే అందరినీ ఎంటర్ టైన్ చేయాలనే పాషన్‌తో వస్తున్నాం. 14, 15 ఉప్పల్ స్టేడియంలో ఆడుతున్నాం. అందరూ వచ్చి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాము అన్నారు. ఎస్ఎస్ తమన్ మాట్లాడుతూ, క్రికెట్ అనేది నా చైల్డ్ వుడ్ డ్రీం. సిసిఎల్ ఫార్మెట్ నా డ్రీంనితీర్చింది. దేశంలోని ప్రముఖ మైదానాల్లో క్రికెట్ ఆడటం ఓ అదృష్టం. అఖిల్ అగ్రెసివ్ కెప్టెన్. తన ఎత్తుగడలు అద్భుతంగా వుంటాయి. తనలో చాలా ఫైర్ వుంది. క్రికెట్ మాకు చాలా ఎనర్జీ ఇస్తోంది. మాది చాలా క్రేజీ టీం. సచిన్ టీంకి ఓనర్‌తో పాటు ఆటగాడిగా బిగ్గెస్ట్ స్ట్రెంత్. మూడు నెలలుగా చాలా ప్రాక్టీస్ చేశాం. ఈసారి తప్పకుండా కప్ కొడతాం. విష్ణు చాలా పాషన్‌తో సీజన్స్‌ని ముందుకు తీసుకుతీసుకెళ్తున్నారు. అందరికీ థాంక్ యూ సో మచ్ అన్నారు. సచిన్ జోషి మాట్లాడుతూ, ఇండియాలో అందరి డ్రీం క్రికెట్. ఆ డ్రీం మాకు సిసిఎల్ రూపంలో తీరింది. ఈక్రెడిట్ విష్ణుకి ఇస్తాను. తన ఆలోచన గొప్ప విజయం సాధించింది. వెంకటేష్‌కి థాంక్ యూ. ఆయన సపోర్ట్‌ని మర్చిపోలేను. మా టీం అంతా నా ఫ్యామిలీ. అన్ని సమయంలో చాలా సపోర్ట్ చేశారు. అఖిల్ పాషనేట్ క్రికెటర్. వండర్ ఫుల్ పర్సన్. తమన్ టీంలో స్పిరిట్‌ని తీసుకొస్తుంటారు. మాస్పాన్సర్స్ అందరికీ థాంక్ యూ అన్నారు. అశ్విన్ మాట్లాడుతూ, విష్ణు అన్న చాలా సక్సెస్ ఫుల్‌గా సీజన్ రన్ చేస్తున్నారు.మేమంతా చాలా పాషన్‌తో ఆడుతున్నాం. ఐదోసారి కప్ తీసుకొస్తామని మా టీం అందరి తరపున చెబుతున్నాను. రఘు మాట్లాడుతూ, సిసిఎల్‌ని ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్వహిస్తున్న విష్ణు థ్యాంక్ యూ. నాలుగు స్టార్లు కప్పుకొట్టాం. ఈసారి మళ్ళీ కప్పు కొడతాం అన్నారు. ఆది మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు వారియర్స్ కెప్టెన్ అఖిల్ మాకు విరాట్ కోహ్లి లాంటి ప్లేయర్, చాలా పాషన్‌తో ఆడుతున్నాం.



4-2pg10.qxd:4-2pg10.qxd 1/1/02 6:20 AM Page 1



# ప్రపంచ ఛాంపియన్.. భారత్ మహిళలకు నజరానా నై



## ట్రోఫీతోనే సరిపెట్టిన క్రికెట్ కౌన్సిల్

### పురుషుల వర్ల్డ్ కప్‌కు భారత్‌కు రూ.1 కోటి ప్రైజ్

**న్యూఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్‌ను భారత జట్టు గెల్చుకుంది. అయితే ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నుంచి ఎలాంటి ప్రైజ్ మనీ అందలేదు. కేవలం ట్రోఫీతోనే సరిపెట్టింది. అదే సమయంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మాత్రం భారీ నజరానా 5 కోట్ల రూపాయలను ప్రకటించింది. జూన్ 29, 2024న బార్బడోస్‌లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో, రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా దక్షిణాఫ్రికాను ఓడించి రెండవసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా మహిళల జట్టును ఓడించి నిక్కీ ప్రసాద్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు వరుసగా రెండోసారి వరల్డ్ కప్‌ను గెలుచుకుంది. అయితే ప్రపంచకప్ గెలిచిన పురుషుల జట్టుకు రూ.1 కోటి ప్రైజ్ ఇచ్చిన ఐసిసి, ఇప్పుడు అదే వరల్డ్ కప్ గెలిచిన మహిళా జట్టుకు మాత్రం నయా పైసా ఇవ్వకపోవడం విశేషం. ఈ నెల 2న కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో ఓడించిన భారత మహిళలు ఏకపక్షంగా ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకున్నారు. తద్వారా 2023 తర్వాత వరుసగా రెండోసారి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. నిజానికి ఐసిసి ఈవెంట్‌లో గెలిచిన ప్రతి జట్టుకు డబ్బు రూపంలో రివార్డ్ ఇస్తుంది. కానీ అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళల జట్టుకు ఐసిసి నుంచి ఎలాంటి రివార్డు లభించకపోవడం విమర్శల పాలవుతోంది. కానీ ప్రపంచ ఛాంపియన్ భారత మహిళల జట్టుకు ఐసిసి చైర్మన్ జైషా ప్రపంచకప్ ట్రోఫీని అందించి అందరికీ పతకాలు అందజేసి వాటితోనే సరిపెట్టారు. అయితే జట్టుకు మాత్రం ఎలాంటి పారితోషికం అందలేదు. నిజానికి అండర్ 19 ప్రపంచ ఛాంపియన్ జట్టుకు రివార్డు రాకపోవడం ఇది మొదటి సారి కాదు. రెండేళ్ల క్రితం ఈ టోర్నీలో భారత జట్టు తొలిసారి టైటిల్ గెలిచినప్పుడు కూడా నగదు బహుమతి లభించలేదు. ఐసిసి నుంచి ఎలాంటి బహుమతి రాకపోయినా, ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నుంచి భారీ బహుమతి అందనుంది. గత సారి ప్రపంచ కప్ గెలిచిన అండర్19 జట్టుకు బిసిసిఐ స్వయంగా 5 కోట్ల బహుమతి ప్రకటించింది. అదేవిధంగా 2022లో అండర్19 పురుషుల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న భారత జట్టుకు బిసిసిఐ భారీ ప్రైజ్ మనీని కూడా ప్రకటించింది. అందువల్ల ఇప్పుడు చాంపియన్‌గా నిలిచిన మహిళల జట్టుకు బిసిసిఐ నుండి మాత్రం భారీ నగదు బహుమతి లభించనుంది.



## మాస్టర్స్ చెస్ టోర్నీ విజేత ప్రజ్ఞానంద


**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్-2025కు ఎండ్ కార్డ్ పడింది. ఈ టోర్నీ విజేతగా భారత గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద నిలిచాడు. నెదర్లాండ్స్‌లోని విక్ ఆన్ జీ వేదికగా జరిగిన టై బ్రేకర్‌లో వరల్డ్ ఛాంపియన్ డి గుకేశ్‌పై విజయం సాధించాడు. అంతకు ముందు చివరి రౌండ్లో గుకేశ్, ప్రజ్ఞానంద ఇద్దరూ తమ మ్యాచ్‌లో ఓటమి చవిచూశారు. జర్మన్ గ్రాండ్ మాస్టర్ జీఎమ్ విన్సెంట్ ప్రగ్నం దందాను ఓడించగా, గుకేష్‌ను ఎరిగైసి అర్జున్ ఖంగుతిన్పించాడు. దీంతో 8.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్న గుకేశ్, ప్రజ్ఞానంద టైటిల్ కోసం టైబ్రేకర్లో తలపడ్డారు. టైబ్రేకర్‌లో తొలి గేమ్‌లో గుకేష్ విజయం సాధించగా, రెండో గేమ్‌లో ప్రజ్ఞానంద గెలుపొందాడు. ఫలితంగా విజేతను తేల్చేందుకు సడన్ డెత్ నిర్వహించాల్సి వచ్చింది. ఇందులో ప్రజ్ఞానంద విజయం సాధించి టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ టోర్నీ చివరి రౌండ్ (13వ రౌండ్)లో ప్రజ్ఞానంద 2741 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, దొమ్మరాజు గుకేశ్ (2777) రెండో స్థానంలో నిలిచాడు.



సోఫీ డివైన్



కేట్ క్రాస్



సోఫీ మోనాలిక్స్

## రాయల్ ఛాలెంజెర్స్‌కు మహిళా స్టార్లు షాక్

### సోఫీ, కేట్, మోలినిక్స్ గుడ్ బై

**న్యూఢిల్లీ:** డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025 టోర్నీ ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది. వడోదర, బెంగళూరు, లక్నో, ముంబై నగరాల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ తరుణంలో ముగ్గురు మహిళా స్టార్ ప్లేయర్లు ఈ టోర్నీకి గుడ్ బై చెప్పారు. కేవలం గంటల వ్యవధిలోనే ఇద్దరు స్టార్ ప్లేయర్లు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టోర్నీ నుండి తప్పుకున్నారు. ఇంగ్లండ్ ఆల్ రౌండర్ కేట్ క్రాస్, న్యూజిలాండ్ వెటరన్ ఆల్ రౌండర్ సోఫీ డివైన్ వ్యక్తిగత కారణాల రీత్యా టోర్నీ నుండి వైదొలొగుతున్నట్లు ఫ్రాంచైజీకి తెలియజేశారు. దాంతో, వీరిద్దరి స్థానంలో ఆర్సీబీ యాజమాన్యం ఆస్ట్రేలియా ద్వయం హీథర్ గ్రహమ్, కిమ్ గార్లను భర్తీ చేయనుంది. గ్రహమ్ రెండేళ్ల క్రితం భారత్తో జరిగిన ఓ టీ20 మ్యాచ్‌లో హ్యాట్రిక్‌సాధించింది. మరోవైపు, గార్త్ ఇటీవల కాలంలో భీకర ఫామ్ కనబరుస్తోంది. వీరిద్దరు రూ.30లక్షల కనీసధరకు రాయల్‌ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీలో చేరారు. అంతకు ముందు గాయం కారణంగా సోఫీ మోలినిక్స్ దూరమవ్వడం ఆర్సీబీకి మరో దెబ్బ. ఈ ఆసీస్ ఆల్ రౌండర్ ఒంటి చేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చగలదు. పవర్‌ప్లే సహా ఆఖరి ఓవర్లలోనూ పరుగులు రాకుండా కట్టడి చేయగల సమర్థురాలు. మోలినెక్స్ స్థానంలో ఆర్సీబీ యాజమాన్యం చార్లీడీన్‌ను ఎంపిక చేయనుంది. కాగా మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జోయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబైఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీవారియర్జ్ ఫ్రాంచైజీలజట్లు పాల్గొంటున్నాయి.



## డేవిస్ కప్ ..ప్లే ఆఫ్‌లో భారత్ హ్యాట్రిక్

**న్యూఢిల్లీ:** డేవిస్ కప్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ జట్టు హ్యాట్రిక్ కొట్టింది. టోగో జట్టుతో జరిగిన ప్లే ఆఫ్ మ్యాచ్‌లో భారత్ 4-0తో విజయం సాధించింది. ఇక డేవిస్ కప్ టీమ్ టెన్నిస్ టోర్నీలో సైతం భారత జట్టు వరల్డ్ గ్రూప్-1లోనే కొనసాగనుంది. ఇక టోగో జట్టు తొలి రోజు జరిగిన రెండు సింగిల్స్‌లో భారతఆటగాళ్లు శశికుమార్ ముకుంద్, రామ్కుమార్ రామనాథన్ గెలుపొందగా, రెండోరోజుజరిగిన డబుల్‌లో బొల్లిపల్లి రిత్విక్ చౌదరి- శ్రీరామ్ బాలాజీ జంట 6-2, 6-1తో ఎంలాపా అకోమోలో-ఇసాక్ పాడియో (టోగో) ద్వయంపై నెగ్గింది. దాంతో భారత్ 3-0తో విజయాన్ని ఖరారు చేసుకుంది. కాగా ఫలితం తేలిపోయినా ప్రాక్టీస్‌కోసం భారత జట్టు నాలుగోమ్యాచ్‌ను ఆడేందుకు సిద్ధమైంది. నాలుగో మ్యాచ్‌లో కరణ్ సింగ్ 6-2, 6-3తో పాడియోను ఓడించాడు.

## రంజీ ట్రోఫీలో.. హైదరాబాద్ ఓటమి

### 58 పరుగుల తేడాతో విదర్భ విజయం



**న్యూఢిల్లీ:** భారత జట్టు పేస్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ బరిలోకి దిగినా, హైదరాబాద్ జట్టుకు నిరాశ తప్పలేదు. రంజీ ట్రోఫీ 2024-2025 దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు పరాజయంతో ముగించింది. మాజీ ఛాంపియన్ విదర్భ జట్టుతో నాగపూర్‌లో ముగిసిన గ్రూప్ బి ఆఖరి లీగ్ మ్యాచ్‌లో చామా మిలింద్ నాయకత్వంలోని హైదరాబాద్ జట్టు 58 పరుగుల తేడాతో ఓడిపోయింది. విదర్భ నిర్దేశించిన 220 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఓవర్‌నైట్ స్కోరు 23/1తో రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన హైదరాబాద్ జట్టు 38.5 ఓవర్లలో 161 పరుగులకు ఆలౌటై పరాజయాన్ని చవిచూసింది. రాహుల్‌రాదేశ్ (77 బంతుల్లో 48 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలువగా, చివర్లో మిలింద్ (32 బంతుల్లో 20 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్), సిరాజ్ (14 బంతుల్లో 26 పరుగులు, 3ఫోర్లు, 2 సిక్సు) కాసేపు అలరించారు. ఎడంచేతివాటం స్పిన్నర్ హర్ష్ దూబే 57 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి విదర్భ జట్టు విజయంలో ముఖ్యపాత్ర పోషించాడు. చివరి రోజు హైదరాబాద్ బ్యాటర్లు తడబడి మూల్యం చెల్లించు కున్నారు. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 355 పరుగులు, హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 326 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేసింది. ఈ పరాజయంతో ఓవరాల్‌గా గ్రూప్ బి లో హైదరాబాద్ జట్టు 16 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది.

# వాణిజ్యం

## రూపాయి గురించి ఆందోళన లేదు: ఫైనాన్స్ సెక్రటరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రోజురోజుకూ క్షీణిస్తున్న వేళ ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే దీనిపై స్పందించారు. విలువ క్షీణించడంపై ఆందోళన చెందడం లేదని, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా దీని గురించి చూసుకుంటోందని విలేకరులతో అన్నారు. రూపాయి విలువ అనేది ఎవరూ నియంత్రించేది కాదని, దానికంటూ ఒక స్థిరమైన ధర అంటూ ఉండదని పేర్కొన్నారు. విదేశీ ఇన్వెస్టర్ల నిధులు తరలుతుండడం కూడా రూపాయి విలువ క్షీణతకు ఓ కారణమని పాండే అన్నారు. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. ముఖ్యంగా కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ట్రంప్ సుంకాలు విధిస్తూ తీసుకున్న నిర్ణయం కారణంగా రూపాయి విలువ తాజాగా మరో 67 పైసలు క్షీణించి 87.29 వద్ద జీవనకాల కనిష్టానికి చేరింది. 2024 డిసెంబరు 31న 85.61గా ఉన్న రూపాయి విలువ కొత్త యేడాదిలోనే దాదాపు 1.8 శాతం మేర క్షీణించింది. ముఖ్యంగా ఈక్విటీ మార్కెట్లలో విదేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలు, అమెరికా కరెన్సీ అయిన డాలరు బలపడడం వంటివి రూపాయి విలువ పతనానికి కారణంగా నిలుస్తున్నాయి.



## వడ్డీరేట్లు తగ్గించనున్న ఆర్‌బిఐ!

**ముంబై, ఫిబ్రవరి 2:** గతవారం అమెరికా సెంట్రల్ బ్యాంక్ ఫెడ్ తన వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు లేకుండా యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించగా, ఈయూ సెంట్రల్ బ్యాంక్ మాత్రం రేట్ల తగ్గింపును కొనసాగించింది. అయితే ఒకపక్క గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు వడ్డీ రేట్లలో ఊరటను కలిగిస్తుండగా, భారతీయులు సైతం ఇప్పుడు అదే కోరుకుంటున్నారు. వడ్డీ రేట్ల తగ్గింపు తర్వాత భారతీయ మధ్యతరగతి ప్రజలకు రిజర్వు బ్యాంక్ నుంచి మరో శుభవార్త రానున్నట్లు తెలుస్తోంది. నేటినుంచి ఫిబ్రవరి 7 వరకు జరగనున్న మానిటరీపాలసీ సమావేశంలో దాదాపు 5ఏళ్ల తర్వాత తొలిసారి వడ్డీరేట్ల తగ్గింపు ప్రకటన ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రిజర్వు బ్యాంక్ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా వడ్డీ రేట్ల కోత ప్రకటిస్తారని చాలా మంది అంచనా వేస్తున్నారు. జీడీపీ వృద్ధి మందగమనం మధ్య శక్తికాంత దాస్ పదవీ కాలం ముగిసింది. నిపుణుల అంచనా ప్రకారం ఈసారి మానిటరీ పాలసీ సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర గవర్నర్ తగ్గింపు ప్రకటనచేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే జరిగితే ప్రస్తుతం ఉన్న రెపో రేటు 6.5 శాతం నుంచి 6.25శాతానికి తగ్గించబడుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ద్రవ్యోల్బణం రిజర్వు బ్యాంక్ టార్గెట్ రేటు 4 శాతం కంటే ఎక్కువగా కొనసాగటం రిజర్వు బ్యాంకుకు పెద్ద సవాలుగా మారింది. దేశంలో ఆర్థిక వృద్ధి మందగమనం, ప్రభుత్వం ముందస్తు అంచనాల నడుమ కేంద్రప్రభుత్వం తన బడ్జెట్లో ప్రజల వద్ద లిక్విడిటీని పెంచే చర్యలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చర్యలు వడ్డీరేట్ల తగ్గింపుకు తగిన మద్దతు అందిస్తాయని నిపుణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో గతవారం రిజర్వు బ్యాంక్ దేశీయ బ్యాంకుల్లోకి అదనంగా రూ.1.5 లక్షల కోట్ల డబ్బును ఇన్ఫ్యూజ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఇది డిసెంబరులో రూ.1.16 లక్షల కోట్ల నిధులను అందించిన తర్వాత రావటం గమనార్హం. క్యాష్ రిజర్వు రేషియోలో ఈ మేరకు మార్పులు చేసింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో వడ్డీరేట్ల కోత చాలా ముఖ్యమైన, అనివార్యమైన చర్యగా నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో భారతదేశంలో రేటు తగ్గింపు ఉంటుందని భావిస్తున్నట్లు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ గౌరా సేన్‌గుప్తా పేర్కొన్నారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాల్లో ముగిసాయి. దేశీయంగా వినియోగం పెంచేలా బడ్జెట్‌లో కొన్ని నిర్ణయాలు వెలువడినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు సూచీలపై ఒత్తిడికి కారణమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాజేసిన వాణిజ్య యుద్ధ భయాలే దీనికి కారణం. కెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25శాతం, చైనాపై 10శాతం సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకోవడం అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం చూపింది. దాదాపు ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగిసాయి. యూరోపియన్ మార్కెట్లు కూడా నష్టాల్లో



కొనసాగాయి. ఉదయం సెన్సెక్స్ 77,063.94 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో దాదాపు 700 పాయింట్లకుపైగా నష్టపోయిన సూచి, 76,756.09 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 319.22 పాయింట్లు నష్టపోయి 77,186.74 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 121.10 పాయింట్లు నష్టపోయి 23,361.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 57 పైసలు క్షీణించి 87.19 శాతంగా ఉంది. ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు 76.59 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2829 డాలర్ల వద్ద కొనసాగింది.


## ట్రంప్ ఉత్తర్వుల వల్లే బిట్‌కాయిన్ భారీ క్రాష్

**ముంబై, ఫిబ్రవరి 3:** ఇటీవలి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టో కరెన్సీలకు భారీగా డిమాండ్ కనిపించింది. ప్రధానంగా ట్రంప్ ఎన్నికల్లో విజయంతో బిట్ కాయిన్ సూపర్ వేగంతో దూసుకుపోయిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం క్రిప్టోలు భారీ నష్టాలతో పెట్టుబడిదారులకు నష్టాలను కలిగిస్తున్నాయి. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే క్రిప్టోల క్రాష్‌కి కూడా ట్రంపే కారణం కావటం. వివరాల్లోకి వెళితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకటి తర్వాత మరొకటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రభుత్వం గతంలో హెచ్చరించినట్లుగానే వాణిజ్య యుద్ధానికి తెరలేపింది. ప్రధానంగా కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలను ప్రకటించింది. ఈ క్రమంలో కెనడా, మెక్సికోలపై 25 శాతం చొప్పున పన్నులను ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ చర్యలు ఈక్విటీ మార్కెట్లనే కాకుండా క్రిప్టో మార్కెట్లను కూడా తీవ్రంగా దెబ్బ తీశాయి. సోమవారం ట్రేడింగ్ ఇంట్రాడే సమయంలో ప్రముఖ క్రిప్టో కరెన్సీగా కొనసాగుతున్న బిట్‌కాయిన్ తన 3 వారాల కనిష్టాన్ని తాకింది. ఇదే క్రమంలో మరో క్రిప్టో అయిన ఈథర్ గత ఏడాది సెప్టెంబరు ప్రారంభంలో ఉన్న ధర కంటే తక్కువకు దిగజారింది. మధ్యాహ్నం సమయంలో బిట్ కాయిన్ ధర 94,395.4 డాలర్ల వద్ద ట్రేడింగ్ కొనసాగింది. గడచిన 24 గంటల సమయంలో ఇది దాదాపు 4.46 శాతం పతనాన్ని నమోదు చేసింది. ఇదే క్రమంలో మరో క్రిప్టో కరెన్సీ ఈథర్ ప్రస్తుతం 2570.41 డాలర్ల వద్ద ఉండగా, గడచిన 24 గంటల సమయంలో దాదాపు 17.38 శాతం పతనాన్ని నమోదు చేసింది. క్రిప్టోల గత పనితీరును పరిశీలిస్తే.. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన జనవరి 20న బిట్‌కాయిన్ ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 1,07,071 డాలర్ల మార్కును తాకింది. బిట్‌కాయిన్ లక్ష డాలర్ల మార్కును దాటేయటంతో భవిష్యత్తులో ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని చాలా మంది భావించారు. దీంతో అనేక మంది తమ కష్టార్జితాన్ని ట్రంప్ గెలుపుతో క్రిప్టోలపై బెట్టింగ్ వేసి ప్రస్తుతం భారీ నష్టాలను చూస్తున్నారు. కేవలం ట్రంప్ బాధ్యతలు చేపట్టిన ఒక్కరోజే బిట్ కాయిన్ దాదాపు 40 శాతం పెరుగుదలను చూసింది. ప్రస్తుతం డాలర్ విలువ పెరుగుదలతో ఒక్కసారిగా క్రిప్టో కరెన్సీలు ధమాల్ అంటూ కిందపడ్డా యని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో చాలా మంది చూపు ట్రంప్ తీసుకొచ్చిన క్రిప్టో కరెన్సీ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందనే దానిపై కొనసాగుతోంది. ఆయన తీసుకొచ్చిన క్రిప్టో ధర 0.18 వద్ద ప్రారంభనప్పటికీ.. జనవరిలో ఏకంగా ఒక్కోటి 75 డాలర్లకి చేరుకుంది. అయితే కేవలం రెండు వారాల్లోనే దీని విలువ 17.56 డాలర్లకు దిగజారిన సంగతి తెలిసిందే. నేడు ఒక్కరోజే దీని ధర దాదాపు 17 శాతానికి పైగా పతనంతో కొనసాగుతోంది. అలాగే మెలినా ట్రంప్ క్రిప్టో విలువ దాని ప్రారంభంలోని ధర కంటే దాదాపు 82.19 శాతం తగ్గుదలతో ట్రేడింగ్ కొనసాగిస్తోంది. అయితే వాణిజ్య భయాలు పరిస్థితులను మరింతగా దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.



## చైనా 'డీప్‌సీక్' ఎఫెక్ట్..ఓపెన్‌ఎఐ 'డీప్ రీసెర్చ్'

**చైనా, ఫిబ్రవరి 3:** కృత్రిమ మేధ రంగంలో పెను సంచలనం సృష్టించిన చైనా డీప్‌సీక్, దిగ్గజ ఎఐ సంస్థలకు సవాళ్లు విసురుతోంది. ఈ నేపథ్యంలోనే అమెరికా టెక్ సంస్థ ఓపెన్ ఎఐ కీలక ప్రకటన చేసింది. డీప్ రీసెర్చ్ పేరుతో కొత్త టూల్‌ను ఆవిష్కరించింది. మనిషి చాలా గంటల్లో చేసే పనిని ఈ కొత్త టూల్ 10 నిమిషాల్లోనే చేసిపెడుతుందని కంపెనీ వెల్లడించింది. ఓపెన్ ఎఐ తదుపరి ఏజెంట్ డీప్ రీసెర్చ్ స్వతంత్రంగా పని చేయగలదు. మీరు ప్రాంప్ట్ ఇస్తే, చాట్‌జిపిటినే వందలాది ఆన్‌లైన్ సోర్సులను విశ్లేషించి, రీసెర్చ్ అనలిస్ట్ స్థాయిలో సమగ్ర నివేదిక రూపొందిస్తుంది అని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. టోక్యోలో ఉన్నతస్థాయి సమావేశానికి ముందు కంపెనీ ఈ టూల్‌ను ఆవిష్కరించింది. ఓపెన్‌ఎఐ చీఫ్ శామ్ ఆల్ట్‌మన్ ప్రస్తుతం టోక్యోలో ఉన్నారు. జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, టెక్ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంకు గ్రూప్ అధినేత మసయోషి సన్‌తో ఆయన చర్చలు జరపనున్నారు. ఓపెన్‌ఎఐ, సాఫ్ట్ బ్యాంకు, ఒరాకిల్ కలిసి స్టార్‌గేట్ పేరుతో సంయుక్త ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన విషయం విదితమే. ఈ సంస్థ కృత్రిమ మేధలో 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనుందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, చైనాకు చెందిన డీప్‌సీక్ ఇటీవల అమెరికా టెక్ స్టాక్స్‌ను కుదిపేసిన సంగతి విదితమే. హాంగ్జౌకు చెందిన ఈ ఎఐ రీసెర్చ్ సంస్థ, కొన్ని రోజుల కిందట ఆర్1 పేరిట ఎఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. ఓపెన్‌ఎఐ, క్లాడ్ సోనెట్ వంటి సంస్థలు ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ రూపంలో కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పూర్తి అడ్వాన్స్ ఎఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడంతో డీప్‌సీక్ పేరు నెట్టింట మార్మోగింది. అంతేకాకుండా బెస్ట్ ఎఐ మోడళ్ల తయారీ కోసం ఓపెన్‌ఎఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు బిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చిస్తున్న వేళ, డీప్‌సీక్ మాత్రం కేవలం 6 మిలియన్ డాలర్లతో లేటెస్ట్ ఎఐ మోడల్‌ను రూపొందించడం విశేషం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.